ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5
ప్రకాశం
జిల్లా వార్తలు
బుధవారం 30, జూలై 2025



2న జిల్లాకు సీఎం చంద్రబాబు

- అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం
- కార్యక్రమ స్థలంపై నేడు స్పష్టత

ఒంగోలు జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చేనెల 2న జిల్లాకు రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా రైతుల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆరోజున ఇక్కడి నుంచి ప్రారంభించనున్నారు. ఆమేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఉన్నత స్థాయి నుంచి జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాలకు మంగళవారం రాత్రి సమాచారం అందింది. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. అందులో ప్రధానమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని రెండు నెలల క్రితమే అమలుచేయాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న పీఎం కిసాన్‌తో అనుసంధానం చేశారు. దీంతో కేంద్రం ప్రస్తుత ఏడాది తొలి విడత నిధులు విడుదల చేసే రోజునే రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ వాటాను అర్హులైన రైతులకు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ ప్రకారం ఆగస్టు 2వతేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వారణాసిలో ఈపథకం నిధులు విడుదల చేయనున్నారు. దీంతో అదేరోజు రాష్ట్రంలోనూ అన్నదాత సుఖీభవ అమలుకు శ్రీకారం చుడుతున్నారు.

2.70లక్షల మందికి లబ్ధి

గ్రామాల వారీ అర్హులైన వారి జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ఇప్పటికే అధికారులు ప్రకటించారు. అభ్యంతరాలను కూడా స్వీకరించి వారిలో అర్హులైన

మిగతా 6వ పేజీలో

మూడు విడతలుగా రూ.20వేలు జమ

అన్నదాత సుఖీభవ కింద మొత్తం రూ.20వేలు మూడు విడతల్లో నగదు రూపంలో రైతు ఖాతాలో ప్రభుత్వం జమచేయనుంది. అందులో రూ.6వేలు పీఎం కిసాన్ పథకం కింద, రూ.14వేలను రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఇవ్వనుంది. వచ్చేనెల 2న తొలివిడత రూ.2వేలు కేంద్రం, రూ.5వేలు రాష్ట్ర ప్రభుత్వం వెరసి రూ 7వేలను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు.



మార్కాపురం పట్టణం వ్యూ



దోర్నాల బస్టాండ్‌లో కొలతలు వేస్తున్న సర్వేశాఖ సిబ్బంది

పక్కాగా.. విశాలంగా..

మార్కాపురంలో రోడ్ల విస్తరణకు కసరత్తు

- ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టడమే ధ్యేయం
- అక్రమ నిర్మాణాలకు కొలతలు వేసి మార్కింగ్ చేస్తున్న సర్వే అధికారులు
- జిల్లాకేంద్రం అయితే ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు

మార్కాపురం పట్టణంలో రోడ్లను విశాలం చేసేందుకు యంత్రాంగం సిద్ధమైంది. అక్రమ నిర్మాణాల తొలగింపునకు ఉపక్రమించింది. ముఖ్యంగా ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భవిష్యత్తులో జిల్లాకేంద్రమైనా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సర్వే అధికారులు వారంరోజులుగా పట్టణంలోని ప్రధాన రహదారుల్లో అక్రమ నిర్మాణాలకు కొలతలు వేస్తున్నారు. ఆయా బిల్డింగ్‌ల యజమానులకు నోటీసులు కూడా అందజేస్తున్నారు. ఈ ప్రక్రియ మరికొద్దిరోజులు కొనసాగనుందని యంత్రాంగం చెబుతోంది.

మార్కాపురం, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం పట్టణంలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు మునిసిపల్, రెవెన్యూ యంత్రాంగం తీవ్ర కసరత్తు చేస్తోంది. గత సంవత్సరం ఒక పర్యాయం ప్రధాన రహదారిలో ఆక్రమణల తొలగింపు చేపట్టిన విషయం విదితమే. వన్‌వేలో కొన్ని నెలలపాటు ట్రాఫిక్‌ను మళ్లించినా పరిస్థితిలో మార్పు రాలేదు. దీంతో మరోసారి ప్రక్షాళనకు అధికారులు సిద్ధమయ్యారు. అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రధాన రహదారిని విస్తరించేందుకు ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే వన్‌వేని పక్కాగా అమలు చేయాలని చూస్తున్నారు.

ప్రత్యామ్నాయ రహదారిపై ప్రత్యేక దృష్టి

మార్కాపురం పట్టణంలోని విశ్వేశ్వర సినిమా థియేటర్ ప్రాంతం నుంచి రథంబజార్, అరవింద్‌ఘోష్ వీధుల మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్నదే ఒకప్పటి ప్రధాన రహదారి. అప్పట్లో ఈ రోడ్డు నుంచే వాహనాల రాకపోకలు సాగేవి. రహదారి కూడా సుమారు 60 అడుగుల వెడల్పుతో ఉండేది. కాలక్రమేణా కోర్టు సెంటర్ నుంచి ఎస్‌వీకేపీ కాలేజీ వరకు ఉన్న ప్రస్తుత ప్రధాన రహదారి అభివృద్ధి చెందడంతో పాతరహదారి రూపు కోల్పోయింది. ముఖ్యంగా తూర్పువీధి జువ్విచెట్టు నుంచి చెరువు అలుగు వరకు ఆక్రమణలతో కుంచించుకుపోయింది. ప్రస్తుతం 25 అడుగులకే ఈ రోడ్డు పరిమితమైంది. పట్టణ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా చూస్తే

మిగతా 6వ పేజీలో

మూడు రోజుల్లో 40 శాతానికిపైనే!

- వృద్ధులు, దివ్యాంగులకు భారీగా బియ్యం పంపిణీ
- కేకేమిట్ల మండలంలో అత్యధికంగా 60.82శాతం మందికి..
- పెద్దారవీడులో అత్యల్పంగా 13.80శాతం మందికే!



ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దివ్యాంగులు, వృద్ధులకు ప్రభుత్వం ముందస్తుగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యానికి విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు అనేక చర్యలను చేపట్టింది. అందులో భాగంగా ఇంటింటికీ రేషన్ పంపిణీ ప్రక్రియను తొలగించి ఆ స్థానంలో రేషన్ షాపుల వద్దనే కార్డుదారులకు సరుకుల పంపిణీని చేపట్టిన విషయం విదితమే. ఇంకోవైపు 65ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ అందిస్తోంది. జిల్లాలో 1,392 రేషన్ షాపుల పరిధిలో 78,806 మంది దివ్యాంగులు, వృద్ధులు ఉన్నట్లు పౌరసరఫరాల శాఖ గుర్తించింది. అందుకు అనుగుణంగా ఆయా దుకాణాల పరిధిలోని వారికి ఈనెల 27 నుంచి సరుకుల పంపిణీని ప్రారంభించింది. మూడు రోజుల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా 30,826 మందికి రేషన్ అందించారు. అంటే సుమారు 40శాతానికిపైగా వృద్ధులు, దివ్యాంగులు రేషన్ అందుకున్నారు. కొనకనమిట్ల మండలంలో 30 రేషన్ షాపుల

మిగతా 6వ పేజీలో



నేటి నుంచి నామినేషన్లు

- కొండపి పంచాయతీ ఎన్నిక ప్రక్రియ వేగవంతం
- అధికారులకు ఇన్‌చార్జి ఆర్డీవో శిక్షణ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): కొండపి పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లా పంచాయతీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుండటంతో అందుకు అవసరమైన ఎన్నికల అధికారులను నియమించారు. స్టేజ్-1 అధికారిగా పంచాయతీరాజ్ డీఈఈ జె.రవిబాబును, స్టేజ్-2 అధికారిగా ఏఈఈ బి.ప్రసాదరావును, ఏఆర్వోగా శ్రీనివాసరావు నియమితులయ్యారు. నామినేషన్ల స్వీకరణపై ఎన్నికల నిర్వహణ అధికారులకు ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. షెడ్యూల్‌కు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. నామినేషన్ల అనంతరం ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత కార్యాలయ ఉద్యోగులకు డీపీవో వెంకటనాయుడు దిశానిర్దేశం చేశారు.



లోగ్రేడ్.. నోబిడ్!

- పొగాకు మార్కెట్లో భారీగా తిరస్కరణలు
- దక్షిణాదిలో సగటున మూడో వంతు
- టంగుటూరులో ఏకంగా సగం నోబిడ్

పొగాకు మార్కెట్లో నోబిడ్ బేళ్లు భారీగా ఉంటున్నాయి. సోమ, మంగళవారాల్లో దక్షిణాది వేలం కేంద్రాల్లో మూడో వంతు వరకు తిరస్కరణకు గురయ్యాయి. టంగుటూరులో మంగళవారం ఏకంగా అక్కడికి వచ్చిన బేళ్లలో సగానికి పైగా నోబిడ్ అయ్యాయి. ప్రత్యేకించి ఆయా వేలం కేంద్రాల్లో లోగ్రేడ్ బేళ్లను కొనేందుకు బయ్యర్లు ఏమాత్రం ముందుకు రావడం లేదు. దీంతో వాటిని అధికారులు నోబిడ్ చేస్తున్నారు.

ఒంగోలు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : దక్షిణాదిలోని 11 వేలం కేంద్రాల్లో అమ్మకాలకు మంగళవారం మొత్తం 8,856 బేళ్లను అధికారులు అనుమతించారు. అందులో 5,040 బేళ్లను మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేయగా 3,816 తిరస్కరణకు గురయ్యాయి. అంటే అమ్మకాలకు తెచ్చిన బేళ్లలో సుమారు 43శాతంను కొనుగోలు చేయలేదు. అలా తిరస్కరణకు గురైన 3,816 బేళ్లలో అధికారులు సూచించిన ధరకు కొనేందుకు బయ్యర్లు ముందుకు రాక 2,837 (32.03శాతం) నోబిడ్ అయ్యాయి. టంగుటూరు కేంద్రంలో ఏకంగా 50.36శాతం ఉన్నాయి.

మూడో వంతు తిరస్కరణే

ఎస్ఎల్ఎస్ రీజియన్‌లోని కలిగిరి వేలం కేంద్రంలో 40.93శాతం బేళ్లు, కనిగిరిలో 35.33శాతం, వెల్లంపల్లిలో 33.33శాతం, ఒంగోలు-1 కేంద్రంలో 32.75శాతం నోబిడ్ అయ్యాయి. ఇతరచోట్ల 25 నుంచి 30శాతం వరకు నోబిడ్లు ఉన్నాయి. సోమవారం కూడా మార్కెట్లో ఇలాంటి పరిస్థితే కనిపించింది. ఇంచుమించు మూడో వంతు బేళ్లు నోబిడ్ అయ్యాయి. ప్రత్యేకించి లోగ్రేడ్ బేళ్లు భారీగా తిరస్కరణకు గురవుతున్నాయి. ఈ ఏడాది పొగాకు బోర్డు అనుమతించిన దాని కన్నా అధికంగా పంట ఉత్పత్తి జరిగింది. లోగ్రేడ్ కూడా అధికంగానే వచ్చింది. మరోవైపు మేలురకం బేళ్ల కోసం బయ్యర్లు వేలంలో పోటీ పడుతున్నారే తప్ప ధర పెంచడం లేదు. గత ఏడాదితో పోల్చితే మేలురకం బేళ్ల ధరలు కిలోకు రూ.60 నుంచి రూ.70 వ్యత్యాసం ఉంటోంది. దీంతో మార్కెట్ ఆఖరులో మేలురకం బేళ్ల ధరలు పెరుగుతాయన్న ఆశతో ప్రస్తుతం లోగ్రేడ్ బేళ్లను అధికంగా రైతులు అమ్మకాలకు తెస్తున్నారు. మేలురకం బేళ్ల కోసం పోటీపడుతున్న వ్యాపారులు లోగ్రేడ్ వైపు కన్నెత్తి చూడటం లేదు. లోగ్రేడ్ అంటే నోబిడ్‌గా పరిస్థితి మారి రైతులు నిత్యం ఇబ్బందిపడుతున్నారు.

పీఎంశ్రీ స్కూళ్లలో మెరుగైన బోధన

- విద్యాశాఖ ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి



దొనకొండ జడ్పీ పాఠశాలలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో కిరణ్‌కుమార్

దొనకొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధనకు కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా)ని ప్రారంభించిందని విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. 2022 సెప్టెంబర్ 5న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పీఎంశ్రీ స్కూల్స్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ మంగళవారం ఢిల్లీలో వర్చువల్ ద్వారా జాతికి అంకితం చేశారు. ఇటీవల రాష్ట్రంలోని అన్ని పీఎంశ్రీ పాఠశాలలను అధికారుల బృందం పరిశీలించి జిల్లాకు ఒకటి చొప్పున ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేసింది. మన జిల్లాలోని 41 పాఠశాలల్లో దొనకొండ జడ్పీ పాఠశాల ఉత్తమ పీఎంశ్రీ పాఠశాలగా ఎంపికైంది. దీన్ని జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని దొనకొండ పాఠశాలలో నిర్వహించారు. ఢిల్లీలో జరిగే కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు వీక్షించేలా హెచ్‌ఎం రామాంజనేయులు పాఠశాలలో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వరరెడ్డి, డీఈవో కిరణ్‌కుమార్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పీఎంశ్రీ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు, లైబ్రరీ, లేబరేటరీ, క్రీడల్లో చైతన్య పర్చేలా ఆట స్థలాలు, కిచెన్‌గార్డెన్‌లతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్లు

మిగతా 6వ పేజీలో

స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ నిధులు

- ప్రతి స్కూల్‌కు రూ.25వేలు



ఒంగోలు విద్య, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పీఎంశ్రీ పాఠశాలల్లో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. ప్రతి స్కూల్‌కు రూ.25వేలు కేటాయించింది. ఈ మేరకు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి ఐక్యత, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడం, సమానత్వం, విలువలను తెలియజేస్తూ వేడుకలు నిర్వహించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని ఆయన ఆదేశించారు. ప్రతి పాఠశాలకు విడుదల చేసిన రూ.25వేలను ఎలా వినియోగించుకోవాలో కూడా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జాతీయ జెండా, సౌండ్ సిస్టంలకు రూ.5వేలు, విద్యార్థులకు పోటీల నిర్వహణకు రూ.5వేలు, చారిత్రక ఘటనలపై స్కిట్ల ప్రదర్శనకు రూ.3వేలు, వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్ పోటీలకు రూ.5వేలు, పోస్టర్ తయారీ, సామగ్రి, బహుమతులు, స్వీట్లు ఇతర ఖర్చులకు రూ.12వేలు వినియోగించుకోవాలని సూచించారు.



కంభంలో సేద్యపు నీటి కుంటను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

నీటి కుంటలతో రైతులకు మెరుగైన ఆదాయం

- కంభం, కందులాపురంలో పరిశీలించిన కలెక్టర్

కంభం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): నీటి కుంటలతో రైతులు మెరుగైన ఆదాయ వనరులను సొంతం చేసుకోవచ్చని కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం కందులాపురం, కంభం పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సేద్యపు నీటి కుంటలను ఆమె పరిశీలించారు. తొలుత

మిగతా 6వ పేజీలో

మధ్యాహ్న భోజన పథకం డొల్ల

- రికార్డులు లేవు.. గుడ్లు లేవు
- బాలల హక్కుల కమిషన్ తనిఖీలో వెలుగులోకి అక్రమాలు
- హెచ్‌ఎం, జూనియర్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీసులు

7

అనధికార లే అవుట్ క్రమబద్ధీకరణకు అవకాశం

● కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అనధికార లే అవుట్‌లు, ప్లాట్‌లు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఒంగోలు నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్‌స్కీమ్-2020ను పొడిగిస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించిన నేపథ్యంలో 2025 జూన్ 30కు ముందు వేసిన అనధికార లే అవుట్‌లు, ప్లాట్‌లు, నిర్ణీత అపరాధ రుసుము 14% ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. జూలై 26వ తేదీ నుంచి 90 రోజులలోపాటు దరఖాస్తులను అపరాధ రుసుంముతో చెల్లించి ఆన్‌లైన్‌లోని ఎల్‌ఆర్‌ఎస్ వెబ్‌సైట్‌లో దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా అనుమతి పొందిన లైసెన్స్ సర్వేయర్, లైసెన్స్ ఇంజనీర్, స్ట్రక్చర్ ఇంజనీర్‌లు, ఆర్కిటెక్‌లచే అనధికార లే అవుట్, నాన్ లే అవుట్‌లో ఉన్న స్థలాలు, ప్లానులు తయారుచేయించుకొని, 50 శాతం అపరాధ రుసుంతో, 14 శాతం ఓపెన్ స్పేస్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ తెలిపారు. లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

పక్కాగా.. విశాలంగా..

(5వ పేజీ తరువాయి)

పాత ప్రధాన రహదారిలో ఉన్న ఆక్రమణలు తొలగించి విస్తరిస్తే ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టవచ్చు. గత సంవత్సరం జరిగిన ఆక్రమణల తొలగింపు అనంతరం కొన్ని రోజులపాటు పట్టణంలోకి వచ్చే వాహనాలను విశ్వేశ్వర థియేటర్ నుంచి తూర్పువీధి, రథం బజార్, అమ్మవారి శాల మీదుగా గడియార స్తంభం వరకు మళ్లించారు. పలు కారణాల రీత్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొన్ని నెలలకే పరిమితమయ్యాయి.

కుంచించుకుపోయిన రహదారి

పట్టణంలోని శివాలయం ఆర్చి సమీపంలో రహదారి మరీ కుంచించుకుపోయింది. దీంతో పెద్దపాటి వాహనాలు వచ్చే క్రమంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించేందుకు వన్‌వే ద్వారా వాహనాలను మళ్లించినా ఉపయోగం లేదని అధికార యంత్రాంగం నిర్ధారించుకుంది. ప్రస్తుతం సెవెన్‌హిల్స్ నుంచి టూవీలర్‌లను మాత్రమే ప్రత్యామ్నాయ మార్గం నుంచి మళ్లిస్తున్నారు. పాత ప్రధాన రహదారిలో పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించిన తర్వాతనే వాహనాలను మళ్లించాలనే నిర్ణయానికి వచ్చారు. మరీముఖ్యంగా ఆర్టీసీ బస్సులు సెవెన్‌హిల్స్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు నేరుగా వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ముందుగా అక్రమ నిర్మాణాలను గుర్తించి ఆయా భవనాల యజమానులకు నోటీసులు ఇస్తున్నారు.

దోర్నాల బస్టాండ్‌పై ప్రత్యేక దృష్టి

పట్టణంలో అత్యంత రద్దీ ఉన్న ప్రాంతం దోర్నాల బస్టాండ్. ఇక్కడ నుంచే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. శ్రీశైలం, ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం మీదుగా గుంటూరు, విజయవాడ వెళ్లే బస్సులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రధాన రహదారి కూడా ఈ ప్రాంతంలోనే కుంచించుకుపోయింది. వాస్తవానికి దోర్నాల బస్టాండ్ పక్కనే ఉన్న చెన్నయ్య ఆలయ మండపం ఒకప్పుడు రోడ్డు నుంచి చూస్తే పూర్తిగా కనిపించేది. కానీ నేడు ఆక్రమణల పుణ్యమా అని కనిపించడం లేదు. ఈ ప్రాంతంలోని అన్ని దుకాణాలు, భవనాలకు ప్రస్తుతం సర్వేశాఖ సిబ్బంది కొలతలు వేస్తున్నారు. ఆయా నిర్మాణదారుల నుంచి డాక్యుమెంట్లు తేవాలని ఇప్పటికే నోటీసుల్లో పొందుపర్చారు. డాక్యుమెంట్లలో పేర్కొన్న పొడవు, వెడల్పులకు అనుగుణంగా నిర్మాణాలు లేకపోతే వాటిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అంతేకాక ప్రస్తుత ప్రధాన రహదారిలో కంభం రోడ్డు నుంచి దోర్నాల బస్టాండ్ వరకే డివైడర్ ఉంది. అక్కడి నుంచి కాలేజీ రోడ్డు వరకు డివైడర్ ఏర్పాటు చేయడానికి ఆదిలోనే ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికార యంత్రాంగం ఆ దిశగా అడుగులు వేస్తోంది.

2న జిల్లాకు సీఎం

(5వ పేజీ తరువాయి)

వారిని కూడా గుర్తిస్తున్నారు. మొత్తంగా జిల్లాలో సుమారు 2.70 లక్షల మందికి ఈ పథకం కింద లబ్ధి చేకూరనుంది. మన జిల్లా నుంచి ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఏ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారన్న విషయమై బుధవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి అయ్యాక తొలివిడత తూర్పు ప్రాంతంలోని సంతనూతలపాడు నియోజకవర్గానికి చంద్రబాబు వచ్చారు. మార్చిలో మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో ఏరాపటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవిడత కూడా పశ్చిమ ప్రాంతానికే ఆయన వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

నీటి కుంటలతో రైతులకు మెరుగైన ఆదాయం

(5వ పేజీ తరువాయి)

కలెక్టర్ కందులాపురంలో ఉపాధి హామీ పథకం కింద రైతులు మురళి, ప్రసాద్‌లకు చెందిన పొలాల్లో నిర్మించిన కుంటలను చూశారు. అనంతరం వారిద్దతో మాట్లాడి సాగు చేస్తున్న పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో కలిసి ఆమె మొక్కలను నాటారు. ఆ సమయంలో కలెక్టర్‌ను కలిసిన ఉపాధి కూలీలు తమకు 4 వారాలకు పైగా ఉపాధి డబ్బులు అందలేదని ఫిర్యాదు చేయలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ వివరణ కోరగా.. ఫీల్డ్ అసిస్టెంట్ పొంతనలేని సమాధానాలు చెబుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు. మండలంలో ఎంత మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు, వారిలో ఎంత మంది ఎంత కాలం పని చేశారు, పని చేసిన కాలానికి ఎంతవరకు నగదు జమ అయింది అని కలెక్టర్ డ్వామా పీడీ జోసఫ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంభం పంచాయతీ పరిధిలో వెంకటేశ్వర్‌రెడ్డి పొలంలో చేపట్టిన రైతు వారీ నీటికుంటను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకేందుకు నీటి కుంటలు ఉపయోగపడతాయన్నారు. తీవ్ర వర్షాభావ ప్రాంతమైన మార్కాపురం డివిజన్‌లో ఇవి రైతులకు ఎంతోమేలని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1,075 రైతు వారీ కుంటల నిర్మాణాలు పూర్తి చేశామని, మరో 800 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ త్రివినాథ్, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో ఖాదర్, ఏపీడీ భాస్కర్‌రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో 45శాతానికి పైనే!

(5వ పేజీ తరువాయి)

పరిధిలో 1,950మంది ఉండగా 1,186 మందికి సరుకులు అందజేసి జిల్లాలో (60.82 శాతం) మొదటి స్థానంలో నిలిచారు. పెద్దారవీడు మండలంలో 23 రేషన్ షాపుల పరిధిలో 1,565 మంది ఉండగా కేవలం 216 మందికి మాత్రమే రేషన్ అందిజేసి చివరి స్థానంలో ఉన్నారు. మిగిలిన అన్ని మండలాల్లో 17శాతం నుంచి 38 శాతం వరకు బియ్యం పంపిణీ జరిగింది. మరో రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్తున్నారు.

పీఎంశ్రీ స్కూళ్లలో మెరుగైన బోధన

(5వ పేజీ తరువాయి)

చెప్పారు. దొనకొండ జడ్పీ పాఠశాలలో పీఎంశ్రీ నిధులతో విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసి కార్పొరేట్‌కు దీటుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎంవో నాగరాజు, ఎంఈవోలు ఎస్.సాంబశివరావు, షేక్ అమీర్, హెచ్‌ఎం రామాంజనేయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పొడతరపు భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం భేష్

విద్యాశాఖ ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో కిరణ్‌కుమార్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం వండిన పులిహోర, కోడిగుడ్డు కూర, టమాటా చట్నీతో పిల్లల ఆకలి తీర్చేలా భోజనం రుచికరంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వం నాణ్యమైన సన్నబియ్యం అందిస్తూ భోజన పథకంలో ఎన్నో మార్పులు తెచ్చిందని ఆర్‌జేడీ పేర్కొన్నారు.

కొండపి పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

● సర్పంచ్‌తోపాటు అన్ని వార్డుల్లో గెలవాలి
● మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి
● టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డోలా

టంగుటూరు (కొండపి), జూలై 29 (ఆంధ్రజ్యోతి): కొండపి గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పునాయుడుపాలెంలోని తన కార్యాలయంలో కొండపి గ్రామ పంచాయతీలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న పంచాయతీ ఎన్నికలను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. సర్పంచ్ పదవితోపాటు, 14 వార్డులను కైవసం చేసుకునే విధంగా కేడర్ పనిచేయాలని సూచించారు. సర్పంచ్‌గా అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చి సూచించాలని మంత్రి కోరారు. 14 వార్డులకు మంచి అభ్యర్థులను రంగంలోకి దించడంతోపాటు డమ్మీ అభ్యర్థులను ఎంపిక చేసి వారితో కూడా నామినేషన్లు వేయించాలన్నారు. వీరి పేర్లను వెంటనే ఫైనల్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో కొండపి నాయకులు నన్నూరి సుబ్బరామయ్య, బూదవాటి సోమయ్య, కట్టావారిపాలెం నాయకులు మానికొండ వెంకటేశ్వర్లు, రావెళ్ల రఘునాథ్‌బాబు, అనుమాల ప్రసాద్, మాజీ సర్పంచ్ యనమద్ని మల్లికార్జున, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ సభ్యుడు యనమద్ని వెంకటేశ్వర్లు, దాసరెడ్డిపాలెం, ముక్కోడిపాలెం నాయకులు పాల్గొన్నారు.

● అభ్యర్థులపై ఇరు పార్టీల కసరత్తు

కొండపి గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నాయకులు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మంగళవారం సాయంత్రం కొండపిలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమాలోచనలు చేశారు. వార్డు సభ్యుల ఎంపికను వెంటనే పూర్తిచేయాలని నాయకులకు సూచించారు. వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ కూడా పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించి నాయకులకు పలు సూచనలు చేశారు.

ఉత్సాహంగా రీజనల్ బాక్సింగ్ పోటీలు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు జవహర్ నవోదయలో రీజనల్ స్థాయి బాక్సింగ్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు జరిగే పోటీలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ అండ్ నికోబార్, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న బాల, బాలికలు పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ మనీష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రైలులో విలువైన వస్తువులు చేజార్చుకున్న ప్రయాణికురాలు

● అప్రమత్తమై యజమానికి వస్తువులు అప్పగించిన రైల్వే పోలీసులు


యజమానురాలికి వస్తువులు అప్పగిస్తున్న కానిస్టేబుల్ శేషయ్య

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : కదిలే రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు విలువైన వస్తువులను చేజార్చుకుంది. దీంతో అప్రమత్తమైన తెనాలి రైల్వే పోలీసులు యజమానికి సురక్షితంగా అప్పగించారు. వివరాల్లోకి వెళితే గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఉపాధ్యాయిని రంగనాయకి గతకొద్ది రోజుల క్రితం సికింద్రాబాదులోని బంధువులకు వద్దకు వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో తెనాలికి చేరుకున్నారు. అయితే లగేజీ మరచి రైలు నుండి దిగేశారు. రైలు దిగి పరిశీలించుకుని వెంటనే తెనాలి రైల్వే పోలీసులను ఆశ్రయించడంతో అప్పటికే విధులు ముగించుకుని చీరాలకు వెళుతున్న రైల్వే కానిస్టేబుల్ తేళ్ల శేషయ్యకు సమాచారం చేర వేశారు. దీంతో శేషయ్య అప్రమత్తమై ఎమ్ 23లోని ఆమె బెర్త్ వద్దకు చేరుకుని లగేజీను స్వాధీనం చేసుకున్నారు. చీరాలకు పిలిపించి లగేజీ అందజేశారు. అందులో విలువైన 5 క్రెడిట్ కార్డ్స్, 5 డెబిట్ కార్డ్స్, కొంత నగదు ఉన్నాయి. దీంతో యజమానురాలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన నకారా


నకారా విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు

అద్దంకిటౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఉద్యోగు జీవితాలల్లో వెలుగు నింపిన పెన్షన్ పితామహుడు డీఎస్ నకారా అని రిటైర్డ్ ఆర్‌జేడీ డాక్టర్ యు.దేవపాలన అన్నారు. మంగళవారం అద్దంకిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో డీఎస్ నకారా వర్ధంతి కార్యక్రమం సంఘ అధ్యక్షుడు ఏ.అనంత కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నకారా విగ్రహానికి సంఘ సభ్యులు పులమాలలు వేసి నివాళ్లర్పించారు. నకారా సేవలను సంఘ సభ్యులు కొనియాడారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్.శంకరరెడ్డి సంఘానికి రూ.20వేల విలువైన కంప్యూటర్, సీపీయూను అందజేశారు.

పొగాకు నాణ్యతా ప్రమాణాలపై అవగాహన


అధికారులతో మాట్లాడుతున్న సంతరావూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి

చినగంజాం, జూలై 29(ఆంధ్రజ్యోతి) : చినగంజాంలోని పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్‌లోని పొగాకు కొనుగోలు కేంద్రంలో పొగాకు నాణ్యతా ప్రమాణాలపై చీరాల ఏడీఏ రత్నకుమారి మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను మార్క్‌ఫెడ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం పరిశీలించి, బయ్యర్‌కు పలు సూచనలు అందజేశారు. సంతరావూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులు, రైతులతో మాట్లాడారు. 13 మంది రైతుల వద్ద నుంచి 250 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఏవో ఆర్.చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.


విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే

పెన్‌కాక్ సిలాట్ విజేతలకు అభినందనలు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పెన్‌కాక్ సిలాట క్రీడలో విజేతలను ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభినందించారు. ఈనెల 19, 20 తేదీలలో తమిళనాడులోని తిరుచురాపల్లిలోని కొంగునాడు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన 6వ సౌత్‌జోన్ పెన్‌కాక్ సిలాట్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 110 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఒంగోలుకు చెందిన క్రీడాకారులు ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచి బంగారు, సిల్వర్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వి.మునిశేఖర్‌రెడ్డి, డి.శశిందర్, సయ్యద్‌ఖాదర్‌హుస్సేన్, కె.హేమంత్‌రెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, పి.తరుణ్‌కుమార్, డి.కళావతి, కె.సాయిరామ్, డి. నాగేంద్రబాబులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పెన్‌కాక్ సిలాట్ డైరెక్టర్ ఐ.వరప్రసాద్, కోచ్, ప్రధాన కార్యదర్శి పి.మనోజ్ సాయి, జిల్లా జాయింట్ సెక్రటరీ అడపాల వెంకటేశ్వర్లు, పోతంశెట్టి దుర్గ, 44వ డివిజన్ టీడీపీ కార్యదర్శి డి.నారాయణ, బూత్ కన్వీనర్ ఎస్.శ్రీనివాస్,వి. చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించండి

● మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు

చీరాల, జూలై 29 (ఆంధ్ర జ్యోతి) : పురపాలక సం ఘం పరిధిలోని 33 వార్డుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు అన్నారు. మంగళ వారం చైర్మన్ ఛాంబర్‌లో వార్డు సచివాలయాల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతా ల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది విధిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ రఘురామ్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యా ర్థులు ప్రతిభ చాటారు. బంగారు, కాంస్య పతకాలు సాధించారు. ఇటీవల విజయవాడ కానూర్‌లో చెన్నపట్టు రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 10వ జాతీయ స్థాయి ఓపెన్ కైరుగి అండ్ పుమ్‌సి తైక్వాండో ఛాంపియన్‌షిప్ -2025 పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో పోటీల్లో కళాశాలలో సైబర్ సెక్యూరిటీ నాల్గవ సంవత్సరం చదువుతున్న ఎస్‌కే షహీద్ బంగారు పతకం, 54 కిలోల విభాగంలో మణిదీప్ కాంస్యం, అలాగే సీఎస్సీ విభాగంలో చదువుతున్న భానురేఖ అండర్ 59 కేటగిరీలో కాంస్యం సాధించారు. దీంతో మంగళవారం కళాశాలలో కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ డా. జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

మార్టూరు, జూలై29(ఆంధ్రజ్యోతి): అది మండలంలోని ఇసుకదర్శి గ్రామంలోని ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఉదయం ఎంఈవో సీహెచ్‌ఎం వస్రామ్ నాయక్ తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. చదవడం, రాయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

గోశాలకు వరిగడ్డి అందజేత

అద్దంకిటౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం హరిహర గోశాలకు రోటరీ మిత్రుల సౌజన్యంతో రూ.11 వేల విలువైన వరిగడ్డిని అందజేశారు. గో సంపదను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సభ్యులు అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్, వీరయ్య, శ్రీనివాసరావు, మురళీ సుధాకరరావు, మురళీకృష్ణ, రామకోటేశ్వరరావు, గోశాల నిర్వహకుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థులకు ఆర్థికసాయం

వేటపాలెం(చీరాల), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థు లకు ఉపాధ్యాయినులు ఆర్థికసాయం అందజే శారు. వేటపాలెం మండ ల పరిధిలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 6, 8 తరగతులు చదువు తున్న అక్కా తమ్ముడు కోడూరు సిరి, పూర్ణచంద్రరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో స్పందించిన పాఠశాల ఉపాధ్యాయినీలు రామచంద్రపురంలోని వారి ఇంటికి వెళ్లి రూ.15 వేలు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని దీప్తి, ఉపాధ్యాయులు బుద్ధిమోహన్ రావు, లలిత పరమేశ్వరి, భవానీ దేవీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

కార్మికులపై లాఠీచార్జీ దుర్మార్గపు చర్య

అద్దంకిటౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయడం దుర్మార్గపు చర్య అని సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నెల్లూరులో మున్సిపల్ కార్మికులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ, అద్దంకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదాం, వీరయ్య, శామ్యూల్, కోటయ్య, రమేష్, రవితేజ, రాఘవయ్య, అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.


కుటుంబ స్థితిగతులు తెలుసుకుంటున్న ఎంపీడీవో

పేదల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తాం

● ఎంపీడీవో వెంకటరామిరెడ్డి

రాచర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పీ 4 కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి చెప్పారు. మండలంలోని జేపీచెరువు చెంచు గూడెంలోని కుటుంబాలను మంగళవారం ఆయన సందర్శించారు. పీ4లో భాగంగా ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అందుకొరకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని ఆ కార్యక్రమాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి సంపూర్ణ సహకారం అందించి వారి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. గూడెంలో ఉన్న సమస్యలు, ఇబ్బందులు, కుటుంబ ఆర్థిక స్థితిగతులు, తదితర విషయాల గురించి ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈఓఆర్‌డీ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వీరగరుడు, పార్టీ అధ్యక్షులు ఎం తిరుపాల్ యాదవ్, నాయకులు బొల్లవరం ఆదినారాయణ ఉన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను రక్షించిన పోలీసులు

మేదరమెట్ల, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య చేసుకునేందుకు ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళను మేదరమెట్ల పోలీసులు రక్షించి కుటుంబ సభ్యులకు మంగళవారం అప్పజెప్పారు. మేదరమెట్లకు చెందిన 25 సంవత్సరాల అవివాహిత ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకోవడానికి కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో సూసైడ్ నోటు రాసి సెల్‌ఫోను ఇంటిలో వదలి సోమవారం ఇంటి నుంచి వెళ్లి పోయింది. సూసైడ్ నోట్ చూసిన తల్లిదండ్రులు మేదరమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ మహిళ కోసం విస్తృతంగా గాలించారు. విజయవాడ బస్టాండ్‌లో ఆమెను గుర్తించి అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మేదరమెట్ల పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాంతం బాధను మిగిలుస్తాయని అన్నారు. ప్రేమ, పెళ్లి వంటి కీలక నిర్ణయాలు ఒక్క క్షణంలో తీసుకునే అంశాలు కావన్నారు.

లారీ ప్రమాదంలో కూలీ మృతి

సింగరాయకొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తూ జరిగిన లారీ ప్రమాదంలో దినసరి కూలీ మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని కలికివాయి పంచాయతీ పరిధిలోని బీకేటీ ఫ్యాక్టరీలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. టంగుటూరు మండలం జమ్ములపాలేనికి చెందిన నన్నూరి వెంకటేశ్వరు (46) బీకేటీలో దినసరికూలీగా పనిచేస్తుంటాడు. రోజుమాదిరిగానే మంగళవారం ఫ్యాక్టరీకి వచ్చాడు. సహచర కూలీలతో కలిసి లారీకి సరుకు లోడ్ చేశారు. అనంతరం ప్లాట్‌ఫాంకు లారీకి మధ్య వెంకటేశ్వర్లు ఉండగా లారీని డ్రైవర్ వెనక్కి అనగా ప్లాట్‌ఫాంకి, లారీకి మధ్యపడటంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108లో ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై బి.మహేంద్ర కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

బావిలో పడి యువకుడి మృతి

కొండపి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జరుగుమల్లి మండలం పీరాపురం గ్రామానికి చెందిన మారంరెడ్డి రామకృష్ణారెడ్డి (40) కొండపి మండలం జాళ్లపాలెం-కోయవారిపాలెం గ్రామాల మధ్యన ఉన్న బావిలో పడి మంగళవారం మరణించాడు. సమాచారం అందుకున్న ఎస్సై ప్రేమ్‌కుమార్ ఘటనా స్థలానికి వెళ్లారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రామకృష్ణారెడ్డి వ్యసనాలకు బానిసైనట్లు తెలిసిందని ఎస్సై చెప్పారు. ఆయన ప్రమాదవశాత్తూ బావిలో పడ్డాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అన్నది విచారిస్తున్నట్లు చెప్పారు.

రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

ఒంగోలు క్రైం, జూలై 29(ఆంధ్రజ్యోతి): రైళ్లలో గంజాయి, డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు రైల్వే పోలీసులు, ఈగల్ టీమ్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఒంగోలులోని రైల్వేస్టేషన్‌లో పోలీసులు పలు రైళ్లలో విస్తృతంగా సోదాలు చేశారు. గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐలు సుధాకర్, శ్రీనివాసరావు, ఎస్ శ్రీకాంత్, చెంచయ్య, ఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా పీటీఎంకు గిన్నిస్ రికార్డుపై హర్షం

ఒంగోలు విద్య, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు గిన్నిస్ బుక్‌లో స్థానం లభించడం పట్ల తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేసింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 53.4 లక్షల పేరెంట్స్ టీచర్లు పాల్గొన్న అతి పెద్ద మీటింగ్‌గా గుర్తించారు. మొత్తం 1.5 కోట్లమంది పాల్గొన్నారు. ఇంత ఘనకీర్తిని సాధించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ అధికారులు, టీచర్లకు టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రాంబాబు, యనమల ఆంజనేయులు, కె.వెంకట్రావు, రవీంద్ర, సీహెచ్.పూర్ణచంద్రరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

ఆన్‌కాల్ డ్రైవర్లకు ఆహ్వానం

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : చీరాల ఆర్టీసీ డిపోలో ఆన్‌కాల్స్ డ్రైవర్స్‌కు ఆహ్వానం పలుకుతు న్నట్లు డీఎం జంజనం శ్యామల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అర్హులుగా కనీసం 18 నెలలు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. ఆసక్తి కలవారు ఆగస్టు 2వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7382887927, 7095078509 నెంబర్లను సంప్రదించాలన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకున్న సీపీఎం


వడ్డివానికుంటలో స్మార్ట్ మీటర్లబిగింపును అడ్డుకున్న సీపీఎం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) :ఇళ్ళలో ఎవ్వరు లేని సమయంలో బిగిస్తున్న స్మార్ట్ మీటర్ల బిగింపును స్థానికులతో కలిసి సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. స్థానిక మంగమూరు రోడ్డులోని వడ్డివానికుంటలో మంగళవారం ఇంటి యజమానుల అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న అదానీ కంపెనీ టెక్నీషియన్లను అడ్డుకొని తమకు తెలియకుండా ఎందుకు బిగిస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నాయకులు బీవీరావు, రామకృష్ణదాసు తదితరులు అక్కడకు చేరుకొని స్మార్ట్ మీటర్ల బిగింపును అడ్డుకున్నారు. ఇళ్ల యజమనుల అనుమతి లేకుండా మీటర్లు ఏర్పాటు చేయడం అక్రమమన్నారు. ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారులకు ముందుగా సమాచారం ఇవ్వకుండా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం తగదన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల జరిగే లాభనష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించకుండా మీటర్లను బిగించే విధానాలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తగిన మూల్యం తప్పదని చీకటి శ్రీనివాసరావు హెచ్చరించారు.

నీ గుండెకు నేను అండగా ఉంటా..

- హార్ట్‌లో హోల్ ఉన్న విద్యార్థికి ఆపరేషన్ చేయిస్తానని ఎమ్మెల్యే కందుల హామీ


ఎమ్మెల్యే నారాయణరెడ్డికి సమస్యను తెలియజేస్తున్న విద్యార్థి నాగిరెడ్డి

మార్కాపురం, జూలై 29 (ఆంధ్ర జ్యోతి): హార్ట్‌లో హోల్ ఉన్న ఓ విద్యార్థికి తాను అండగా ఉండి వైద్యం చేయిస్తానని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మంగళవారం పెద్దారవీడు మండలం పుచ్చకాయలపల్లికి చెందిన తవనం వెంకటేశ్వర్లు కుమారుడు నాగిరెడ్డి వచ్చాడు. తాను మార్కాపురంలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నానని, తనకు గుండెలో చిల్లు ఉందనే కారణంతో హాస్టల్‌లో నుంచి వెళ్లిపొమ్మంటున్నారని ఎమ్మెల్యేకు తెలిపాడు. ఆపరేషన్‌కు సహాయం చేయాలని కోరాడు. తన నియోజకవర్గం కాకపోయినా ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్పందించారు. విద్యార్థి చదువుతున్న ప్రైవేటు కాలేజీకి చెందిన హాస్టల్ వార్డెన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. త్వరలోనే విద్యార్థి నాగిరెడ్డికి తానే ఆపరేషన్ చేయిస్తానని అప్పటి వరకు హాస్టల్‌లో ఉంచాలని ఆదేశించారు. ఒంగోలు కిమ్స్ హాస్పటల్ వైద్యులతో ఎమ్మెల్యే కందుల మాట్లాడారు. ఆరోగ్యశ్రీలో కానీ సీఎంఆర్ఎఫ్ ద్వారా కానీ ఆపరేషన్ చేస్తామని వైద్యులు తెలిపారు. త్వరలోనే ఆపరేషన్ చేయిస్తానని, ఖర్చులు తానే భరిస్తానని ఎమ్మెల్యే నారాయణరెడ్డి హామీ ఇవ్వడంతో విద్యార్థి నాగిరెడ్డి సంతోషం వ్యక్తం చేశాడు.

మోటార్ సైకిల్‌ను ఢీకొట్టిన కారు

- ఒకరు మృతి


మృతుడు నాగేశ్వరరావు

బేస్తవారపేట, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : అమరావతి-అనంతపురం జాతీయ రహదారిలోని మోక్షగుండం వద్ద మంగళవానం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిలిస్ట్ శగునాల నాగేశ్వరరావు(57) మృతి చెందారు. కంభం మండలం హజరత్ గూడేనికి చెందిన నాగేశ్వరరావు మోక్షగుండం ప్రభుత్వ ఆరోగ్య వైద్యశాలలో హెచ్‌ఈవోగా పనిచేస్తున్నారు. స్కూటీపై వైద్యశాలకు వస్తూ వైద్యశాల సమీపంలో రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి కారు అతి వేగంగా ఢీకొట్టింది. దీంతో నాగేశ్వరారవుకు తల, కాళ్లకు బలమైన గాయాలు కావడంతో వెంటనే కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఒంగోలు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితులకు బెయిల్

ఒంగోలు క్రైం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితులుగా ఉన్న ముగ్గురికి బెయిల్ మంజురైంది. ఆళ్ల సాంబశివరావు, తోట శ్రీనివాసరావు, సమీర్‌లకు న్యాయాధికారి సోమవారం బెయిల్ మంజూరు చేశారు. దీంతో మంగళవారం ఒంగోలు జైలు నుంచి విడుదల చేశారు. 70 రోజులు తరువాత నిందితులు జైలు నుంచి బయటకు వచ్చారు.

నకిలీ పత్రాలు సృష్టించిన కేసులో జైలు

కనిగిరి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): నకిలీ డాక్యుమెంట్లు (పత్రాలు) సృష్టించి మోసం చేసిన కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ కనిగిరి న్యాయాధికారి తీర్పు నిచ్చినట్లు సీఐ ఖాజావలి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం ఆయన వెల్లడించారు. పట్టణంలోని శంకవరం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 301, 302లో 0.95 సెంట్లు స్థలం ఉంది. సదరు స్థలం (15కోట్లు విలువ) కాజేయాలని 14 మంది కుట్ర పన్నారు. సదరు స్థలం హక్కుదారులు అమ్మినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి స్థలాన్ని అక్రమించారు. ఆ తర్వాత పథక రచన చేసి అమ్మకానికి పెట్టారు. ఈ క్రమంలో స్థలం యజమానికి అసలు విషయం తెలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. గత నెలలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరు పరచగా, రిమాండ్ విధించి జైలుకు తరలించారు. గత సోమవారం మరొకరు ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి గ్రామానికి చెందిన జిల్లెళ్ళ విజయభాస్కర్‌రెడ్డి కనిగిరి కోర్టులో లొంగిపోయారు. ఈమేరకు న్యాయాధికారి రిమాండ్ విధించి దర్శి సబ్‌జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

- అక్రమాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తాం

భూక్రయ, విక్రయాల్లో అక్రమాల చేస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షిస్తామని సీఐ ఖజావలి హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు జరిగే క్రమంలో కొనుగోలుచేసే వ్యక్తులు సదరు భూమిని పూర్తిగా విచారించుకుని కొనుగోలు చేయాలని సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా భూయజమానితో మాట్లాడుకుని పత్రాలను పరిశీలించుకుని కొనుగోలు చేయాలన్నారు. అమ్మకందారులు, మధ్యవర్తులు ఎవరైనా అక్రమాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అమాయకులను మోసం చేస్తే జైలు తప్పదని హెచ్చరించారు.

గిన్నిస్ రికార్డులోకి మెగా పీటీఎంపై హర్షం

పెద్ద దోర్నాల, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే భారీ స్థాయిలో పలు పాఠశాలల్లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల(పీటీఎం) సమావేశం నిర్వహించి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించడంపై తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మార్కాపురం,కనిగిరి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రహమాన్, మండ్ల శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 53.4లక్షల మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం కావడం ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా కృషి చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

నగర అభివృద్ధే ప్రధానం

- ఎమ్మెల్యే దామచర్ల
- సమస్య ఉంటే మీ పార్టీ అధ్యక్షుడితో మాట్లాడుకోండి
- కార్పొరేటర్ రమేష్ వ్యాఖ్యలపై జనార్దన్ ఆగ్రహం
- పలు అంశాలపై పాలకవర్గంలో వాడీవేడిగా చర్చ


కౌన్సిల్‌సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు



ఒంగోలు, కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : నగర అభివృద్ధే ప్రధాన అజెండా అని, కూటమి శ్రేణులతో కలుపుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గ సమావేశం మంగళవారం కార్పొరేషన్ కార్యాలయ కౌన్సిల్ సమావేశంలో నిర్వహించారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన వహించగా, ఎక్స్ అఫీషియో సభ్యులు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బీఎన్.విజయ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి టీడీపీ కార్పొరేటర్లు అన్ని అంశాలకూ ఆమోదం తెలియజేయగా, జనసేన కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ అమృత్ పథకం కింద పనులకు, ఇప్పటికీ రూ.120 కోట్లు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. దీని వల్ల కార్పొరేషన్‌పై భారం పడుతుందని, నగరంలో పారిశుధ్యం సరిగా లేదని ఆయన వెల్లడించారు. డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు చెల్లించలేదని, పూర్తయిన అభివృద్ధి పనులకు త్వరితగతిన బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ నీలంరాజు సరోజనీ మాట్లాడుతూ నగరంలో పీవీ నరసింహారావు, కొణిజేటి రోశయ్య విగ్రహాలు తొలగించే ప్రక్రియ విరమించుకోవాలని తెలపగా, దీనిపై దామచర్ల మాట్లాడుతూ అవి తొలగించడం కాదని, ముందు వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రయోజనార్థం వేరేచోటకు మార్చడం జరుగుతుందని తెలిపారు. అద్దంకి బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూడా మార్పులు చేస్తున్నట్లు దామచర్ల తెలిపారు. ట్రంక్‌రోడ్ విస్తరణపై వైసీపీ కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ 60 అడుగులే చేయాలని, వ్యాపారులకు న్యాయం చేయాలని కోరగా, దీనిపై స్పందించిన టీడీపీ కార్పొరేటర్లు, మాస్టర్‌ప్లాన్ ప్రకారమే జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పందించి మాట్లాడుతూ కొత్తపట్నంలో రోడ్డు విస్తరణలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పనులు చేసిన విషయం మర్చిపోయారా? నష్టపోయిన వారికి ఏమి చెల్లించారని అన్నారు. ట్రంక్ రోడ్ విషయంలో నిబంధనల ప్రకారం ఇప్పటికే పలుమార్లు సమావేశం నిర్వహించి వ్యాపారులు అభిప్రాయ సేకరణ చేయడం జరిగిందని, అలాగే వారందరి ఏకాభిప్రాయంతోనే మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డు విస్తరణ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో కమిషనరు కే.వెంకటేశ్వరరావు, ఎంఈ ఐశయ్య, ఏసీపీ సుధాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలుంటే మీ అధ్యక్షుడితో చర్చించుకోండి : ఎమ్మెల్యే

కూటమిలోని జనసేన కార్పొరేటర్ సమావేశంలో చర్చకు తీసుకువచ్చిన అంశం తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తీరును ఆరోపిస్తూ ఉద్దేశపూర్వకంగానే తన డివిజన్‌లో అభివృద్ధి పనులు చేయడం లేదని, ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఫ్లెక్సీలు తొలగించారని, కూటమిలో జనసేన నగర అధ్యక్షుడిగా తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ సమావేశంలో రచ్చ చేశారు. దీనిపై మండిపడిన ఎమ్మెల్యే దామచర్ల తీవ్రస్థాయిలో ఘాటుగా సమాధానమిచ్చారు. ఇదే సమయంలో మలగా రమేష్ డివిజన్‌లో ఎన్ని పనులు చేశారో చెప్పాలని అడగ్గా, ఇప్పటివరకు రూ.1.4 కోట్లుకు పనులు చేపట్టినట్లు తెలిపారు. దీంతో విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. మీకేదైనా సమస్య ఉంటే మీ పార్టీ అధ్యక్షుడితో మాట్లాడుకోవాలని తెలిపారు. కార్పొరేటర్ మలగా రమేష్ చేసిన వాఖ్యలపై డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, టీడీపీ కార్పొరేటర్ వెంకటరమణయ్య, అంబూరి శ్రీను, తిప్పరమల్లి రవితేజ, ఇతర టీడీపీ కార్పొరేటర్లు ఖండించారు. నగర అభివృద్ధి పనుల కేటాయింపుల్లో ఎమ్మెల్యే దామచర్ల అధికారులకే స్వేచ్ఛ ఇస్తున్నారని వారు తెలిపారు.

నాలుగు గంటలపాటు వాడీవేడిగా

ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం సుమారు నాలుగు గంటలపాటు వాడీవేడిగా సాగింది. ఈ సమావేశంలో జనసేనలో వేరుకుంపటిలో ఉన్న కొందరు కార్పొరేటర్లు పరిపాలన అంశాలు, అధికారులు తీరు, అజెండా అంశాలపై విమర్శలు చేయడంతో సమావేశం వాడీవేడిగా మారింది. అయితే కొన్ని అంశాలకు టీడీపీ కార్పొరేటర్లు సమాధానం ఇవ్వడంతోపాటు, ఆమోదించగా, ముఖ్యమైన అంశాలపై దామచర్ల నేరుగా మాట్లాడారు. 124 అజెండా అంశాలు చర్చకు రాగా అత్యధిక శాతం వాటికి దామచర్ల జనార్ధన్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇదే సమయంలో కార్పొరేషన్ అధికారుల పనితీరుపైనా కొన్ని విషయాల్లో దామచర్ల సున్నితంగా మందలించారు. నగర అభివృద్ధి కోసం పాలకవర్గం, అధికారులు, కలిసి పనిచేయాలని పేర్కొన్నారు.

ఓబులక్కపల్లిలో తాగునీటికి కటకట

- గ్రామంలో అర్థంతరంగా నిలిచిన తాగునీటి ట్యాంక్
- ఇంటింటికి ఐదేసి డ్రమ్ములు ఉంటేనే వాడుక నీరు


ప్రతి ఇంటి ముందు నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసిన డ్రమ్ములు

పొదిలి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఓబులక్కపల్లిలో తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. గ్రామంలో తాగునీరు, వాడుకనీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసిన ప్రతిసారీ నీటిసమస్యపై అడిగితే 'వారంలో చేస్తాం, పదిరోజుల్లో చేస్తాం' అని చెప్పి అప్పటికి తప్పించుకుంటున్నారు. ఆ తరువాత గ్రామం వైపునకు తిరిగి కూడా చూడరు. గ్రామంలో ఏపీఆర్ గ్రూపు సంస్థ తాగునీటి సమస్య తీర్చేందుకు గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించి తాగునీటి సమస్య లేకుండా చేస్తామని సుమారుగా నాలుగేళ్ల క్రితం చర్చిల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటన చేశారు. ఏమైందో తెలీదు కాని మధ్యలోనే నిర్మాణ పనులు అర్థంతరంగా నిలిచిపోయాయి. ఆ తరువాత పట్టించుకున్నవారు లేరని గ్రామస్థులు చెబుతున్నారు. తాగునీటితోపాటు వాడుకనీరు లేకపోవడంతో ఇంటికి 5 నుంచి పది డ్రమ్ములు తెచ్చుకొని ట్యాంకర్ల ద్వారా వచ్చే నీటిని నింపుకొని జీవనం సాగిస్తున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో పట్టణం నుంచి వచ్చే మినరల్ వాటర్ కొని తాగాల్సిన పరిస్థితి గ్రామంలో ఉందంటున్నారు. రూ.లక్షలు వెచ్చించి మహిళాసాధికారత, స్వయం సహాయక మహిళా సమాఖ్య భవనం నిర్మించారు. అప్పటి వైసీపీ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జంకె వెంకటరెడ్డి, కుందూరు నాగార్జునరెడ్డిలతో కలిసి ఆర్భాటంగా కార్యాలయాలు ప్రారంభించారు. అవి ఇప్పుడు చిల్లచెట్లు మొలిచి నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న తాగునీటి తీవ్రతను పరిశీలించి సమస్య తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు. అదే విధంగా మహిళాసాధికారత, స్వయం సహాయక మహిళా సమాఖ్య భవనాలను కూడా ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.



ఏడేళ్లుగా ఏందీ ముసుగు

జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇద్దరు మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలనే తలంపు మంచిదేకాని దిమ్మెపై ఉంచిన విగ్రహాలపై ముసుగు ఏడేళ్లుగా తొలగించకపోవటమే శోచనీయం. త్రిపురాంతకం మండల పరిషత్ కార్యాలయం ముందుభాగంలో చక్కగా దిమ్మెను నిర్మించి ఇద్దరు మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో మండల పరిషత్ పాలకవర్గం దీనిని ఏర్పాటుచేయగా అనంతరం ఈ విగ్రహాల ప్రారంభోత్సవ విషయాన్ని అందరూ విస్మరించారు. గత ఐదేళ్ల వైసీపీ నాయకులు కూడా దీనిని పట్టించుకోలేదు. కనీసం ఇప్పుడు కూటమి నాయకులు గాని, ప్రస్తుత మండల పరిషత్ పాలకవర్గం గాని ఈ విగ్రహాలపై ఉన్న ముసుగు తొలగించే కార్యక్రమం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -త్రిపురాంతకం, ఆంధ్రజ్యోతి

మధ్యాహ్న భోజన పథకం డొల్ల

- బాలల హక్కుల కమిషన్ తనిఖీలో అక్రమాలు వెలుగులోకి..
- రికార్డులు లేవు... గుడ్లు లేవు
- హెచ్‌ఎం, జూనియర్ అసిస్టెంట్‌కు షోకాజ్


కొత్తపట్నం జడ్పీ హైస్కూల్లో పోలీసు, విద్యాశాఖ, పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న బత్తుల పద్మావతి

కొత్తపట్నం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే ఎక్కువ మంది విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల అది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే పలు ఫిర్యాదులు ఆ శాఖ అధికారులకు అందినా స్పందించటం లేదు. మంగళవారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి కొత్తపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనేక అక్రమాలు వెలుగు చూశాయి. మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. విద్యార్థులకు అవసరమైన కోడిగుడ్లు ఎక్కడికి పోయాయో తెలియదు. మధ్యాహ్న భోజనం వండి పెట్టే ఏజెన్సీ నిర్వాహకులు బయట మార్కెట్లో కోడిగుడ్లను కొనుగోలు చేసి వండి పెడుతున్నట్లు పద్మావతికి చెప్పారు. స్టాకు రిజిస్టర్ పరిశీలిస్తే 325 కేజీల బియ్యం తగ్గినట్లు ఆమె గుర్తించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమల్లో నిర్ధేశించిన మెనూ అమలు కావటం లేదు. రాగి జావ విద్యార్థులకు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వటం లేదు. అక్రమాలను గుర్తించిన ఆమె పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని మండల విద్యాశాఖాధికారులను ఆదేశించారు. భోజన పథకంలో జరుగుతున్న అక్రమాలను ఆమె ఫోన్ ద్వారా ఒంగోలు ఉపవిద్యాశాఖాధికారి చంద్రమౌళేశ్వరరావుకు తెలియజేశారు. 1000 మంది విద్యార్థులు భోజనం చేసే చోట కోడిగుడ్లు స్టాకు లేవని, 500 కోడిగుడ్లను బయట కొనుగోలు చేసి తీసుకువచ్చామని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారని ఆమె తెలిపారు. అంతకుముందు ఆమె మండలంలోని రాజుపాలెం పాఠశాలను కూడా తనిఖీ చేశారు. బియ్యం నిల్వలో 100 కేజీల తేడాను గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక తాహసీల్దార్ దృష్టికి తీసుకుపోయారు. ఈ తనిఖీల్లో పద్మావతి వెంట కొత్తపట్నం మండల విద్యాశాఖ అధికారులు తులసి కుమారి, పద్మావతి, జిల్లా అధికారి రత్నప్రసాదు ఉన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచేది లేదు

- మంత్రి గొట్టిపాటి రవికుమార్


మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో విద్యార్థినులు

మేదరమెట్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచుతామనే వదంతులను నమ్మవద్దు అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం తిమ్మనపాలెంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో మిగులు విద్యుత్ సాధించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వెనుకబడి పోయామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని మంత్రి విమర్శించారు. వైసీపీ విషప్రచారాలను తిప్పికొట్టాలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లికి వందనంతో ఒకోక్క విద్యార్థికి రూ.13వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాజకీయలతో సంబంధం లేకుండా బ్యాగ్‌లు, పుస్తకాలపై ఎటువంటి బొమ్మలు లేకుండా నాణ్యమైన వస్తువులను అందించామని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్‌పై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజా ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు.

వైభవంగా గంగమ్మతల్లి కొలుపులు

● మంత్రి స్వామి ప్రత్యేక పూజలు



ఊరేగింపుగా వస్తున్న అమ్మవారి పూలబండి



మంత్రి స్వామిని సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

సింగరాయకొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ పరిధి అయ్యప్పనగర్‌లో బాపట్లవారి ఇలవేల్పు గంగమ్మతల్లి దేవర కొలుపులు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం రాత్రి అమ్మవారిని పూలబండిపై ఊరేగిస్తూ బొల్లావులు, మేళతాళాలతో జలధి సంబరాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం పొంగళ్లు పెట్టుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులు శాలువాతో మంత్రి స్వామిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సన్నెబోయిన శ్రీనివాసులు, చీమకుర్తి కృష్ణ, గాలి హరిబాబు, మించల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు, చంటి, బాపట్ల సురేష్ పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి

మర్రిపూడి: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని అయ్యపరాజుపాలెంలో నాగార్పమ్మ కొలుపుల్లో ఆయన పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పండుగలు, కొలుపులు, జాతరలు సనాతన ధర్మానికి ప్రతీకలని తెలిపారు. దాసరి వంశస్థులు నిర్వహించిన ఈ కొలుపుల్లో భక్తులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు. బొల్లావుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, యరమోతు శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ, తుళ్లూరి నరసింహారావు, గురజాల పోలయ్య, గంగవరపు శ్రీనివాసరావు, గొబ్బూరి రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సంతనూతలపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం మండలసర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో డి.సురేష్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖలకు సంబంధించిన మండలస్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు. కాగా మండల సర్వసభ్య సమావేశంలో ఎండిపోయిన సంతనూతలపాడు పెద్ద చెరువుకు నీటిని నింపి తాగునీటి ఇక్కట్లను తొలగించాలని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం మూలంగా పెద్ద చెరువులో నీటిని బయటకు వదిలేసి ప్రజలకు తాగునీటి ఇక్కట్లను కలిగించారని, కనీసం నేడు జరగనున్న సర్వసభ్య సమావేశంలోనైనా అధికారులు, పాలకులు చర్యలు తీసుకుంటారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తూతూమంత్రంగా కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్చ జరగాలని ఆశిస్తున్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



కొండపి హైస్కూల్‌లో పరిశీలిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కొండపి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : కొండపి గ్రామ పంచాయతీకి వచ్చేనెల 10వ తేదీన ఎన్నిక జరగనున్న నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను అధికారులు మంగళవారం పరిశీలించారు. పోలింగ్ రోజున బూత్‌లను సిద్ధం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో పి.రామకృష్ణ, ఈవోఆర్డీ అంజలీదేవి, ఎంఈవో-2 పి.రామారావు, కొండపి పంచాయతీ కార్యదర్శి ఉన్నం రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేను పక్కాగా నిర్వహించాలి

ఒంగోలు(రూరల్), జూలై29(ఆంధ్రజ్యోతి): స్వామిత్వ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో ఎ.బాలచెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలు ఎంపీడీవో కార్యాలయంలో స్వమిత్వ సర్వేపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామకంఠం పరిధిలోని స్థలాలు, గృహాల కొలతలను పక్కాగా చేపట్టాలన్నారు. సొంత పట్టాలోని స్థలాలు, గృహాలను కూడా సర్వేచేసి రికార్డుల్లో నమోదు చేయాలని, దీని ఆధారంగా ఆయా యజమానులకు పట్టాలు అందజేస్తామని చెప్పారు. దీనిపై గ్రామసభలు కూడా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషుబాబు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

నాగులుప్పలపాడు: గ్రామాల్లో నివాస గృహాలు, స్థలాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో రవికుమార్ సూచించారు. నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ సర్వేపై జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని స్థలాలు, నివాస గృహాల వివరాలను స్వామిత్వ సాఫ్టవేర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్‌ను అందుకుంటున్న సాయిశ్వేత

ఒంగోలు(రూరల్), జూలై29 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరానికి చెందిన రావిలిశెట్టి సాయిశ్వేత ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను పొందారు. ఆమె రాష్ట్ర శిశుసంక్షేమశాఖ కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాయిశ్వేత ఒంగోలులోని గీతం డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ ద్వారా దూరవిద్య ద్వారా ఎంఎస్‌డబ్ల్యూ (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్)లో పీజీ విద్య పూర్తి చేశారు. టాపర్‌గా నిలిచి బంగారుపతకం సాధించారు. అలాగే నేషనల్ ఎలిజిబులిటి టెస్ట్‌లో(నెట్), స్టేట్ ఎలిజిబులిటి టెస్ట్ కూడా అర్హత పొందారు. ప్రవేశపరీక్షలో ప్రథమ ర్యాంక్ సాధించి పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్‌ను సాధించారు. అలాగే దూరవిద్యలో పీజీ డిప్లమా ఇన్ ఉమెన్ స్టడీస్, డిప్లమా ఇన్ న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ కోర్సులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా సాయిశ్వేతను గీత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మంగళవారం ఓ ప్రకటనలో అభినందించారు.

పర్యాటక రంగ అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రకాశం జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం పార్లమెంట్‌లో ప్రశ్నించారు. దీనిపై కేంద్ర పర్యాటక శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమాధానం ఇస్తూ పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రాల అంశమన్నారు. అయితే రాష్ట్రాల ప్రతిపాదనలపై మౌలిక సదుపాయాలకు పలు పథకాల ద్వారా కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు స్వదేశ్ దర్శన్ పథకాల కింద కాకినాడ-హోప్ ఐలాండ్, కోరింగ వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం, యానాం, కోటిపల్లికి రూ.67.83కోట్లు, నెల్లూరు పులికాట్ సరస్సు, ఉబ్బలమగుడు వాటర్‌ఫాల్స్, నేలపట్టు, కొత్తకోడూరు, మైపాడు, రామతీర్థం, ఇస్కపల్లికి రూ.49.55కోట్లు, బుద్దిస్ట్ సర్క్యూట్, బావికొండ, బొజ్జనకొండ, అమరావతి, అనుపుకి రూ.30.32కోట్లు, సూర్యలంక బీచ్‌కు రూ.9.7 కోట్లు, అరకుకు రూ.2.99 కోట్లుతో పాటు పలు ప్రాజెక్టులకు కేటాయించినట్లు తెలిపారు. ఆ విధంగా రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని మాగుంట ప్రశ్నకు కేంద్ర మంత్రి వివరణ ఇచ్చారు.

అర్హుల జాబితాను పరిశీలించుకోవాలి

మద్దిపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలచనకోట, మల్లవరంలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో స్వర్ణలత మాట్లాడుతూ ఖరీఫ్ పంట వేసే రైతులు పంట నమోదు చేసుకుని పీఎంఎఫ్‌బివై చేయించుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి తమ పేర్లను జాబితాలో పరిశీలన చేసుకోవాలని, పేర్లు లేకపోతే గ్రీవెన్స్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ వెటర్నరీ కిషోర్ కుమార్, అనుపమ, స్పందన, సాగర్, రవితేజ, దిల్లా, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అందరికీ మెచ్చేలా సుపరిపాలన

● ఎమ్మెల్యే బీఎన్



కరపత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

చీమకుర్తి, జూలై29(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అందరికీ మెచ్చేలా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే బీఎన్. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బూసరపల్లి గ్రామంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బీఎన్‌కు ఘనస్వాగతం లభించింది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకుసాగేలా నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ తక్కెళ్లపాటి రమేష్, టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, కూనంనేని లోకేష్, గొట్టిపాటి రాఘవరావు, రమణయ్య, రాజా పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలను పరిష్కరించాలి

● రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్



మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): స్టేట్ ట్యాక్స్ అధికారుల తప్పిదాలకు ఎల్ఐసీ ఏజెంట్లను బలిచేసే విధానాలపై కూటమి ప్రభుత్వం స్పందించాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజశేఖర్ డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాల ట్యాక్స్‌ను ఒకేసారి చెల్లించాలని వత్తిడి చేయడం తగదన్నారు. ఒంగోలులోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం జరిగిన యూనియన్ నెల్లూరు డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్టేట్ ట్యాక్స్ శాఖ అధికారులు ప్రొఫెషనల్ ట్యాక్స్ చెల్లించాలని ఎల్ఐసీ అధికారులను సంప్రదించారన్నారు. అయితే ఈ ట్యాక్స్ ప్రస్తుత సంవత్సరానికి మాత్రమే కాకుండా గత నాలుగు సంవత్సరాల బకాయిలు కూడా చెల్లించాలని వత్తిడి చేయడం సమంజసం కాదని విమర్శించారు. ట్యాక్స్ అధికారులు చేసిన తప్పులకు ఏజెంట్లను బలి చేయడం తగదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యంచేసుకొని సమస్యను పరిష్కరిచాలని కోరారు. కనీస సంవత్సర ఆదాయం రూ.1.80 లక్షలలోపు ఉన్న ఏజెంట్లను, 60 సంవత్సరాలు వయస్సు నిండిన వారిని టాక్స్ పరిధి నుంచిమినహాయింపు ఇవ్వాలన్నారు. కేరళ రాష్ట్రంలో మాదిరిగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పథకాలను అమలు చేయడంతోపాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, డివిజన్ ప్రధానకార్యదర్శి సీహెచ్.నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, కోశాధికారి జి.ధనుంజయ, వై.కృష్ణయ్య, హజరత్‌రెడ్డి, ఎ.రంగారావు, కె.వెంకటేశ్వర్లు, ఎస్‌డీ.బషీర్, పి.వెంకటేశ్వర్లు, హనుమంతరావు, కె.జ్యోతి, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

యాదవ భవన్ స్థలాన్ని ఇతరులకు కేటాయించొద్దు

● ఎమ్మెల్యే దామచర్లకు వినతి



ఎమ్మెల్యే దామచర్లకు వినతిపత్రాన్ని అందజేస్తున్న యాదవులు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పెళ్ళూరు గ్రామ సర్వే నెం.78/1లోని 19 డివిజన్‌లో యాదవ భవన్ నిర్మాణానికి మంజూరు చేసిన 0.70 సెంట్లు స్థలాన్ని ఇతర శాఖలకు కేటాయించవద్దని ఆలిండియా యాదవ మహాసభ నాయకులు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దాదాపు మూడు లక్షల మంది యాదవుల కోసం శ్రీకృష్ణ కళ్యాణ మండపం, యాదవ్ భవన్ నిర్మాణానికి ఆ స్థలం కేటాయించడంతోపాటు, నిబంధనల ప్రకారం కౌన్సిల్ తీర్మానం కూడా జరిగిందని తెలిపారు. కాగా యాదవ సామాజిక వర్గం అవసరాలను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఇచ్చిన స్థలంలో ఇతర శాఖలు ఎలాంటి నిర్మాణాలు చేయకుండా చూడాలని విన్నవించారు. అలాగే మేయర్ గంగాడ సుజాతను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కఠారి శంకర్, యనమల నాగరాజు, జడా వెంకటేష్, చల్లా తిరుమలరావు, తిప్పరమల్లి రవితేజ, కండే స్వాతి, అంగిరేకుల గురవయ్య, గండు ధనలక్ష్మి, ఎందేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి

● వెలుగు పీడీ నారాయణ

ఒంగోలు నగరం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): డీఆర్‌డీఏ, వెలుగు శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల లక్ష్యాలను చేరుకోవాలని పీడీ నారాయణ కోరారు. మంగళవారం ఒంగోలులోని వెలుగు టీటీడీసీ భవనం సమావేశం హాలులో జరిగిన 38 మండలాల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఏపీఎంలు, డీపీఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైక్రోక్రెడిట్ ప్లాను కింద రుణాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలను బ్యాంకులకు పంపించాలని కోరారు. బ్యాంకు లింకేజీ రుణాలు అర్హత ఉన్న ప్రతి సంఘానికి అందేలా చూడాలన్నారు. జిల్లాలోని పొదుపు సంఘాలను పటిష్టపరిచే దిశగా క్రమ తప్పకుండా సంఘాల సమావేశాలు జరిగేలాచూడాలన్నారు. సమావేశంలో స్త్రీనిధి డీజీఎం ఉమామహేశ్వరరావు, డీపీఎం దానం, ఫైనాన్స్ డీపీఎం కృపారావు, ఐబి డీపీఎం రజనీకాంత్, ఏపీఎంలు ఆదిశేషు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలోని లంకోజనపల్లి రోడ్డులో నివసిస్తున్న మాడపాకుల ఐశ్వర్య(20) సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బొట్లపాలెం గ్రామానికి చెందిన ఐశ్వర్యకు 2023 సంవత్సరంలో దర్శి పట్టణానికి చెందిన రావులపల్లి వంశీతో వివాహమైంది. కొంతకాలం నుంచి పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని భర్త వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. బొట్లపాలెంలో పుట్టింటి వారు ఇచ్చిన స్థలాన్ని అమ్మి డబ్బులు తేవాలని నిత్యం వేధిస్తున్నాడు. దీంతో ఆమె మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆ సమయంలో భర్త వంశీ టైలరింగ్ పనికోసం బయటకు వెళ్లాడు. సమాచారం అందుకున్న డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఎం.మురళి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర బృందం పరిశీలన

ముండ్లమూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర బృందం సభ్యులు ప్రభాస్ శర్మ, నందలాల్ గుల్జార్ అన్నారు. మండలంలోని పూరిమెట్ల, భీమవరం గ్రామాల్లో వారు మంగళవారం పర్యటించారు. డ్వాక్రా సభ్యులతో మాట్లాడారు. ఉపాధి హామీ ద్వారా చేపట్టిన నీటి తొట్లు, ఫారంపాండ్స్, కుంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శ్రీదేవి, ఏపీడీలు లక్ష్మీరెడ్డి, బసవ సుబ్బరావు, ఏపీవో టి.వెంకటరావు, ఏఈలు ఎం.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఒగులూరి రామాంజీ, అబ్బూరు గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠినచర్యలు



మద్యాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ అధికారులు

చీమకుర్తి, జూలై29(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం తెలిపారు. మంగళవారం చీమకుర్తి ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో పట్టుబడిన 157 మద్యం బాటిళ్ల మద్యాన్ని పారబోశారు. ఈ కార్యక్రమంలో సీఐ సుకన్య, సిబ్బంది పాల్గొన్నారు.

సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలు

కొండపి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మహిళా సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం పెరిగిందని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం పెరిదేపిలోని ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సంఘ 4వ మండల మహాసభలో ఆమె మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. పోరాటాల ద్వారానే వరకట్న వ్యతిరేక చట్టం, గృహ హింస వ్యతిరేక చట్టం, పోక్సో, నిర్భయ చట్టాలను సాధించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకురాలు మల్లెల సింగమ్మ, ఎం.సంపూర్ణ, అంజమ్మ, సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలుగా అంగలకుర్తి మాధవి, కార్యదర్శిగా ఎ.విశ్రాంత, ఉపాధ్యక్షురాలిగా నిర్మల, సహాయ కార్యదర్శిగా లక్కెపోగు నిర్మల, కోశాధికారిగా సౌజన్యను ఎన్నుకున్నారు.

ఈ-పంటలో నమోదు చేసుకోవాలి

సంతనూతలపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.వేములపాడు, మద్దులూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పావని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటలను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటలకు ప్రీమియం చెల్లిస్తే నష్ట పరిహారం లభించే అవకాశం ఉందని చెప్పారు.

స.హ. చట్టంపై అవగాహన పెంచుకోవాలి

● డీఆర్వో చినఓబులేషు



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో చినఓబులేషు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సమాచారహక్కు చట్టంపై పట్టుపరిశ్రమ శాఖ ఉద్యోగులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని డీఆర్వో చినఓబులేషు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పట్టుపరిశ్రమశాఖ ఉద్యోగులకు సమాచార హక్కు చట్టం-05పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులకు సకాలంలో వివరాలు అందజేయాలని సూచించారు. జిల్లా పట్టు పరిశ్రమ అధికారి డాక్టర్ పి.సుజయ్‌కుమార్ సర్టిఫైడ్ కాపీలకు రుసుం, జాప్యం జరిగితే చెల్లించాల్సిన జరిమానా తదితర అంశాలను వివరించారు. సాధారణ పౌరుడిగా ఈ చట్టంపై ప్రతి ఉద్యోగి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వకార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల ఉద్యోగి సహృదయతో గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

హరితవనాల అభివృద్ధికి ప్రాధాన్యం : వీసీ



మొక్కను నాటుతున్న వీసీ మూర్తి

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రకేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా హరతవనాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు వైస్‌చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తి పేర్కొన్నారు. ఒంగోలులోని యూనివర్శిటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైస్‌చాన్స్‌లర్ మాట్లాడుతూ మొక్కలను అధికంగా పెంచడం ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు. యూనివర్శిటీ పరిసరాలు పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తాయని చెప్పారు. నగరాలు పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ద్వారా హరితవనాలను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్, యూజీ విభాగం ఏపీసీటీఏఈ ఎన్.సురేష్, గార్డెనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్విస్‌లో సౌరవిద్యుత్‌పై అవగాహన సదస్సు



రాధాకృష్ణదేవరాజును సత్కరించిన ప్రిన్సిపాల్ హనుమంతరావు

ఒంగోలు విద్య, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ, ట్రిపుల్‌ఈ ఇంజనీరింగ్ విద్యార్థులకు మంగళవారం సౌర విద్యుత్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల్లో పవర్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీర్‌గా పనిచేసిన రాధాకృష్ణదేవరాజు మాట్లాడుతూ భవిష్యత్ మొత్తం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌దేనని తెలిపారు. ఈవీకార్లు, మోటార్లు తదితర నూతన ఆవిష్కరణలకు ఆదరణ వస్తోందన్నారు. సౌర విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుందని, ప్రస్తుతం గృహ అవసరాలకు సౌర విద్యుత్ విరివిగా ఉపయోగిస్తున్నారని చెప్పారు. సౌర విద్యుత్ వాడకం వల్ల బిల్లులు గణనీయంగా తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు, మౌళిచంద్ర, అనంతకుమారి, వెంకటప్రశాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల పరామర్శ

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టడం దుర్మార్గంగా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కే.మాబు విమర్శించారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి చెందిన భూపోరాట బాధితులను మంగళవారం ఒంగోలులోని జిల్లా జైలులో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరేడులోని రామకృష్ణాపురంలో ముగ్గురు గిరిజన మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం తగదన్నారు. కరేడులో పోలీస్ నిర్బంధాన్ని నిలుపుదల చేసి తక్షణమే 30(ఎ)యాక్టును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాలం సుబ్బారావు, బి.రఘురాం, టి.శ్రీకాంత్, కరేడు గ్రామానికి చెందిన వరమ్మ, వెంకటేశ్వర్లు, పద్మ, విజయ, సాయికుమార్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి ప్రదానం



నగదును అందజేస్తున్న శ్రీనివాసరావు

మద్దిపాడు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వెల్లంపల్లిలో జరుగుతున్న ఎడ్ల బండ లాగుడు పందెంలో భాగంగా మంగళవారం ప్రథమ విజేత, స్థానికుడైన తాడిబోయిన శ్రీనివాసరావుకు టీడీపీ నాయకుడు పోతినేని శ్రీనివాసరావు రూ.15వేల నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల పందేలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముచ్చు సుబ్బారావు, గడ్డం రవి, ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు గట్టినేని అయ్యన్న, దుగ్గినేని నరసింహారావు, కారుమూడి చింపిరయ్య, దుంప కృష్ణమోహన్‌రెడ్డి, రాయపాటి శ్రీనివాసరావు, సుబ్బారావు, నవులూరి శివకృష్ణ, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సి.నారాయణరెడ్డికి నివాళి

మద్దిపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి సేవలు అజరామరమని విశ్రాంత ఉద్యోగులు సంఘ నాయకులు కాకుమాను సుబ్బారావు అన్నారు. మంగళవారం మద్దిపాడులోని నటరాజ కళాకేంద్రంలో విశ్రాంత ఉద్యోగులు సి.నారాయణరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గంగిశెట్టి నరసింహారావు, గంటా కోటేశ్వరరావు, బడితల వెంకటేశ్వర్లు, వీవీ.రాఘవరావు, కటకం వెంకటేశ్వర్లు, షేక్ కలాం, షరీఫ్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి సొసైటీ అభివృద్ధికి కృషి



రమేష్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

మద్దిపాడు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పెద్దకొత్తపల్లి సొసైటీ అన్ని విధాల అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని సొసైటీ అధ్యక్షుడు మండవ హరిప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక సొసైటీలో డైరెక్టర్‌గా సందిరెడ్డి రమేష్‌రెడ్డి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు రాయితీతో ఎరువులు, వ్యవసాయ యంత్ర సామగ్రి కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మందపల్లి శ్రీనివాసరావు, పోతినేని శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, మునపాటి రామకృష్ణ, దుంప కృష్ణమోహన్‌రెడ్డి, నల్లూరి శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, గడ్డం రవి, పోలవరపు ప్రసాద్, దాసరి రమేష్ శివకృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

'నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటాం'



సమావేశంలో పాల్గొన్న సంఘ నాయకులు

మద్దిపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): క్షౌరశాల వృత్తిదారులను అన్నివిధాలుగా అండగా ఉంటామని ఆ సంఘం మండల అధ్యక్షులు వెలిగొండ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మద్దిపాడులో మండల క్షౌరశాలల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షౌర కులవృత్తిలోనికి ఇతర సామాజిక వర్గాలు వస్తున్నాయని, అలాంటి వారిని నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు. క్షౌరవృత్తిపై నాయీబ్రాహ్మణులకు పేటెంట్ కల్పించాలని డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శిగా యాచవరం శ్రీనివాసులు, కోశాధికారిగా ఈదర చలమయ్య, గౌరవ అధ్యక్షులుగా ఉప్పుటూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా భూసరపల్లి రమేష్, మిరియాల పవన్‌కుమార్, కృష్ణ, చిగురువలస నారాయణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

సంతనూతలపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి తెలిపారు. మంగళవారం సంతనూతలపాడులో సెక్టార్ పరిధిలోని సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రికార్డులను సరిగా ఉంచుకోవాలని, పోషకాహార వస్తువులను సక్రమంగా అందించాలని ఆమె సూచించారు.

రామేశ్వరానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : తమిళనాడులోని రామేశ్వరానికి మార్కాపురం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని డీఎం ఏఎస్ నరసింహులు మంగళవారం తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు ఆగస్టు 9న బస్సు ప్రారంభించనున్నామని తెలిపారు. మొత్తం 7రోజుల పాటు సాగే ఈ యాత్రలో కాణిపాకం, తిరుత్తిణి, కంచి, శ్రీరంగం, జంబుకేశ్వరం, మధురై, కన్యాకుమారి, తిరుచందూరు, రామేశ్వరం, త్రిపుర గుండం సందర్శన ఉంటుందని పేర్కొన్నారు. చివరిగా అరుణాచలం గిరిప్రదక్షణతో యాత్ర ముగుస్తుందని తెలిపారు. ఒక్కొక్కరికి రూ.7500 నిర్వహించామని, 2 పూటలు టిఫిన్, ఒక పూట భోజన సౌకర్యం ఏర్పాటు చేశామని వివరించారు. ఆసక్తి గల యాత్రికులు స్థానిక ఆర్టీసీ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

తర్లుపాడు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : కలుజువ్వలపాడు జవహర్ నవోదయ-2లో ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆగస్టు 13 వరకు గడువు పొడిగించారని పేర్కొన్నారు. పశ్చిమ ప్రకాశంలోని 27 మండలాలకు చెందిన ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

పట్టాదార్ ఖాతాకు ఆధార్ అనుసంధానించాలి

పొదిలి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి వెబ్‌ల్యాండ్‌లో మీపట్టాదార్ పాస్‌పుస్తకానికి ఆధార్‌కార్డు అనుసంధానం కాకపోతే వెంటనే అనుసంధానం చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మండలంలోని ఈగలపాడు, పాములపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధార్ అనుసంధానం స్థానిక సచివాలయం, మీసేవ కేంద్రాల్లో గాని చేసుకోవచ్చన్నారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అర్హుల జాబితా సచివాలయాల్లో అందుబాటులో ఉందని పరిశీలించుకొని పేరు లేని రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటలకు తప్పనిసరిగా క్రాప్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని, రైతువాటగా మిర్చి ఎకరాకు రూ.4500, కందికి రూ.430, సజ్జ రూ.156 చెల్లించాలని తెలిపారు.

అప్పు చెల్లించలేదని దాడి

గిద్దలూరు టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : తీసుకున్న అప్పు, వడ్డీ చెల్లించలేదని దాడికి పాల్పడిన సంఘటన గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట గ్రామంలో చోటుచేసుకుంది. దిగువమెట్టకు చెందిన సుధాకర్ అనే వ్యక్తి నరసమ్మ దగ్గర కొంత మొత్తం అప్పుగా తీసుకున్నాడు. అసలు, వడ్డీ సక్రమంగా చెల్లించకపోవడంతో నరసమ్మ తన వర్గీయులతో కలిసి సుధాకర్‌పై కర్రలతో దాడి చేసింది. దీంతో సుధాకర్ గాయపడ్డాడు. స్థానికంగా చికిత్స తీసుకుని ఉన్నత వైద్యం కోసం నంద్యాల వెళ్లాడు. ఈవిషయంగా సీఐ సురేష్‌ను వివరణ కోరగా ఇంతవరకు తనకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని పేర్కొన్నారు.

పాఠశాల ఆవరణలో చెట్ల తొలగింపు

రాచర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రాచర్లలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ జయ సందర్శించారు. పాఠశాల ఆవరణలో చిల్లచెట్లు పెరగడం, లెట్రిన్ బాత్రూములు కొన్ని నెలలుగా వాడకపోవడం, దీంతో డ్రైనేజీ సమస్య కూడా తలెత్తడంతో విద్యార్థినులకు సమస్యలు ఎదురవుతాయని ఆమె గుర్తించారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టారు. రాపిడ్ ఫోర్స్ (శానిటేషన్ టీమ్) సహకారంతో ఆవరణలో చెట్లను తొలగించడం డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్దడం, పాఠశాల పరిసరాలు క్లీనింగ్ చేయడం లాంటి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ మేరీ మంజుల పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన

గిద్దలూరు టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): డెంగ్యూ వ్యాధి మాసోత్సవాలలో భాగంగా పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో అర్బన్ హెల్త్ సిబ్బంది అవగాహన కార్యక్రమం, అనంతరం ర్యాలీ నిర్వహించారు. మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ ఐ.రమేష్, హెల్త్‌సెంటర్ వైద్యాధికారి సూర్యచంద్ర, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, హెచ్ఎం నాగభూషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ స్థాపనకు తోడ్పడాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, పక్కన కలెక్టర్ అన్సారియా, సబ్ కలెక్టర్ త్రివినాగ్

గిద్దలూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 2029 నాటికి పేదరికం లేని సమాజం నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తమీమ్‌అన్సారియా చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న పీ 4 కార్యక్రమానికి సంబంధించి గిద్దలూరులో మంగళవారం మధ్యాహ్నం నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా, బలంగా ఉన్నవారు, అట్టడుగున ఉన్న బలహీన వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగిపోయి సమానత్వం నెలకొంటుందన్నారు. జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించామని, 34వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారని చెప్పారు. ఈ పథకం పూర్తిగా స్వచ్ఛంద కార్యక్రమమని, ఎవరూ ఎవరిని బలవంతంగా ఇందులో చేర్చడం లేదని తెలిపారు. దత్తత తీసుకునే విషయంలో నిర్బంధం చేస్తే అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి తనకు తెలిసిన వారికి చెప్పి మార్గదర్శిగా మారేందుకు చొరవ చూపాలన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సెయింట్ సాఫ్ట్‌వేర్ అనే ప్రఖ్యాత సంస్థ చైర్మన్ అయిన బి.వి.మోహన్‌రెడ్డి తనకు సమీప బంధువని, బేస్తవారపేట మండలంలోని అన్ని గ్రామాలలో గల బంగారు కుటుంబాలను మోహన్‌రెడ్డి దత్తత తీసుకునేందుకు అంగీకారం తెలిపారని పేర్కొంటూ సమావేశంలో ఆయనను అశోక్‌రెడ్డి అభినందించారు. నియోజకవర్గంలో 10879 బంగారు కుటుంబాలు ఉన్నట్లు గుర్తించామని, ఇప్పటికే 5868 కుటుంబాలకు మార్గదర్శులను చూశామని చెప్పారు. ఈకార్యక్రమంలో సబ్‌కలెక్టర్ త్రివినాథ్, జిల్లాపరిషత్ సీఈవో చిరంజీవి, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సీతారామిరెడ్డి, ఐసీడీఎస్ పీడీ సువర్ణ, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, సొసైటీ అధ్యక్షులు దుత్తా బాలీశ్వరయ్య పాల్గొన్నారు.

మెనూను పకడ్బందీగా అమలు చేయాలి

కంభం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): కంభం బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంతోపాటు తాగునీటి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం కందులాపురంలో ఏర్పాటు చేసిన నీటికుంటలను కలెక్టర్ పరిశీలించిన అనంతరం మార్గమధ్యలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ 9, 10, ఇంటర్ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. 600 మందికి పైగా ఉన్నా టాయిలెట్ సౌకర్యంతోపాటు రాత్రివేళ తాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు కలెక్టర్‌కు విద్యార్థినులు తెలిపారు. దీనితో స్పందించిన కలెక్టర్ ఆర్‌వో ప్లాంటును అనంతరం విద్యార్థినుల టాయిలెట్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, కళాశాల ప్రిన్సిపాల్ చాముండేశ్వరి పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

గిద్దలూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పీఆర్‌కాలనీలోని బాలసదనం హాస్టల్‌ను కలెక్టర్ తమీమ్‌అన్సారియా మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని పరిసరాలన్నింటిని కలియ తిరిగారు. హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరి ఉండడాన్ని గుర్తించారు. అనంతరం హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న బాలికలతో సమావేశమయ్యారు. వారితో మాట్లాడే సమయంలో హాస్టల్ సిబ్బంది గాని, ఇతర అధికారులు లేకుండా అందరినీ బయటకు పంపి వారి యోగక్షేమాలు, హాస్టల్ తీరుతెన్నుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉదయం ఏమి తిన్నారు, అందులో గుడ్డు ఇచ్చారా అంటూ అడుగగా ఉదయాన్నే టిఫిన్‌లో గుడ్డు తినలేమన్న భావనతో రాత్రి భోజనంలో సిబ్బంది గుడ్డు పెడుతున్నారని బాలికలు తెలిపారు. ప్రతి బాలిక తల్లిదండ్రులు ఏమి చేస్తున్నారు, హాస్టల్‌లో సమస్యలేంటి అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల కోసం బస్ ఏర్పాటు

విద్యార్థులకు బస్ ఏర్పాటుతో హర్షం

ఎర్రగొండపాలెం రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మేము పడుతున్న కష్టాలను ఆలకించండి మహాప్రభో అంటూ ఏళ్ల తరబడి కార్యాలయాలు, నాయకుల చుట్టూ తిరిగినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి పలువురు నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఈ నెల 3న జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఎట్టకేలకు ఆయన ఇచ్చిన సమస్యను జిల్లా అధికారులు స్పందించారు. వివరాలోకి వెలితే... మండలంలోని తమ్మడపల్లికి గడిచిన 25 ఏళ్లుగా ఆర్టీసీ బస్సు నడిచిన దాఖాలాలు లేవు. అప్పటి నుంచి నిన్నటి వరకు విద్యార్థులు, కాని ప్రజలు కానీ ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి. వారి బాధలను, సమస్యలను ఎరిక్షన్ బాబు గమనించి జిల్లా ఆర్టీసీ అధికారులను కలిసి సమస్యను వారికి వివరించారు. అధికారులు స్పందించి సోమవారం నుంచి తమ్మడపల్లి నుంచి సానికారం, దోర్నాలకు ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు. దీనితో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పాఠశాల నుంచి బస్ ఎక్కేందుకు బయటికి వస్తున్న విద్యార్థులు

మొక్కల పెంపకాన్ని అలవాటు చేసుకోవాలి

డిప్యూటీ రేంజ్ అధికారి సుబ్బారావు

అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా 200 మొక్కలు నాటే కార్యక్రమం



గంజివారిపల్లిలో మొక్కలు నాటుతున్న ఫారెస్టు అధికారులు

ఎర్రగొండపాలెం రూరల్, జులై 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎర్రగొండపాలెం, గంజివారిపల్లి డిప్యూటీ రేంజ్ అధికారి ఎస్‌వీ సుబ్బారావు చెప్పారు. అంతర్జాతీయ టైగర్ డే సందర్భంగా ఎర్రగొండపాలెం, గంజివారిపల్లి రేంజ్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఎక్ పేడ్ మా కె నామ్ (అమ్మ పేరున ఒక మొక్క) విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి తల్లి పచ్చదనంతో కళకళాడుతుంటే అటవీ జంతువులకు ఎంతో ఆనందమో మనం జీవించే ప్రదేశాలలో మొక్కలు ఉంటే మనకు కూడా అంతే ఆనందం కలుగుతుందన్నారు. మానవాళికి దోహదపడే మొక్కలను నాటి వాటిని బతికించాలని చెప్పారు. ఈ సందర్భంగా 200 వివిధ రకాల మొక్కలను నాటినట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో పీవీ నరసింహారావు, ప్రసన్నజ్యోతి, వెంకటేశ్వర్లు, నారాయణ, భానుప్రసాద్, రోశయ్య, దానయ్య, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యానికి సంరక్షకుడు పెద్దపులి

పెద్దదోర్నాల, జూలై 29(ఆంధ్రజ్యోతి) : పర్యావరణ సమతుల్యానికి సంరక్షకుడు పెద్దపులి అని రేంజి అధికారి హరి చెప్పారు. స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో పులుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి చెక్‌పోస్టు వద్ద రేంజి అధికారి హరి మొక్కలు నాటారు.

సంక్షేమాభివృద్ధికి సమ ప్రాధాన్యం

టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్

పెద్దారవీడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు చెప్పారు. మండలంలోని సుంకేసులలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథాకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఏడాది క్రితం వరకు జగన్ అరాచక పాలనను చూశారని, ఆ తర్వాత సుపరిపాలనను అనుభవిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలకుల నిర్వాహకంతో రాష్ట్రం అస్తవ్యస్తమైందని, ప్రజాప్రభుత్వం రాగానే అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం మొదలైందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మండలంలోని అంబవరం, జయరాంపురం, వెల్లుపల్లి గ్రామ పంచాయతీలలో పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజలను నేరుగా కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయలతో రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, ముమ్మరంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాలలో జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, సింగిల్‌విండో చైర్మన్ దుత్తా బాలీశ్వరయ్య, డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కంకర వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు అల్లూరయ్య, నారాయణరెడ్డి, కాశయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు

ప్రజా ప్రభుత్వంలోనే సుభిక్షపాలన

ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మల్లయ్య

పెద్దదోర్నాల, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుభిక్ష పాలన సాధ్యమని ఒంగోలు పార్లమెంటు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య చెప్పారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల అమలును తెలిపారు. త్వరలో అమలు చేయనున్న అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర పథకాలను వివరించారు. గత ప్రభుత్వంలో చెప్పిన మోసపూరిత మాటలకు, ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులకు వ్యత్యాసం గమనించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అండగా ఉండామని కోరారు.అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి చిన్న కాశయ్య, గోవిందు, మండ్ల రాములు, ఈరిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వాన్ని ఆదరించండి

రాచర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని టీడీపీ నాయకులు బుడమ నాగేశ్వరరెడ్డి చెప్పారు. మండలంలోని సోమిదేవిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఒద్దులవాగుపల్లి, కాల్వపల్లి గ్రామాల్లో కూడా నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. కల్యాణ్ రెడ్డి, ఎంవి. సాయి, ఎం. రజనీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆర్. రమణ పాల్గొన్నారు.

విజ్ఞానంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

రాచర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : విజ్ఞానం దాని విధానంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సతీష్ చెప్పారు. ఎలక్ట్రానిక్ ఒకేషనల్ కోర్సులో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులతో మండలంలోని అనుములపల్లి సబ్ స్టేషన్‌లో విద్యార్థులకు విజ్ఞానం వినోదంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒకేషనల్ కోర్సుల ద్వారా విజ్ఞానాన్ని పెంచుకొని అందులో కూడా తమ ప్రతిభ కనబరచాలని చెప్పారు. అన్ని రంగాలలో రాణిస్తేనే జీవితంలో ఏదైనా సాధించగలరని, దానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు రఘురామయ్య, రాజన్న, రాము, పాండు, మహేష్, శిరీష, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ

అవీఇవీ



విద్యా సామగ్రి అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు సుధాకర్

తర్లుపాడు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ హైదరాబాద్ సహకారంతో కొనుగోలు చేసిన విద్యాకిట్లను ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిగ్ హెల్ప్ సంస్థ అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిగ్ హెల్ప్ సంస్థ 2010 నుంచి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకారం అందించటం అభినందనీయమన్నారు. టీచర్ గోసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులకు దూరం పాటించండి

మత్తుమందు, గంజాయి విక్రయించే వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి : ఎస్సై చౌడయ్య



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై చౌడయ్య

ఎర్రగొండపాలెం, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పబ్లిక్ ప్రదేశాల్లో బస్సుల కోసం ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తులు మీ దగ్గర వాహనం ఆపి లిఫ్ట్ ఇస్తామంటే నిరాకరించాలని ఎస్ఐ చౌడయ్య చెప్పారు. ఎర్రగొండపాలెం ప్రధాన సెంటరులో మంగళవారం పాఠశాల విద్యార్థులకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తుమందు, గంజాయి విక్రయించే వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. అపరిచిత వ్యక్తులు చాక్లెట్, స్వీట్లు ఇచ్చిన తీసుకోవద్దని విద్యార్థులకు తెలిపారు. కొత్త వ్యక్తులు ఫోన్ చేసినా విద్యార్థులు మాట్లాడవద్దని, తల్లిదండ్రులకు విషయం తెలపాలని చెప్పారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్ద దోర్నాల, జూలై 29(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేశ్ చెప్పారు. స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేశ్ మాట్లాడుతూ సెల్ ఫోన్ అత్యవసరమైతే తప్ప వినియోగించరాదని, చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : శ్రావణమాసం సందర్భంగా మంగళవారం మార్కాపురం పట్టణంలో అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అల్లూరి పోలేరమ్మ ఆలయంలో నాగపంచమి సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు అభిషేకాలు, విశేష పూజలు చేశారు. పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ, వరుణ్ తేజ శర్మలు జగదాంబ మాతకు విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పూజలు చేస్తున్న మహిళలు

స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో గరుడ పంచమి వైభవంగా నిర్వహించారు. శ్రీమహావిష్ణువు వాహనమైన గరుడ ఆళ్వార్‌కు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ, పూజలు చేశారు. మహిళా భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఈవో జి.శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు పర్యవేక్షించారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందాలి

పెద్దదోర్నాల, జూలై 29(ఆంధ్రజ్యోతి) : తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందేవిధంగా యాజమాన్య పద్ధతులు పాటించాలని డీఆర్‌సీ ఏడీఏ రామ్మోహన్‌రావు చెప్పారు. మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ పత్తిలో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని, ప్రకృతిలో లభించే వేప పిండి, కషాయం సొంతగా తయారు చేసుకుని వినియోగిస్తే చీడపీడలు నివారణ జరుగుతుందని తెలిపారు. కంది పంటలో విత్తనశుద్ధి, సస్య రక్షణ చర్యలు, మొక్కజొన్న సాగులో మెళకువలు తెలియజేశారు. అనంతరం పంటలపై అవగాహన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రమణ, మండల వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్ పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది

గిద్దలూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొత్తకోట, కొమ్మునూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యానవన శాఖాధికారిణి శ్వేత మాట్లాడుతూ మిరప రైతులు గట్ల మీద కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేసుకోకుంటే వైరస్‌లకు స్థావరాలుగా మారుతాయన్నారు. పొలం చుట్టూ 2, 3 వరుసలలో జొన్న లేదా మొక్కజొన్న రక్షణ పంటగా వేసుకోవాలని చెప్పారు. తెల్లదోమ నివారణకు ఎకరానికి 20 జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రతి రైతు పంట బీమా చేయించుకోవాలి

మార్కాపురం రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని ఏవో బుజ్జిబాయి కోరారు. మండలంలోని నికరంపల్లి, పెద్దనాగులవరం గ్రామాలలో మంగళవారం రైతులతో కలిసి పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు ప్రభు, రాజశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

ఎర్రగొండపాలెం రూరల్, జులై 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్రపుశాల, తమ్మడపల్లిలోని గ్రామ వార్డు సచివాలయంలో ఏవో నీరజ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన శ్యాంపిల్ కంది విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమాలలోఏఈవో ధినిశ్వేర నాయక్, గిరిబాబు, హనుమా నాయక్ పాల్గొన్నారు.

అంతర్ పంటలతో అధిక ఆదాయం

పెద్దారవీడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): అంతర్ పంటల సాగుతో రైతులకు ఆదాయం చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి ఎస్. లక్ష్మీనారాయణ చెప్పారు. మండలంలోని ప్రగళ్లపాడు, సిద్దినాయునిపల్లె గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.వీఏఏలు లాల రవి, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వరి విత్తనాలు

త్రిపురాంతకం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు అందజేస్తున్నామని వ్యవసాయాధికారి బి.సంగమేశ్వరరెడ్డి చెప్పారు. మండలంలోని జి.ఉమ్మడివరం, ముడివేముల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు దేవినేని చలమయ్య, వీఏఏ బాదుల్లా పాల్గొన్నారు.

పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం కురిచేడు, దర్శి మండలాలకు చెందిన ఎస్సీ రైతులకు పంటల సాగుపై శిక్షణ తరగతులు నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట భూముల్లో ఎల్లార్జీ-52 రకం కంది సాగు చేసుకోవాలని సూచించారు. 50 మంది రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టి .వెంకటేశ్వరరెడ్డి, టి.మానస, తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు సింగపూర్ అంగీకారం శుభపరిణామం

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు నెలకొల్పేందుకు సింగపూర్ ప్రభుత్వం అంగీకరించటం శుభపరిణామమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటన సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. పోర్టు ఏర్పాటు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ అంగీకరించిందన్నారు. మరెన్నో ప్రైవేట్ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆమోదం తెలపటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కైపు వెంకటకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం దర్శిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలిచిపోయిన అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్ పునర్నిర్మాణానికి నిధులు విడుదల చేయాలన్నారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మన్నం ప్రసన్నకుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు కొడవటిగంటి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇరిగినేని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

ముండ్లమూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఈక్రాప్ చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు అన్నారు. అలాగే, పంటల బీమా చేయించుకోవాలన్నారు. మంగళవారం మండలంలోని ఈదర, భీమవరం గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరికి ఎకరాకు రూ.860, కందికి రూ.430, సజ్జకు రూ. 150, మిర్చికి రూ.4500, మినుముకు రూ.205, నువ్వులు రూ.180, పత్తికి రూ.2100 ప్రీమియంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో వీఏఏ అనీల్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: రైతులు సాగుచేస్తున్న పంటలకు ఈక్రాప్ నమోదు చేసుకోవాలని ఏవో టి.అబ్రహం లింకన్ తెలిపారు. మంగళవారం మండలంలోని తూర్పుకట్టకిందపల్లి, ఇనిమెర్ల గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

అపరిచితులపట్ల జాగ్రత్తగా ఉండాలి

పామూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్ అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలికలతో ఇతరులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకుగాని, ఉపాధ్యాయులకుగాని తెలపాలన్నారు. 1098,100,112 టోల్ ఫ్రీ నెంబర్లకు కూడా ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత

కనిగిరి, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, గుడిపాటి ఖాదర్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

నోటుపుస్తకాల పంపిణీ

పామూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): స్థానిక విరాట్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మెంటా నరసింహారావు సమకూర్చిన నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, ప్యాడ్స్‌ను మంగళవారం టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్‌బాబు, జి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

దర్శిలో జోరుగా జీరో వ్యాపారం

- » బిల్లులు లేకుండా పలురకాల వస్తువుల విక్రయాలు
- » చోద్యం చూస్తున్న అధికారులు

దర్శి, జూలై 29(ఆంధజ్యోతి): దర్శి ప్రాంతంలో జీరో వ్యాపారం జోరుగా సాగుతోంది. అనేకరకాల వస్తువులను బిల్లులు లేకుండా తెచ్చి విక్రయిస్తూ కొంతమంది అక్రమార్కులు భారీగా లబ్ధిపొంతుదున్నారు. కొనుగోలు చేసిన వారికి కూడా బిల్లులు ఇవ్వటం లేదు. అధికారికంగా బిల్లు ఇస్తే పది శాతం అదనంగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సేల్ ట్యాక్స్, ఇన్‌కమ్ ట్యాక్స్‌ల అధికారులు కోట్లాది రూపాయల జీరో వ్యాపారం జరుగుతున్నా పట్టించుకోవటం లేదు. కొంతమంది వ్యాపారులు ముంబై, చెన్నై, విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి బంగారం వస్తువులు బిల్లులు లేకుండా తెచ్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బంగారం కొనుగోలు చేసిన వారికి కూడా వ్యాపారులు బిల్లులు ఇవ్వటం లేదు. బిల్లులు అడిగితే జీఎస్టీ పడుతుందని అదనంగా చెల్లించాలని మాయ చేస్తున్నారు.

అలాగే, మొబైల్స్, ల్యాప్‌ట్యాప్‌లు, కంప్యూటర్లు తదితర వస్తువులు బిల్లులు లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి విక్రయిస్తున్నారు. వంటనూనె కల్తీ వ్యాపారం జోరుగా సాగుతోంది. నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల నుంచి కల్తీనూనె తెచ్చి విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు తక్కువ ధరలకు ఈ నూనెలను కొనుగోలు చేసి లబ్ధిపొందుతున్నారు. అదేవిధంగా పాలపొడి, పలురకాల తినుబండారు వస్తువులు హైదరాబాద్ నుంచి దిగుమతి అవుతున్నాయి. కల్తీపాల తయారీకి టన్నులకొద్దీ పాలపొడి వాడుతున్నారు. కొంతమంది అక్రమార్కులు రకరకాలుగా అక్రమ వ్యాపారాలను ఎంచుకొని అనతికాలంలోనే కోట్లకు పడగలెత్తుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు ముడుపులు తీసుకుంటూ అక్రమ వ్యాపారులకు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైన ఫిర్యాదులు చేస్తే తప్పా అధికారులు తనిఖీలకు రావటం లేదు. కొద్దిరోజుల క్రితం ఒక మొబైల్ షాపును సేల్‌ట్యాక్స్ అధికారులు తనిఖీ చేశారు. ఆ వ్యాపారి బిల్లులు లేకుండా ఇతర ప్రాంతాలనుంచి మొబైల్స్, ఇతర వస్తువులు తెచ్చి విక్రయిస్తున్నారని ఫిర్యాదులు అందటంతో అధికారులు వచ్చినట్లు సమాచారం. సేల్‌ట్యాక్స్ అధికారులు పరిశీలించి కొన్ని కీలకమైన రికార్డులను తమవెంట తీసుకెళ్లినట్లు తెలిసింది. అధికారులు అందులో వాస్తవాలను నిగ్గు తీస్తారో, లేదో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దర్శిలో జరుగుతున్న జీరో వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోతే సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలి

- » ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి



జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పుస్తకాలను పరిశీలిస్తున్న ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి

కురిచేడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలని గుంటూరు ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులను ప్రశ్నించి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కురిచేడులోని బాలికల ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల్లో ఎక్కువమంది సెలవుల్లో ఉండటంతో విద్యార్థులందరిని వరండాలో కూర్చోబెట్టి ఇద్దరు ఉపాధ్యాయులు చదివిస్తున్నారు. అంతమందికి సెలవు ఎలా ఇచ్చారని ఆర్జేడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న మోడల్ ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేశారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.

వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. వారిని పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగారు. నోటు పుస్తకాలు పరిశీలించారు. కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలనూ తనిఖీ చేశారు. విద్యార్థులకు పరీక్షలు పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన ప్యానల్ బోర్డులు వినియోగించకపోవడాన్ని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేసి విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పాలన్నారు. మండల విద్యాశాఖాధికారులు ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి రిపోర్టు ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఎంఈవోలు వస్రాం నాయక్, సుబ్బారావు ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- » ఎంపీపీ అత్యాల జఫన్య



మాట్లాడుతున్న ఎంపీపీ జఫన్య

పీసీపల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఎంపీపీ ఎంపీపీ అత్యాల జఫన్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. ఫ్లోరిన్ నీరు సేవించి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలను గుర్తించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయించారన్నారు. ఈక్రమంలో వెలిగొండ ప్రాజెక్టు ద్వారా తాగునీటి సరఫరాకు ప్రభుత్వం రూ.1290 కోట్లు నిధులు మంజూరు చేసిందని చెప్పారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్ మాట్లాడుతూ మొదటి ఫేస్‌లో పీసీపల్లి, కనిగిరి మండలాల్లో పనులు మొదలు పెడతామన్నారు. రెండు సంవత్సరాలలో ఫ్లోరిన్ రహిత తాగునీటిని అందిస్తామని చెప్పారు. వ్యవసాయ అధికారి ఎస్.రంగాక్రిష్ణ మాట్లాడుతూ రైతులందరూ పంటల బీమా చేయించుకునేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు.

వైద్యాధికారిణి డాక్టర్ మంజుల మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో, నివాస ప్రాంతాల్లో మురికి గుంటలు లేకుండా, నీరు నిల్వ లేకుండా సంబంధిత శాఖ అధికారులు పారిశుధ్య పనులు చేయించాలన్నారు. సమావేశానికి ఇరిగేషన్, ఆర్టీసీ, ఎక్సైజ్, సాంఘిక సంక్షేమశాఖ, విద్యుత్, రోడ్లు,భవనాల శాఖల అధికారులు హాజరుకాలేదు. సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో హనుమంతరావు తెలిపారు.

సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

వివాదాలకు తావులేకుండా భూసర్వే

- » ఎంపీడీవో ప్రభాకరశర్మ



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభాకరశర్మ

కనిగిరి, జూలై 29(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ భూములు, నివాస గృహాలు వంటి భూములను స్వామిత్వ కార్యక్రమం ద్వారా పట్టణ, గ్రామ పరిధిలోని ఖచ్చితమైన భూసర్వే నిర్వహించే ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎంపీడీవో ప్రభాకరశర్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ అధికారులు, సిబ్బందికి రెండు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మొదటి రోజు శిక్షణలో ఎంపీడీవో మాట్లాడుతూ ఖచ్చితమైన భూ రికార్డుల కోసం డ్రోన్ టెక్నాలజీ ద్వారా సర్వే చేసి సంబంధిత భూయజమానికి హక్కులను కల్పిస్తూ ఆస్తి యాజమాన్య డేటాను అందజేస్తామన్నారు. తద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఉండటంతో పాటు ఆస్తి పన్ను మదింపునకు సులభతరం అవుతుందన్నారు. ప్రతి గ్రామ పరిధిలోని సచివాలయ సిబ్బంది, అధికారులు తప్పనిసరిగా స్వామిత్వ కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి, టీవోటీ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, డిజిట్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పూరిమెట్లలో పశువుల నీటి తొట్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

ముండ్లమూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పేదలందరూ సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేంద్ర బృందం సభ్యులు ప్రభాస్ శర్మ, నందలాల్ గుల్జార్ అన్నారు. మండలంలోని పూరిమెట్ల, భీమవరం గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం, డ్వాక్రా, హౌసింగ్, పంచాయతీ రాజ్ ద్వారా చేపట్టిన పనులను మంగళవారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా డ్వాక్రా ద్వారా రుణాలు తీసుకున్న లబ్ధిదారులు ఆర్థికంగా ఏవిధంగా అభివృద్ధి చెందారనేది అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి వ్యాపార అభివృద్ధి చెందాలని కోరారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా చేపట్టిన నీటి తొట్లుతో పాటు పారం పాండ్స్, కుంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పథకాలన్నీ పేదలకు చేరేవిధంగా సంబంధిత శాఖ అధికారులు పని చేయాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు మాత్రమే చేసి వారి అభివృద్ధికి సహకరించాలన్నారు.

అనంతరం రెండు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శ్రీదేవి, ఏపీడీలు లక్ష్మీరెడ్డి, బసవ సుబ్బరావు, ఏపీవో టి.వెంకటరావు, పంచాయతీ రాజ్ ఏఈ ఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఈసీ శివరామకృష్ణ, సీసీ రత్నకుమారి, సర్పంచ్ ఒగులూరి రామాంజీ, అబ్బూరు గోవిందయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌ల ద్వారా సర్వే

- » ఎంపీడీవో హనుమంతరావు



మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమంతరావు

తాళ్లూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం స్వామిత్వ యోజన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తిపరమైన వివాదాలు, చట్టపరమైన కేసులు తగ్గించటం జరుగుతుందని ఎంపీడీవో దారా హనుమంతరావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం హాలులో పీఎం స్వామిత్వ యోజనపై తాళ్లూరు, మాధవరం, నాగంబొట్లపాలెం, మన్నేపల్లి, వెలుగువారిపాలెం గ్రామ పంచాయతీలకు చెందిన సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈపథకం కింద మొదటి విడతగా ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే ఆఫ్ ఇండియా డ్రోన్‌ల సహాయంతో గ్రామాల్లోని ఆస్తి వివరాలను నమోదు చేసి పక్కా పత్రాలు అందజేస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నివాస భాగాన్ని డ్రోన్‌ల ద్వారా సర్వే చేస్తారన్నారు. భూముల వాస్తవికతను నిర్ధారించటం వల్ల ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావటం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రణాళికల కోసం ఖచ్చితమైన భూరికార్డులను సిద్ధం చేస్తారన్నారు. రెవెన్యూ, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసికట్టుగా సమన్వయంతో విధులు నిర్వహించి సర్వేలో తప్పులు దొర్ల కుండా, ఆస్తి సమస్యలు ఉత్పన్నంకాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు ఎస్.సత్యం, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెగా పీటీఎం గిన్నిస్ రికార్డుపై హర్షం

దొనకొండ, జూలై 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అతిపెద్ద పేరెంట్, టీచర్ మీటింగ్(మెగా పీటీఎం) నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డు నెలకొల్పటం పట్ల తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మార్కాపురం, కనిగిరి డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెహమాన్, మండ్లా శ్రీనివాసులు మంగ ళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

పీటీఎం సమావేశాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరయ్యేలా చేసి ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న చైర్మన్ పిచ్చయ్య, పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాల సీజన్‌లో ప్రజలు వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. అన్నీ వార్డుల్లో బ్లీచింగ్ నిరంతరం చల్లాలని స్పష్టం చేశారు. ఉడా నుంచి డ్రైనేజీ అభివృద్ధికి రూ.150 కోట్లు నిధులు మంజూరు కావటం ఆనందదాయకమన్నారు. ఆ నిధులతో అన్నీ ప్రాంతాల్లో మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టి మౌలిక వసతులు పెంపొందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు, వైస్‌చైర్మన్లు జి.స్టీవెన్, తలారి కోటయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలోని లంకోజనపల్లి రోడ్డులో నివసిస్తున్న మాడపాకుల ఐశ్వర్య(20) సోమవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు భర్త వేధింపులే కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బొట్లపాలెం గ్రామానికి చెందిన ఐశ్వర్యకు 2023 సంవత్సరంలో దర్శి పట్టణానికి చెందిన రావులపల్లి వంశీతో వివాహమైంది. కొంతకాలం అన్యోన్యంగా ఉన్నారు. ఆతర్వాత పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని భర్త వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. బొట్లపాలెంలో పుట్టింటి వారు ఇచ్చిన స్థలాన్ని అమ్మి డబ్బులు తేవాలని నిత్యం వేధిస్తున్నాడు. దీంతో ఆమె మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆసమయంలో భర్త వంశీ టైలరింగ్ పనికోసం బయటకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఎం.మురళి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పామూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని బూత్ నెంబర్ 267లో జరిగిన సుపరిపాలనలో తొలిఏడాది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయపార్టీలకు అతీతంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

అనంతరం ఇంటింటికి తిరుగు తూ ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ హజీగౌస్, షేక్ ఖాజారహంతుల్లా, సలాం ఖాజామోహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మోపాడులో గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఎం.గిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు

దొనకొండ, జూలై 29(ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తాము నిత్యం అండగా ఉంటామని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం దొనకొండలో వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను పార్టీలకు అతీతంగా అన్నీవర్గాలకు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీపీ ఉషామురళి, తమ్మనేని సుబ్బారెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలి

పామూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ కమిటీ ద్వారా మంజూరు చేసిన పట్టాలను, రెవెన్యూ రికార్డులను పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన బాధితులు మంగళవారం తహసీల్దార్ ఆర్.వాసుదేవరావును కోరారు. మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు గ్రామ సర్వేనెంబర్ 110లో తిరివీధి విజయలక్ష్మి, దారపనేని తిరుపతమ్మలకు 1987లో కనిగిరి నియోజకవర్గ అసైన్డ్‌మెంట్ కమిటీ ఆమోదించడంతో ఐదు ఎకరాలు చొప్పున మంజూరుచేశారు. అయితే, కొంతమంది తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని చేయాలని కోరారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

నిరుపేదలకు భూములు పంపిణీచేయాలి

పామూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): భూమిలేని నిరుపేదలందరికి వ్యవసాయభూములు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు జాలా అంజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు బి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అంజయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలోని ప్రతి కుటుంబానికి రెండెకరాల వ్యవసాయ భూమి, ఇంటి స్థలాలు పంపిణీ చేయాలన్నారు. అలాగే, సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు తక్కువ ధరలకు కారుచౌకగా విక్రయిస్తుందని ఆరోపించారు. మోదీ అడుగు జాడల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తుందన్నారు.

ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య, కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కె.మాల్యాద్రి, వై.వీరనారాయణ, కె.శంకర్, ఖాదరున్నాసాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగపంచమి

కురిచేడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేకనకొండ గ్రామంలోగల పురాతనమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఉన్న 108 జంట నాగు విగ్రహాలకు మంగళవారం నాగపంచమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. జంట నాగుల విగ్రహాలకు అభిషేకం చేశారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం చేసి నూతన వస్త్రాలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగేశ్వరరావు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థినులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

కనిగిరి, జూలై 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు లక్ష్యసాధనకు కృషి చేయాలని వైష్ణవి కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక వైష్ణవి మహిళా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులకు ఉత్తమ భవిష్యత్తును అందించేందుకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు హనోక్ కుమార్, నారాయణ, వెంకటయ్య, హరినారాయణ, భాగ్యలక్ష్మి, అంజని పాల్గొన్నారు.





పులిచింతల డ్యాం నుంచి నీటి విడుదల



సాగర్ నుంచి సాగరానికి..

- 26 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల
- క్రస్ట్ గేట్ల నుంచి పరవళ్లు తొక్కుతోన్న కృష్ణమ్మ
- ఇన్‌ఫ్లో 2,28,900.. ఔట్‌ఫ్లో 2,47,447 క్యూసెక్కులు
- 18 ఏళ్ల తర్వాత జూలైలో గేట్లు ఎత్తి నీటి విడుదల

నరసరావుపేట, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పోటెత్తుతోన్న వరదతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నాగార్జునసాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా 587.40 అడుగులకు చేరి నిండు కుండలా మారింది. పైగా జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. డ్యాంలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరడంతో మంగళవారం సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తారు. దీంతో సాగరం దిశగా కృష్ణమ్మ పరుగులు పెడుతోంది. తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మణ్ మంగళవారం ఉదయం 10 గంటలకు జలాశయం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. సాయంత్రానికి మొత్తం 26 గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలకు 305.74 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. జలశయానికి 2,28,900 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. సాగర్ 26 గేట్లు ఎత్తి దిగువకు 2.10 లక్షల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,014 క్యూసెక్కులు, కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదలతో మొత్తంగా 2,47,447 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. భారీగా నీటిని విడుదల చేయడంతో జలాశయం దిగువ ప్రాంతవాసులను అధికారులు అప్రమత్తం చేశారు. నదీ తీరం వైపు వెళ్లకుండా పోలీసు, రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకున్నారు. 18 ఏళ్ల తర్వాత జూలై నెలలో గేట్లు ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేయడం ఇదే తొలిసారి.

పులిచింతలకు కృష్ణమ్మ పరవళ్లు

కేఎల్‌రావు పులిచింతల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ల తొక్కుతోంది. సాగర్ నుంచి 2.47 లక్షల క్యూసెక్కుల వరద పులిచింతలకు చేరనుంది. ఇక్కడ నుంచి ప్రకాశం బ్యారేజ్‌కు 18,000 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పులిచింతల పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా 162.6 అడుగులకు నీటి మట్టం చేరింది. 45.77 టీఎంసీలకు 28.64 టీఎంసీల నీటి నిల్వ ఉంది. రెండు రోజుల్లో పులిచింతల ప్రాజెక్టు కూడా నిండుతుందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

పాఠశాలల్లో మౌలిక వసతులే లక్ష్యం

సైకిళ్ల పంపిణీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

మేదరమెట్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తిమ్మనపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోటీతత్వంతో కూడిన నాణ్యమైన విద్య, మంచి వాతావరణం అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు, గ్రామపెద్దలు అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూడాలన్నారు. జడ్పీ పాఠశాలకు నూతన భవనంతో పాటు, అసంపూర్తిగా ఉన్న ప్రహరి, పాఠశాల వరకు తారురోడ్డు నిర్మిస్తామన్నారు. 131 మంది విద్యార్థులకు కేసీ పుల్లయ్య ఫౌండేషన్, అసిస్ట్ సంస్థ ద్వారా సైకిళ్లు అందిస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం అండర్ పాస్‌ను వెంటనే బాగు చేయించాలని హైవే అధికారులను మంత్రి ఆదేశించారు. సంస్థ సీఈవో డాక్టర్ చల్లా సుధ మాట్లాడుతూ మూడు రాష్ట్రాలలో కేసీ పుల్లయ్య ఫౌండేషన్ ద్వారా 2.5 లక్షల మందికి సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, తహసీల్దారు జీవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ సాధినేని లక్ష్మి, టీడీపీ నాయకులు సాధినేని మస్తాన్‌రావు, శ్రీనివాసరావు, అవినాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి, ఫౌండేషన్ సీఈవో డాక్టర్ సుధా, తదితరులు

ముంపు గ్రామాలకు రూ.13 కోట్లు

గుండ్లకమ్మ రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో దేవాలయాలు, మసీదులు, పాఠశాల, అంగన్‌వాడీ భవనాలు, రోడ్లకు రూ.13.29 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాల సమస్యలపై తిమ్మనపాలెంలో ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయరాణితో మంత్రి మాట్లాడారు. మణికేశ్వరం, యర్రబాలెం, కోటికలపూడి, కుంకుపాడు, ధేనువకొండ, బొడ్డువానిపాలెం గ్రామాల్లో పునరావాసానికి రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రిజర్వాయర్ గేట్లు నిర్మాణం చేపట్టి నీటిని నిల్వచేసి, ఆ యకట్టుకు సాగు నీరు అందించామన్నారు.

పకడ్బందీగా.. బంగారు జాబితా

నిరుపేదలకు అన్ని విధాలుగా చేయూత నందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చడమే లక్ష్యం గా ప్రభుత్వం పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకుల సంఖ్యలో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమంగా నిలవడం గమనార్హం. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 పథకాన్ని మరింత పారదర్శకంగా చేపట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. దీంతో బంగారు కుటుంబాల ఎంపిక కోసం ఐదు అంశాలతో కూడిన మార్గ దర్శకాలను ప్రభుత్వం సిద్ధం చేయడంతో పాటు వివరాల నమోదుకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇచ్చిన నమూనా ప్రకారం బంగారు కుటుంబాల ఎంపిక కార్యక్రమాన్ని ముమ్మరంగా చేస్తోంది. ఇప్పటికే 70 శాతం గ్రామాలలో సర్వే పూర్తయిందని, ఆగస్టు మొదటి వారంలోగా బంగారు కుటుంబాల సంఖ్యపై పూర్తి స్థాయిలో స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు.

మరోసారి పీ4 సర్వే

- అర్హులకే లబ్ధి చేకూరేలా చర్యలు
- ప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు
- ఐదు అంశాలు ప్రామాణికంగా ఎంపిక
- ఆగస్టు మొదటి వారానికి జాబితా సిద్ధం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

గతంలో చేసిన సర్వే ప్రకారం జిల్లా వ్యాప్తంగా 62,388 కుటుంబాలను పీ4కు అర్హులుగా ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడానికి 4,368 మంది మార్గదర్శకులు ముందుకొచ్చినట్లు అధికారులు ప్రకటించారు. బంగారు కుటుంబాల ఎంపికను ఐదు ప్రామాణికాల ఆధారంగా ఎంపిక చేయాలన్నది ప్రభుత్వం తాజా నిర్ణయం. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను పరిధిలోకి రాకపోవడం, శుభ్రమైన నీరు లేకపోవడం, బ్యాంకు ఖాతా, ఎల్‌పీజీ కనెక్షన్, విద్యుత్ సరఫరా లేకపోవడం వంటి ద్వారా ఇంటింటి సర్వే చేస్తున్నారు. ప్రభుత్వం పేర్కొన్న ఆ ఐదింటిలో మూడింటికి దూరంగా ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబాల జాబితాలోకి తీసుకొచ్చి మార్గదర్శకులకు దత్తత ఇవ్వాలన్నది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతోంది. ఈ వివరాలను సచివాలయ సిబ్బంది ప్రత్యేక యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు కూడా. తొలుత ప్రకటించిన బంగారు కుటుంబాల సంఖ్యలో కనీసం 4,000 వరకు తాజా సర్వే ప్రకారం తగ్గుదల నమోదు కావొచ్చని తెలుస్తోంది

మార్గదర్శకుల ఎంపికలోనూ..

బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకుల సంఖ్య జిల్లాలో భారీగానే ఉంది. 4,368 మార్గదర్శకులతో (మిగతా 6వ పేజీలో)



బాపట్ల రూరల్‌లోని బంగారు కుటుంబాల స్థితిగతులు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటమురళి (పాత చిత్రం)



మూల్యాంకన వేతనం.. మరిచారు

పది పరీక్షల మూల్యాంకన వేతనాల చెల్లింపులను విద్యా శాఖ మరిచింది. మూల్యాంకనం జరిగి నాలుగు నెలలైనా ఇంతవరకు చెల్లింపులు జరగలేదు. సుదూర ప్రాంతాల నుంచి సొంత ఖర్చులు పెట్టుకుని వచ్చిన ఉపాధ్యాయులు మూల్యాంకన వేత నాల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడికి సగటున రూ.4 వేల వరకు, సహాయకులకు రూ.2 వేలు చొప్పున చెల్లించాల్సి ఉంది.

- నాలుగు నెలలైనా విడుదలలో జాప్యం
- ఉపాధ్యాయుల వినతులను పట్టించుకోని విద్యాశాఖ
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ.2 కోట్లకు పైగా బకాయిలు
- గతేడాది పది సప్లిమెంటరీ, దూర విద్య పరీక్షల చెల్లింపుల్లోనూ నిర్లక్ష్యం

గుంటూరు(విద్య), జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా సుమారు 5 వేల మంది ఉపాధ్యాయులకు దాదాపు రూ2 కోట్లకుపైగా మూల్యాంకన నిధులు విడుదల కావాల్సి ఉందని సమాచారం. వేతన చెల్లింపుల కోసం ఉన్నత, జిల్లా స్థాయిలో అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా వారు పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల నుంచి వసూలు చేసినా..

మూల్యాంకన చెల్లింపులకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం లేదు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫీజులు చెల్లిస్తారు. ఇలా వసూలు చేసిన నగదును ప్రశ్నాపత్రాల ముద్రణ, కేంద్రాల నిర్వహణ, ప్రశ్నాపత్రాల రవాణా, ఇన్విజిలేటర్ల భత్యం, మూల్యాంకన వేతన చెల్లింపుల కోసం వినియోగించాలి. అంటే పరీక్షలకు సంబంధించిన ప్రక్రియలో ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదు. విద్యార్థుల నుంచి పరీక్షల ఫీజులను వసూలు చేస్తూ.. వారు జాప్యం చేస్తే ఫైన్లు వేస్తున్న ప్రభుత్వం చెల్లింపుల్లో జాప్యం ఎందుకు చేస్తున్నదో అర్థం కావడం లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వాపోతున్నారు

ఏటా ఇదే తంతు..

పదో తరగతి మూల్యాంకన చెల్లింపులు విషయంలో ఏటా జాప్యం జరుగుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గతేడాది పది సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకన చెల్లింపులు కూడా ఇంతవరకు పూర్తికాలేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఏడాది జరిగిన పది మూల్యాంకనానికి సబ్జెక్టుల వారీగా దాదాపు 5 వేల మంది ఉపాధ్యాయులు, వివిధ కేటగిరీలకు సంబంధించి మరో 400 మంది హాజరయ్యారు. దాదాపు పది రోజులపాటు వారు మూల్యాంకన విధుల్లో పాల్గొన్నారు. విధుల్లో పాల్గొనేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి డీఏ కూడా చెల్లించాలి. ఇదిలా ఉంటే దూరవిద్య పరీక్షలకు సంబంధించిన మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు కూడా ఇంతవరకు చెల్లింపులు జరగలేదు. మూల్యాంకన కేంద్రాల్లో టెంట్లు, రవాణా, ఇతర ఖర్చుల కోసం కొంత మంది ఉపాధ్యాయులు సొంతంగా ఖర్చు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మూల్యాంకన నిధులు విడుదల చేయాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యం

- పొగాకు కొనుగోళ్ల పరిశీలనలో డీఎం కరుణశ్రీ

పర్చూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లలో సన్న చిన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తామని, ఒక్కో రైతు నుంచి 20 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేస్తామని మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ తెలిపారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారులతో కలసి డీఎం పరిశీలించి మాట్లాడారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామన్నారు. గోడౌన్ల కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రవీణ, ఏవో భాస్కర్‌రావు పాల్గొన్నారు.

ట్రిప్పింగ్ పునరుద్ధరణకు.. గంట సమయం ఎందుకు..?

- ప్రజల ఫిర్యాదులనూ పట్టించుకోవడం లేదు
- లో వోల్టేజీ సమస్య ఎందుకు వస్తోంది
- సిబ్బంది అందుబాటులో ఉండడం లేదు
- జిల్లా సమీక్ష సమావేశంలో చీఫ్ సెక్రటరీ

బాపట్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నియోజకవర్గంలో విద్యుత్‌సరఫరాకు తరుచు అంతరాయం ఏర్పడుతోంది. 33 కేవీ సబ్‌స్టేషన్ ట్రిప్పింగ్ పునరుద్ధరణకు 53.27 నిమిషాల సమయం ఎందుకు పడుతోంది. అని సీఎస్ (చీఫ్ సెక్రటరీ) విజయానంద్ మంగళవారం బాపట్లలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా విద్యుత్ అధికారుల సమీక్ష సమావేశంలో ప్రశ్నించారు. నెలరోజుల్లో సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందన, ప్రజాభిప్రాయ సేకరణలో 5ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నట్లు గుర్తించామన్నారు. ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోరా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఇంకొల్లు, నిజాంపట్నం, బాపట్లలో లోవోల్టేజీ సమస్య ఎందుకు వస్తుందని అధికారులను ప్రశ్నించారు. వీటిపై ప్రజలు నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సిబ్బంది అందుబాటులో ఉండటంలేదనే ఫిర్యాదులు మరోసారి పునరావృతం కాకుండా చూడాలన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. లోవోల్టేజి, హైవోల్టేజి,ట్రిప్పింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

బాపట్లజిల్లాలో 62పనులు మంజూరు కాగా, 59 పనులకు సర్వే పూర్తయ్యిందన్నారు. ఇప్పటికే 16పనులు పూర్తి కాగా 20 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నేటికి 15పనులు ప్రారంభించకపోవటం ఏమిటని గుత్తేదారులను నిలదీశారు. 33 కేవీ సబ్‌స్టేషన్‌లలో ఓవర్‌లోడ్ అవుతున్న 12ఫీడర్ విస్తరణ పనులలో 9పూర్తి కాగా మూడు మొదలు కాకపోవటం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులుచేయటంలో గుత్తేదారులు జాప్యం చేయటం ఏమిటని నిలదీశారు. కాలం చెల్లిపోయిన విద్యుత్ స్తంభాలు తొలిగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. తీరప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు దెబ్బతింటున్నాయని అధికారులు చీఫ్‌సెక్రటరి దృష్టికి తెచ్చారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. అన్నిరకాల పరిశ్రమలు నుంచి 100కోట్ల రూపాయల బకాయిలు రావాల్సి ఉండగా గృహాల నుంచి ఇంకా 102కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణానికి ఎలాంటి హానీ లేని సౌరవిద్యుత్ వినియోగంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు.. పీఎం కుసుమ్ పథకం కింద బాపట్లజిల్లాలో 8,844 మంది రైతులకు సౌరవిద్యుత్ పంపుసెట్‌లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. ఈసమావేశంలో కలెక్టర్ జె.వెంకటమురళి, ఏపిసిడిసిఎల్ సీఎండి పి.పుల్లారెడ్డి, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, విద్యుత్‌శాఖ డైరెక్టర్‌లు,జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఫీడర్‌లు, బ్రేకర్‌లను పరిశీలించి సూచనలు చేస్తున్న చీఫ్ సెక్రటరి కె.విజయానంద్, కలెక్టర్

అన్నక్యాంటీన్ తనిఖీ

సూర్యలంకరోడ్డులోని అన్నక్యాంటీన్‌ను సీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహారపదార్థాలు పరిశీలించి భోజనం చేస్తున్న వారితో మాట్లాడి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.

మూసుకుపోయిన రహదారి... ప్రయాణం ఎలా మరి..?


- రహదారిపైకి చొచ్చుకు వచ్చిన ముళ్ల చెట్లు
- రెండు వరుసలు మార్గం ఉన్న ఒక్క వాహనానికే దారి
- ప్రమాదభరితంగా కరకట్ట రహదారి



కరకట్టపైకి చొచ్చుకు వచ్చిన ముళ్ల చెట్లు

కొల్లూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రహదారిపైకి ముళ్ల చెట్లు చొచ్చుకు రావడంతో కరకట్ట మార్గం ప్రమాదభరితంగా మారింది. రెండు వాహనాలు తప్పుకునే విధంగా మార్గం ఉన్నప్పటికీ ముళ్ల చెట్లు రహదారిని సగం ఆక్రమించడంతో ఒక వాహనం వెళ్లేందుకు మాత్రమే వీలుగా ఉంది. దీని వల్ల ఎదురెదురు వాహనాలు వస్తే తప్పుకునే పరిస్థితి లేకపోవడంతో ముళ్ల చెట్లల్లోకి దూసుకు వెళ్లి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొల్లూరు లాకుల వద్ద నుంచి దోనేపూడి వరకు ఉన్న కరకట్ట రహదారిపై ముళ్ల చెట్లు ఏపుగా పెరిగి రోడ్డుపైకి ఇరువైపులా విస్తరించాయి. రహదారి నిర్వహణ చేయాల్సిన ఆర్‌అండ్‌బీ, ఆర్‌సీ అధికారులు రోడ్ల మధ్య వరకు పెరిగిపోయిన పిచ్చి చెట్ల తొలగింపుపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిత్యం కరకట్టను పర్యవేక్షించాల్సిన ఆర్‌సీ అధికారులు, లస్కర్లు పెరిగిపోయిన చెట్లను చూసి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత కొన్నేళ్లుగా దోనేపూడి వద్ద నుంచి విజయవాడకు రేపల్లె నుంచి వచ్చే కరకట్ట సర్వీసులతో పాటు నిత్యం వందలాది లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు ఈ మార్గం నుంచే ప్రయాణిస్తున్నాయి. కరకట్ట ఆలనా పాలనా లేకపోవడంతో రోడ్లకు ఇరువైపులా పెద్ద పెద్ద ముళ్ల చెట్లు పెరిగిపోయి మార్గాన్ని ఆక్రమించాయి. దీని వల్ల రెండు వాహనాలు వెళ్లే మార్గం ఒక వాహనం వెళ్లేందుకే పరిమితం అయ్యింది. కొత్తవారు ఈ మార్గంలో ప్రయాణిస్తూ రోడ్లను ఆక్రమించిన చెట్ల వల్ల ఎదుట వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు కరకట్టను పరిశీలించి మార్గాన్ని ఆక్రమించిన చెట్లను తొలగించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేసి ప్రమాదాలను నిలువరించాలని వాహనదారులు కోరుతున్నారు.

దేనువకొండ వద్ద సాగు చేసిన మల్లె తోటలు



గుభాళింపులు గగనం

వేసవి వర్షాలతో మల్లె రైతు కుదేలు

అద్దంకి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): మల్లె పువ్వు గుభాళింపు సువాసనకే పరిమితమైంది. దానిని పండించే రైతు జీవితాల్లో ఆ గుభాళింపు కనుమరుగైంది. వేసవిలో కురిసిన అకాల వర్షాలు మల్లె రైతులను కుదేలు చేశాయి. మండలంలోని ధేనువకొండ, పేరాయపాలెంలో సుమారు 100 ఎకరాల్లో మల్లె సాగు చేస్తున్నారు. ఎకరాకు సుమారు రూ.లక్ష ఖర్చు అవుతుండగా సాధారణంగా ఖర్చులు పోను రూ.50 వేలు మిగులుతాయి. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడు వేసవిలో జోరు వర్షాలతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. మొగ్గ తొలుచు పురుగు కారణంగా దిగుబడులు మరింతగా తగ్గాయి. ప్రస్తుతం శ్రావణ మాసంలో మల్లె పూలకు డిమాండ్ వచ్చింది. దీంతో తోటల వద్దకిలో రూ.300 ధర ఉంది. అయితే దిగుబడులు లేకపోవడంతో పొలం మొత్తం తిరిగినా రెండు, మూడు కిలోల పూలు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. కూలి ఖర్చు కూడా రాకపోవడంతో రైతులు కోత కూడా కోయ కుండా వదిలివేస్తున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వాపోతు న్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి మరింత ఇబ్బం దిగా మారింది. ఏటికేడు ఖర్చులు పెరుగుతుండటం తో మల్లె సాగు కూడా తగ్గిపోతుంది.

కౌలు వచ్చే పరిస్థితి లేదు

వేసవిలో కురిసిన వర్షాలకు ఈ ఏడాది మల్లె దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. ధరలు ఉన్నా దిగుబడి లేదు. దీంతో నష్టాలు తప్పడం లేదు. కౌలు డబ్బులు కూడా వచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది.

- గుంజి బాలయ్య

ఖర్చులు కూడా రావడం లేదు

దిగుబడులు లేకపోవడంతో కోత ఖర్చులు కూడా రావడం లేదు. ఎకరం మల్లెతోటలో ముగ్గురు కూలీలు తిరిగినా రెండు, మూడు కిలోల పూలు కూడా రావడం లేదు. ఎండలు ఉండాల్సిన సమయంలో వర్షాలు పడటంతో దిగుబడి పూర్తిగా తగ్గింది.

-నాగినేని బ్రహ్మయ్య

అనధికార లే అవుట్ క్రమబద్ధీకరణకు అవకాశం

● కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): అనధికార లే అవుట్‌లు, ప్లాట్‌లు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఒంగోలు నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్‌స్కీమ్-2020ను పొడిగిస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించిన నేపథ్యంలో 2025 జూన్ 30కు ముందు వేసిన అనధికార లే అవుట్‌లు, ప్లాట్‌లు, నిర్ణీత అపరాధ రుసుము 14% ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాలని కోరారు. జూలై 26వ తేదీ నుంచి 90 రోజులలోపాటు దరఖాస్తులను అపరాధ రుసుంముతో చెల్లించి ఆన్‌లైన్‌లోని ఎల్‌ఆర్‌ఎస్ వెబ్‌సైట్‌లో దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. కార్పొరేషన్ ద్వారా అనుమతి పొందిన లైసెన్స్ సర్వేయర్, లైసెన్స్ ఇంజనీర్, స్ట్రక్చర్ ఇంజనీర్‌లు, ఆర్కిటెక్‌లచే అనధికార లే అవుట్, నాన్ లే అవుట్‌లో ఉన్న స్థలాలు, ప్లానులు తయారుచేయించుకొని, 50 శాతం అపరాధ రుసుంతో, 14 శాతం ఓపెన్ స్పేస్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ తెలిపారు. లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి

● వెలుగు పీడీ నారాయణ

ఒంగోలు నగరం, జూలై 29 (ఆంధ్రజ్యోతి): డీఆర్‌డీఏ, వెలుగు శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల లక్ష్యాలను చేరుకోవాలని పీడీ నారాయణ కోరారు. మంగళవారం ఒంగోలులోని వెలుగు టీటీడీసీ భవనం సమావేశం హాలులో జరిగిన 38 మండలాల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఏపీఎంలు, డీపీఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైక్రోక్రెడిట్ ప్లాను కింద రుణాలకు సంబంధించి ల బ్దిదారుల వివరాలను బ్యాంకులకు పంపించాలని కోరారు. బ్యాంకు లింకేజీ రుణాలు అర్హత ఉన్న ప్రతి సంఘానికి అందేలా చూడాలన్నా రు. జిల్లాలోని పొదుపు సంఘాలను పటిష్టపరిచే దిశగా క్రమ తప్ప కుండా సంఘాల సమావేశాలు జరిగేలాచూడాలన్నారు. సమావేశం లో స్త్రీనిధి డీజీఎం ఉమామహేశ్వరరావు, డీపీఎం దానం, ఫైనాన్స్ డీపీఎం కృపారావు, ఐబి డీపీఎం రజనీకాంత్, ఏపీఎంలు ఆదిశేషు, సు బ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

దర్శి, జూలై 29(ఆంధ్రజ్యోతి): దర్శి పట్టణంలోని లంకోజనపల్లి రో డ్డులో నివసిస్తున్న మాడపాకుల ఐశ్వర్య(20) సోమవారం రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బొ ట్లపాలెం గ్రామానికి చెందిన ఐశ్వర్యకు 2023 సంవత్సరంలో దర్శి ప ట్టణానికి చెందిన రావులపల్లి వంశీతో వివాహమైంది. కొంతకాలం నుం చి పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని భర్త వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. బొట్లపాలెంలో పుట్టింటి వారు ఇచ్చిన స్థలాన్ని అమ్మి డబ్బులు తేవాలని నిత్యం వేధిస్తున్నాడు. దీంతో ఆమె మన స్తాపం చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆ త్మహత్య చేసుకుంది. ఆ సమయంలో భర్త వంశీ టైలరింగ్ పనికోసం బయటకు వెళ్లాడు. సమాచారం అందుకున్న డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, ఎస్‌ఐ ఎం.మురళి సంఘటనా స్థలాన్ని పరి శీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర బృందం పరిశీలన

ముండ్లమూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర బృందం సభ్యులు ప్రభాస్ శర్మ, నందలాల్ గుల్జార్ అన్నారు. మండ లంలోని పూరిమెట్ల, భీమవరం గ్రామాల్లో వారు మంగళవారం పర్య టించారు. డ్వాక్రా సభ్యులతో మాట్లాడారు. ఉపాధి హామీ ద్వారా చేప ట్టిన నీటి తొట్లు, ఫారంపాండ్స్ కుంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎం పీడీవో ఎం.శ్రీదేవి, ఏపీడీలు లక్ష్మీరెడ్డి, బసవ సుబ్బారావు, ఏపీవో టి.వెం కటరావు, ఏఈలు ఎం.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ ఒగులూ రి రామాంజీ, అబ్బూరు గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలు

కొండపి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మహిళా సమానత్వం కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం పెరిగిందని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం పెరిదేపిలోని ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సంఘ 4వ మండల మహాసభలో ఆమె మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. పోరాటాల ద్వారానే వరకట్న వ్యతిరేక చట్టం, గృహ హింస వ్యతిరేక చట్టం, పోక్సో, నిర్భయ చట్టాలను సాధించుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకురాలు మ ల్లెల సింగమ్మ, ఎం.సంపూర్ణ, అంజమ్మ, సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలుగా అంగలకుర్తి మాధవి, కార్యదర్శిగా ఎ.విశ్రాంత, ఉపాధ్యక్షురాలిగా నిర్మల, సహాయ కార్యద ర్శిగా లక్కెపోగు నిర్మల, కోశాధికారిగా సౌజన్యను ఎన్నుకున్నారు.

విజేతకు బహుమతి ప్రదానం

మద్దిపాడు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): వెల్లంపల్లిలో జరుగుతున్న ఎడ్ల బండ లాగుడు పందెంలో భాగం గా మంగళవారం ప్రథమ విజేత, స్థానికుడైన తాడి బోయిన శ్రీనివాసరావుకు టీ డీపీ నాయకుడు పోతినేని శ్రీనివాసరావు రూ.15వేల న గదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల పందేలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముచ్చు సుబ్బారావు, గడ్డం రవి, ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు గట్టినేని అయ్యన్న, దుగ్గినేని నరసింహారావు, కారుమూడి చింపి రయ్య, దుంప కృష్ణమోహన్‌రెడ్డి, రాయపాటి శ్రీనివాసరావు, సుబ్బారావు, నవు లూరి శివకృష్ణ, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోలు.. ఏరి?

(5వ పేజీ తరువాయి)

వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని జడ్పీ, మండల పరిషత్, ప్రాథమికోన్నత, ఎయిడెడ్ పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత ఎంఈవోలదే. ఇంతటి కీలకమైన ఎంఈవోల నియామకంపై అధికారు లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నా యి. అనేక మండలాల్లో ఇన్‌చార్జిలుగా సమీప మండలాలు ఎంఈవోలు లేదంటే ఉన్నత పాఠశాలల్లో సీనియర్‌గా ఉన్న ప్రధానోపాధ్యాయులకే ఆ బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో ఇన్‌చార్జి బాధ్యతలకు వారు న్యాయం చేయలేక పోతున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అయితే ఒకరిద్దరు ఎంఈవోలు నాలుగైదు మండలాల్లో పాఠశాలలను తనిఖీ చేయాల్సి వస్తోంది. దీంతో పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి. నెలలో కనీసం పది రోజుల పాటు ఉపాధ్యాయుల జీతాల బిల్లులు చేసే బాధ్యత ఎంఈవోలదే. కొరత నేపథ్యంలో ఉపాధ్యాయుల బిల్లుల అప్‌లోడ్‌లో కూడా జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు, సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పలువురు ఉద్యోగోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగోన్నతులతో ఎంఈవో పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నా విద్యాశాఖాధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

ఇద్దరి పని ఒక్కరే..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అనేక మండలాల్లో ఎంఈవోలు లేరు. అయితే కొన్ని మండలాలకు ఇద్దరు ఎంఈవోలు ఉన్నా పరిస్థితిలో మార్పులేదు. ఒకరు కార్యాలయంలో పరిపాలనలో నిమగ్నం కాగా మరొకరు పర్యవేక్షణకు వెళ్లాల్సి వస్తుంది. అనేక మండలాల్లో ఇద్దరు ఎంఈవోలు లేరు ఒకవైపు పర్యవేక్షణ, మరోవైపు కార్యాలయంలో విధులు నిర్వహణ ఒకరే చూడాల్సి వస్తోంది. మరోవైపు డిప్యూటీ డీఈవోలు కూడా ఎంఈవోల బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. నరసరావుపేట డిప్యూటీ డీఈవో నరసరావుపేట మండలాన్ని పర్యవేక్షిస్తున్నారు. సత్తెనపల్లి డిప్యూటీ డీఈవోకు అదనపు బాధ్యతలు ఉన్నాయి. గుంటూరు డిప్యూటీ మేడికొండూరు మండల ఎంఈవో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెనాలి డిప్యూటీ డీఈవో తాడేపల్లి ఎంఈవోగా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంకా రాజుపాలెం, నగరం, అమృతలూరు, పెదనందిపాడు, పెద్దకూరపాడు, అమరావతి తదితర మండలాలు ఇన్‌చార్జి ఎంఈవోల పాలనలోనే కొనసాగుతున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లలచెరువు, వెల్దుర్తి మండలాలను పర్యవేక్షించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రధానోపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించి పూర్తిస్థాయి ఎంఈవోలుగా నియమించాలని విజ్ఞప్తులు వస్తున్నాయి.

కొండపి పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

● సర్పంచ్‌తోపాటు అన్ని వార్డుల్లో గెలవాలి
● మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి
● టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డోలా

టంగుటూరు (కొండపి), జూలై 29 (ఆంధ్రజ్యోతి): కొండపి గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పునాయుడుపాలెంలోని తన కార్యాలయంలో కొండపి గ్రామ పంచాయతీలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. 14 ఏళ్ల తర్వాత జరుగుతున్న పంచాయతీ ఎన్నికలను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. సర్పంచ్ పదవితోపాటు, 14 వార్డులను కైవసం చేసుకునే విధంగా కేడర్ పనిచేయాలని సూచించారు. సర్పంచ్‌గా అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిని నాయకులు ఏకాభిప్రాయానికి వచ్చి సూచించాలని మంత్రి కోరారు. 14 వార్డులకు మంచి అభ్యర్థులను రంగంలోకి దించడంతోపాటు డమ్మీ అభ్యర్థులను ఎంపిక చేసి వారితో కూడా నామినేషన్లు వేయించాలన్నారు. వీరి పేర్లను వెంటనే ఫైనల్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో కొండపి నాయకులు నన్నూరి సుబ్బరామయ్య, బూదవాటి సోమయ్య, కట్టావారిపాలెం నాయకులు మానికొండ వెంకటేశ్వర్లు, రావెళ్ల రఘునాథ్‌బాబు, అనుమాల ప్రసాద్, మాజీ సర్పంచ్ యనమద్ది మల్లికార్జున, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ సభ్యుడు యనమద్ది వెంకటేశ్వర్లు, దాసరెడ్డిపాలెం, ముక్కోడిపాలెం నాయకులు పాల్గొన్నారు.

● అభ్యర్థులపై ఇరు పార్టీల కసరత్తు

కొండపి గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నాయకులు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మంగళవారం సాయంత్రం కొండపిలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమాలోచనలు చేశారు. వార్డు సభ్యుల ఎంపికను వెంటనే పూర్తిచేయాలని నాయకులకు సూచించారు. వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ కూడా పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించి నాయకులకు పలు సూచనలు చేశారు.

ఉత్సాహంగా రీజనల్ బాక్సింగ్ పోటీలు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు జవహర్ నవోదయలో రీజనల్ స్థాయి బాక్సింగ్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు జరిగే పోటీలను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ అండ్ నికోబార్, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న బాల, బాలికలు పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ మనీష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రైలులో విలువైన వస్తువులు చేజార్చుకున్న ప్రయాణికురాలు

● అప్రమత్తమై యజమానికి వస్తువులు అప్పగించిన రైల్వే పోలీసులు


యజమానురాలికి వస్తువులు అప్పగిస్తున్న కానిస్టేబుల్ శేషయ్య

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : కదిలే రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు విలువైన వస్తువులను చేజార్చుకుంది. దీంతో అప్రమత్తమైన తెనాలి రైల్వే పోలీసులు యజమానికి సురక్షితంగా అప్పగించారు. వివరాల్లోకి వెళితే గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఉపాధ్యాయిని రంగనాయకి గతకొద్ది రోజుల క్రితం సికింద్రాబాదులోని బంధువులకు వద్దకు వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో తెనాలికి చేరుకున్నారు. అయితే లగేజీ మరచి రైలు నుండి దిగేశారు. రైలు దిగి పరిశీలించుకుని వెంటనే తెనాలి రైల్వే పోలీసులను ఆశ్రయించడంతో అప్పటికే విధులు ముగించుకుని చీరాలకు వెళుతున్న రైల్వే కానిస్టేబుల్ తేళ్ల శేషయ్యకు సమాచారం చేర వేశారు. దీంతో శేషయ్య అప్రమత్తమై ఎమ్ 23లోని ఆమె బెర్త్ వద్దకు చేరుకుని లగేజీను స్వాధీనం చేసుకున్నారు. చీరాలకు పిలిపించి లగేజీ అందజేశారు. అందులో విలువైన 5 క్రెడిట్ కార్డ్స్, 5 డెబిట్ కార్డ్స్, కొంత నగదు ఉన్నాయి. దీంతో యజమానురాలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపిన నకారా


నకారా విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు

అద్దంకిటౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఉద్యోగు జీవితాలల్లో వెలుగు నింపిన పెన్షన్ పితామహుడు డీఎస్ నకారా అని రిటైర్డ్ ఆర్‌జేడీ డాక్టర్ యు.దేవపాలన అన్నారు. మంగళవారం అద్దంకిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో డీఎస్ నకారా వర్ధంతి కార్యక్రమం సంఘ అధ్యక్షుడు ఏ.అనంత కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నకారా విగ్రహానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. నకారా సేవలను సంఘ సభ్యులు కొనియాడారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్.శంకరరెడ్డి సంఘానికి రూ.20వేల విలువైన కంప్యూటర్, సీపీయూను అందజేశారు.


విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే

పెన్‌కాక్ సిలాట్ విజేతలకు అభినందనలు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పెన్‌కాక్ సిలాట క్రీడలో విజేతలను ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభినందించారు. ఈనెల 19, 20 తేదీలలో తమిళనాడులోని తిరుచురాపల్లిలోని కొంగునాడు ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన 6వ సౌత్‌జోన్ పెన్‌కాక్ సిలాట్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 110 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఒంగోలుకు చెందిన క్రీడాకారులు ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచి బంగారు, సిల్వర్ పతకాలు సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వి.మునిశేఖర్‌రెడ్డి, డి.శశిందర్, సయ్యద్‌ఖాదర్‌హుస్సేన్, కె.హేమంత్‌రెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, పి.తరుణ్‌కుమార్, డి.కళావతి, కె.సాయిరామ్, డి.నాగేంద్రబాబులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పెన్‌కాక్ సిలాట్ డైరెక్టర్ ఐ.వరప్రసాద్, కోచ్, ప్రధాన కార్యదర్శి పి.మనోజ్ సాయి, జిల్లా జాయింట్ సెక్రటరీ అడపాల వెంకటేశ్వర్లు, పోతంశెట్టి దుర్గ, 44వ డివిజన్ టీడీపీ కార్యదర్శి డి.నారాయణ, బూత్ కన్వీనర్ ఎస్.శ్రీనివాస్,వి. చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సి.నారాయణరెడ్డికి నివాళి

మద్దిపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి సి.నారాయణరెడ్డి సేవలు అజరామరమని విశ్రాంత ఉద్యోగులు సంఘ నాయకులు కాకుమాను సుబ్బా రావు అన్నారు. మంగళవారం మద్దిపాడులోని నటరాజ కళాకేంద్రంలో విశ్రాంత ఉద్యోగులు సి.నారాయణరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో గంగిశెట్టి నరసింహారావు, గంటా కోటేశ్వరరావు, బడితల వెంకటేశ్వర్లు, పీ వీ.రాఘవరావు, కటకం వెంకటేశ్వర్లు, షేక్ కలాం, షరీఫ్ పాల్గొన్నారు.

స.హ. చట్టంపై అవగాహన పెంచుకోవాలి

● డీఆర్వో చినఓబులేషు



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో చినఓబులేషు

ఒంగోలు కలెక్టరేట్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సమాచారహక్కు చట్టంపై పట్టుపరిశ్రమ శాఖ ఉద్యోగులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని డీఆర్వో చినఓబులేషు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పట్టుపరిశ్రమశాఖ ఉద్యోగులకు సమాచార హక్కు చట్టం-05పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మా ట్లాడారు సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులకు సకాలంలో వివరాలు అందజేయాలని సూచించారు. జిల్లా పట్టు పరిశ్రమ అధికారి డాక్టర్ పి.సుజయ్‌కుమార్ సర్టిఫైడ్ కాపీలకు రుసుం, జాప్యం జరిగితే చెల్లించాల్సిన జరిమానా తదితర అంశాలను వివరించారు. సాధారణ పౌరుడిగా ఈ చట్టంపై ప్రతి ఉద్యోగి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్ర భుత్వకార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల ఉద్యోగి సహృదయతో గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-పంటలో నమోదు చేసుకోవాలి

సంతనూతలపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.వేములపాడు, మద్దులూరు గ్రామాల్లో మగంళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పా వని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటలను ఈ-ప ంటలో నమోదు చేసుకోవాలని తెలిపారు. పంటలకు ప్రీమియం చె ల్లిస్తే నష్ట పరిహారం లభించే అవకాశం ఉందని చెప్పారు.

యాదవ భవన్ స్థలాన్ని ఇతరులకు కేటాయించొద్దు

● ఎమ్మెల్యే దామచర్లకు వినతి


ఎమ్మెల్యే దామచర్లకు వినతిపత్రాన్ని అందజేస్తున్న యాదవులు

ఒంగోలు కార్పొరేషన్, జూలై 29 (ఆంధ్ర జ్యోతి): పెళ్ళూరు గ్రామ సర్వే నెం.78/1లోని 19 డివిజన్‌లో యాదవ భవన్ నిర్మాణానికి మంజూరు చేసిన 0.70 సెంట్లు స్థలాన్ని ఇత ర శాఖలకు కేటాయించవద్దని ఆలిండియా యాదవ మహాసభ నాయకులు ఎమ్మెల్యే దా మచర్ల జనార్దన్‌ను కోరారు. ఈ మేరకు మం గళవారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయ ంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దాదాపు మూడు లక్షల మంది యాదవుల కోసం శ్రీకృష్ణ కళ్యా ణ మండపం, యాదవ్ భవన్ నిర్మాణానికి ఆ స్థలం కేటాయించడంతోపాటు, నిబంధనల ప్రకారం కౌన్సిల్ తీర్మానం కూడా జరిగిందని తెలిపారు. కాగా యాదవ సామాజిక వర్గం అవసరాలను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఇచ్చిన స్థలంలో ఇతర శాఖలు ఎలాంటి ని ర్మాణాలు చేయకుండా చూడాలని విన్నవించా రు. అలాగే మేయర్ గంగాడ సుజాతను క లిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కఠారి శంకర్, యనమల నాగరాజు, జడా వెంకటేష్, చల్లా తిరుమలరావు, తిప్పరమల్లి రవితేజ, కండే స్వాతి, అంగిరేకుల గురవయ్య, గండు ధనలక్ష్మి, ఎండేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.


కుటుంబ స్థితిగతులు తెలుసుకుంటున్న ఎంపీడీవో

పేదల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తాం

● ఎంపీడీవో వెంకటరామిరెడ్డి

రాచర్ల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పీ 4 కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తామని ఎంపీడీవో వెంకటరామిరెడ్డి చెప్పారు. మండలంలోని జేపీచెరువు చెంచు గూడెంలోని కుటుంబాలను మంగళవారం ఆయన సందర్శించారు. పీ4లో భాగంగా ప్రతి పేద కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అందుకొరకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని ఆ కార్యక్రమాల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి సంపూర్ణ సహకారం అందించి వారి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. గూడెంలో ఉన్న సమస్యలు, ఇబ్బందులు, కుటుంబ ఆర్థిక స్థితిగతులు, తదితర విషయాల గురించి ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈఓఆర్‌డీ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వీరగరుడు, పార్టీ అధ్యక్షులు ఎం తిరుపాల్ యాదవ్, నాయకులు బొల్లవరం ఆదినారాయణ ఉన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను రక్షించిన పోలీసులు

మేదరమెట్ల, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య చేసుకునేందుకు ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళను మేదరమెట్ల పోలీసులు రక్షించి కుటుంబ సభ్యులకు మంగళవారం అప్పజెప్పారు. మేదరమెట్లకు చెందిన 25 సంవత్సరాల అవివాహిత ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకోవడానికి కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో సూసైడ్ నోటు రాసి సెల్‌ఫోను ఇంటిలో వదలి సోమవారం ఇంటి నుంచి వెళ్లి పోయింది. సూసైడ్ నోట్ చూసిన తల్లిదండ్రులు మేదరమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో మేదరమెట్ల ఎస్‌ఐ మహమ్మద్ రఫీ మహిళ కోసం విస్తృతంగా గాలించారు. విజయవాడ బస్టాండ్‌లో ఆమెను గుర్తించి అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మేదరమెట్ల పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడీ మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాంతం బాధను మిగిలుస్తాయని అన్నారు. ప్రేమ, పెళ్లి వంటి కీలక నిర్ణయాలు ఒక్క క్షణంలో తీసుకునే అంశాలు కావన్నారు.

లారీ ప్రమాదంలో కూలీ మృతి

సింగరాయకొండ, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తూ జరిగిన లారీ ప్రమాదంలో దినసరి కూలీ మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని కలికివాయి పంచాయతీ పరిధిలోని బీకేటీ ఫ్యాక్టరీలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. టంగుటూరు మండలం జమ్ములపాలేనికి చెందిన నన్నూరి వెంకటేశ్వరు (46) బీకేటీలో దినసరికూలీగా పనిచేస్తుంటాడు. రోజుమాదిరిగానే మంగళవారం ఫ్యాక్టరీకి వచ్చాడు. సహచర కూలీలతో కలిసి లారీకి సరుకు లోడ్ చేశారు. అనంతరం ప్లాట్‌ఫాంకు లారీకి మధ్య వెంకటేశ్వర్లు ఉండగా లారీని డ్రైవర్ వెనక్కి అనగా ప్లాట్‌ఫాంకి, లారీకి మధ్యపడటంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108లో ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు ఎస్సై బి.మహేంద్ర కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

బావిలో పడి యువకుడి మృతి

కొండపి, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జరుగుమల్లి మండలం పీరాపురం గ్రామానికి చెందిన మారంరెడ్డి రామకృష్టారెడ్డి (40) కొండపి మండలం జాళ్ల పాలెం-కోయవారిపాలెం గ్రామాల మధ్యన ఉన్న బావిలో పడి మంగళవారం మరణించాడు. సమాచారం అందుకున్న ఎస్సై ప్రేమ్‌కుమార్ ఘటనా స్థలానికి వెళ్లారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రామకృష్టారెడ్డి వ్యసనాలకు బానిసైనట్లు తెలిసిందని ఎస్సై చెప్పారు. ఆయన ప్రమాదవశాత్తూ బావిలో పడ్డాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అన్నది విచారిస్తున్నట్లు చెప్పారు.

రైల్వేస్టేషన్‌లో విస్తృత తనిఖీలు

ఒంగోలు క్రైం, జూలై 29(ఆంధ్రజ్యోతి): రైళ్లలో గంజాయి, డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు రైల్వే పోలీసులు, ఈగల్ టీమ్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఒంగోలులోని రైల్వేస్టేషన్‌లో పోలీసులు పలు రైళ్లలో విస్తృతంగా సోదాలు చేశారు. గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐలు సుధాకర్, శ్రీనివాసరావు, ఎస్ శ్రీకాంత్, చెంచయ్య, ఆర్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా పీటీఎంకు గిన్నిస్ రికార్డుపై హర్షం

ఒంగోలు విద్య, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు గిన్నిస్ బుక్‌లో స్థానం లభించడం పట్ల తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేసింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 53.4 లక్షల పేరెంట్స్ టీచర్లు పాల్గొన్న అతి పెద్ద మీటింగ్‌గా గుర్తించారు. మొత్తం 1.5 కోట్లమంది పాల్గొన్నారు. ఇంత ఘనకీర్తిని సాధించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ అధికారులు, టీచర్లకు టీఎన్‌యూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రాంబాబు, యనమల ఆంజనేయులు, కె.వెంకట్రావు, రవీంద్ర, సీహెచ్.పూర్ణచంద్రరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

నాగులుప్పలపాడు జూలై 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నివాస గృహాలు, స్థలాల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో రవికుమార్ సూచించారు. నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ సర్వేపై జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని స్థలాలు, నివాస గృహాల వివరాలను స్వామిత్వ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.

అవీ..ఇవీ..

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించండి

● మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు



సచివాలయాల సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పురపాలక సంఘం పరిధిలోని 33 వార్డుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. మంగళవారం చైర్మన్ ఛాంబర్‌లో వార్డు సచివాలయాల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది విధిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ రఘురామ్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ



విజేతలతో కళాశాల ప్రతినిధులు

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. బంగారు, కాంస్య పతకాలు సాధించారు. ఇటీవల విజయవాడ కానూర్‌లో చెన్నుపట్టు రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 10వ జాతీయ స్థాయి ఓపెన్ క్యైరుగి అండ్ పుమ్‌సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ -2025 పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో పోటీల్లో కళాశాలలో సైబర్ సెక్యూరిటీ నాల్గవ సంవత్సరం చదువుతున్న ఎస్కే షహీద్ బంగారు పతకం, 54 కిలోల విభాగంలో మణిదీప్ కాంస్యం, అలాగే సీఎస్సీ విభాగంలో చదువుతున్న భానురేఖ అండర్ 59 కేటగిరీలో కాంస్యం సాధించారు. దీంతో మంగళవారం కళాశాలలో కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ డా. జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

మార్టూరు, జూలై29(ఆంధ్రజ్యోతి): అది మండలంలోని ఇసుకదర్శి గ్రామంలోని ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఉదయం ఎంఈవో సీహెచ్‌ఎం వస్రామ్ నాయక్ తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. చదవడం, రాయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల హాజరు పుస్తకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

గోశాలకు వరిగడ్డి అందజేత

అద్దంకిటౌన్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం హరిహర గోశాలకు రోటరీ మిత్రుల సౌజన్యంతో రూ.11 వేల విలువైన వరిగడ్డిని అందజేశారు. గో సంపదను రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సభ్యులు అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్, వీరయ్య, శ్రీనివాసరావు, మురళీ సుధాకరరావు, మురళీకృష్ణ, రామకోటేశ్వరరావు, గోశాల నిర్వహకుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థులకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయినులు

వేటపాలెం(చీరాల), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఉపాధ్యాయినులు ఆర్థికసాయం అందజేశారు. వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 6, 8 తరగతులు చదువుతున్న అక్కా తమ్ముడు కోడూరు సిరి, పూర్ణచంద్రరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో స్పందించిన పాఠశాల ఉపాధ్యాయినీలు రామచంద్రపురంలోని వారి ఇంటికి వెళ్లి రూ.15 వేలు అందజేశారు. ప్రధానోపాధ్యాయిని దీప్తి, ఉపాధ్యాయులు బుద్ధిమోహన్ రావు, లలిత పరమేశ్వరి, భవానీ దేవీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆన్‌కాల్ డ్రైవర్లకు ఆహ్వానం

చీరాల, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : చీరాల ఆర్టీసీ డిపోలో ఆన్‌కాల్స్ డ్రైవర్స్‌కు ఆహ్వానం పలుకుతున్నట్లు డీఎం జంజనం శ్యామల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అర్హులుగా కనీసం 18 నెలలు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. ఆసక్తి కలవారు ఆగస్టు 2వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7382887927, 7095078509 నెంబర్లను సంప్రదించాలన్నారు.

రోడ్డు పక్కనే గ్రానైట్ వ్యర్థాలు

● కాలుష్యానికి కేరాఫ్ నాగరాజుపల్లి రోడ్డు
● వాహనదారుల అవస్థలు,పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు



నాగరాజుపల్లె రోడ్డులో రోడ్డు అంచులో వేసిన గ్రానైట్ వ్యర్థాలు

మార్టూరు, జూలై29 (ఆంధ్రజ్యోతి): మార్టూరు నుంచి నాగరాజుపల్లి వెళ్లే మార్గం కాలుష్యానికి చిరునామాగా నిలుస్తోంది. పట్టుమని ఐదుకిమీ దూరం కూడా ఈ గ్రామం ఉండదు. అయితే కొంతకాలం నుండి ఈ రహదారి గ్రానైట్ వ్యర్థాల డంపునకు చిరునామాగా కనిపిస్తోంది. రోజూ ఈ రహదారిలో బల్లికురవ, సంతమాగులూరు మండలాలలోని గ్రానైట్ క్వారీల నుంచి రాళ్లను తీసుకొస్తారు. మార్టూరుకు తీసుకువస్తున్న గ్రానైట్ ముడిరాయి లారీలు, ఇతర ప్రాంతాలకు పంపించే గ్రానైట్ శ్లాబుల లారీలు, ఈ దారిలో నిత్యం ప్రయాణిస్తూనే ఉంటాయి. నిత్యం గ్రానైట్ డస్ట్‌ను తరలించే ట్రాక్టర్లు, టిప్పర్లు, కూడా ఈ మార్గంలో వెళుతుండడంతో రోడ్డుపై పెరిగిన దుమ్ము ధూళితో నాగరాజుపల్లి రోడ్ కాలుష్యానికి కేరాఫ్‌గా మారింది. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ఈ రహదారిలో ప్రయాణిస్తే వారి శరీరమంతా గ్రానైట్ వ్యర్థాతో నిండే పరిస్థితి ఉంది. ఈ క్రమంలోనే రోడ్డు ప్రక్కన పొలాలను కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు పొలాలను మెరక చేసేందుకు గ్రానైట్ డస్ట్‌ను వినియోగించడంతో, గాలికి పొలాల్లోని గ్రానైట్ బూడిద రోడ్డుపైన ప్రయాణించే వాహనదారులను ఇబ్బంది పెడుతోంది.



రోడ్డుపక్కన పొలాల్లో తోలిన గ్రానైట్ డస్ట్

ఇవి చాలవనట్లు గ్రానైట్ పరిశ్రమలలోని వ్యర్థాలను కొంత మంది గ్రానైట్ పరిశ్రమల యజమానులు రాత్రికి రాత్రే రోడ్డుపక్కన వాటిని ట్రాక్టర్లులో, టిప్పర్లులో తీసుకువచ్చి డంపింగ్ చేయిస్తున్నారు. వారిని ఇదేమిటని అడిగే వారు లేకుండా పోయారు.

రోడ్డు మలుపులు ప్రాణాంతకాలు

ఈ రోడ్డులో ప్రమాదకరమైన మూడు మలుపులు ఉన్నాయి. వాటి వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగంగా తిరుగుతున్న గ్రానైట్ వాహనాలు, ద్విచక్రవాహనాలు, ఇక ప్రవేటువాహనాలు, ఆటోలతో రోడ్డు మీద ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. ఇటీవల ఒక మలుపు వద్ద లారీ ఢీ కొని ద్విచక్రవాహనదారుడు మృతి చెందాడు. గతంలో ఆటోలో వస్తున్న ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అదేవిదంగా నెల రోజులు క్రితం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. అంతేగాకుండా ఒక మలుపు వద్ద లారీ ఆఫీసు ఉండడంతో, అక్కడ పార్కింగ్ చేసిన లారీలు కనబడకపోవడంతో, వేగంగా వస్తున్న ద్విచక్రవాహనదారుడు, రోడ్డుపై మరో ద్విచక్రవాహనంపై ఆగి ఉన్న హోంగార్డును ఢీకొట్టాడు. ఇంకా ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి రాత్రి సమయంలో అయితే ఈ రోడ్డుపై, ఆటోలలో, ద్విచక్రవాహనాలలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా ఉందనడంలో ఎలాంటి అతిశయోక్తికాదు. మొత్తం మీద ఈ రహదారిలో కాలుష్యంతో పాటు, కనిపించని రోడ్డు ప్రమాదాలు దాగి ఉన్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరి పైరుకు బీమా పథకం వర్తింపు

అద్దంకిటౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): వరి పైరుకు పంటల బీమా పథకం వర్తిస్తుందని రైతులు ఎకరాకు రూ.800 చెల్లించి నమోదు చేసుకోవాలని ఏడీఏ బి. ఏప్రాయిము అన్నారు. మంగళవారం మండలంలోని పేరాయపాలెం, మోదేపల్లి గ్రామాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారిణి ఎస్. దీప్తి మాట్లాడుతూ మల్లెతోటలలో సమగ్ర సస్య రక్షణ చర్యలు గురించి తెలుసుకోవాలన్నారు. మల్లెతోటల్లో మొగ్గతొలుచు పురుగును గమనించినట్లు పేర్కొన్నారు. దీని నివారణకు థయోమిథాగ్జామ్ 1.5 ఎం.ఎల్ లీటర్ నీటికి పిలిచి పిచికారి చేయాలని సూచించారు. ఈ ఏడాది నల్లబర్లీ పొగాకు నిషేదించినట్లు ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. నల్లబర్లీ పొగాకు నారుమడులు సాగుచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వీఏఏ పృధ్వీ సాయి, రైతులు రామకృష్ణ, వీరయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పేరాయపాలెంలో మల్లెతోటలను పరిశీలిస్తున్న ఏడీఏ

ఆధునిక పద్ధతులు పాటించాలి

పంగులూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రైతులు పంట సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని ఏవో డి.సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని ముప్పవరం, బైటమంజులూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయ విధానంలో సేంద్రీయ ఎరువుల వాడకంతో నాణ్యమైన పంట దిగుబడులు సాధించాలన్నారు. పంటసాగుకు ముందు విత్తనశుద్ధి చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బ్రహ్మానందస్వామి, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శివరాజు, వ్యవసాయ సహాయకులు బీ.బీ.జాన్, గోపీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

కారు అద్దాలు పగలగొట్టిన అగంతకులు



పగిలిన కారు అద్దం

మార్టూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాయిబాబా వాటర్‌ప్లాంట్ సమీపంలో పార్కింగ్ చేసిన కారు అద్దాలను సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు. స్థానిక బలరాంకాలనీలో నివసిస్తున్న కారు యజమాని ఉపుటూరి జానకిరామ్ కారును బాడుగకు నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అయితే అతను రాత్రి సమయంలో తన ఇంటి వద్ద పార్కింగ్ చేయడానికి స్థలం లేకపోవడంతో, సమీపంలోని మరో ఖాళీ ప్రదేశంలో రోజూ కారును పార్కింగ్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి అతను అక్కడ కారును పార్కింగ్ చేశారు. అయితే మంగళవారం ఉదయానికి కారు అద్దాలు పగల గొట్టి ఉన్నాయని సమీపంలోని ఓ వ్యక్తి జానకిరామ్‌కు సమాచారం అందించాడు. దాంతో జానకిరామ్ కారు వద్దకు వెళ్లి చూడగా, కారు ముందు వెనుక అద్దాలు పగలగొట్టి ఉన్నాయని, అంతేగాకుండా కారు వెనుక సీటులో పెద్దరాయి ఉందని గమనించాడు. ఈ విషయమై మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పాత మద్రాసు రోడ్డుకు మరమ్మతులు

పర్చూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు నుంచి ఒంగోలు వెళ్లే పాతమద్రాసు రోడ్డులో ప్రస్తుతం మరమ్మతు పనులు చేపడుతున్నారు. గత వైసీసీ పాలనలో రోడ్లు కనీస మరమ్మతులకు కూడా నోచుకోకపోవడంతో అస్తవ్యస్తంగా మారాయి. ప్రధానరోడ్లు సైతం పెద్దపెద్ద గుంతలతో దర్శనమిచ్చాయంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే పర్చూరు - ఇంకొల్లు మీదుగా ఒంగోలు వెళ్లే పాతమద్రాసు రోడ్డు పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరుణంలో ఈరోడ్డు అభివృద్ధికి రూ.23.88 కోట్లు నిధులు కేటాయించినా రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా రోడ్డు నిర్మాణంలో జాప్యం నెలకొంది. అయితే రోడ్డు పరిస్థితి, ప్రయాణికులు, వాహనదారులు ప్రజలు పడుతున్న ఇబ్బందిపై స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టి సారించడంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యాయి. అయితే ప్రయాణికులు రాకపోకలు సాగించే విధంగా ప్రస్తుతం రోడ్డుకు మరమ్మత్తులు చేపడుతున్నారు. రహదారిలో ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను తారుతో మరమ్మత్తులు చేసేవిధంగా చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అయితే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో త్వరితగతిన రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



రహదారి మరమ్మతులు చేస్తున్న కార్మికులు

ఫిల్టర్‌బెడ్ మరమ్మతు పనులు ప్రారంభం



ఇసుకను తోడుతున్న ఎక్స్‌కవేటర్

యద్దనపూడి,(మార్టూరు) జూలై29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతవరం గ్రామంలో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఫిల్టర్‌బెడ్ మరమ్మత్తుల పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడానికి, ఫిల్టర్ బెడ్, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు నిరుపయోగంగా ఉండడంతో ప్రజలకు తాగునీటిని ఇవ్వలేకపోయారు. దీంతో వాటికి మరమ్మతులను చేయించాలని నాయకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుదృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన డీఎంఎఫ్ నిధులు రూ.10 లక్షలను మంజూరు చేయించారు. ఈ నిధులతో నాయకులు పనులను ప్రారంభించారు. మొదట పాత ఫిల్టర్‌బెడ్‌లోని, ఇసుకను తొలగించారు. అదేవిదంగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. ఇక ఫిల్టర్‌బెడ్‌లో కొత్తగా ఇసుకను, మెటల్‌ను నింపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం జరుగుతున్న ఫిల్టర్‌బెడ్ పనులను గ్రామ నాయకులు పరిశీలించారు. పనులను నాణ్యతాపరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేసి, గ్రామస్థులకు తాగునీటిని అందించాలని పనులను వేగంగా చేయాలని నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గుదే తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ, మానుకొండ రామేశ్వరరావు, గుత్తా వాసుబాబు, పోపూరి సాంబశివరావు, ఆరెకట్ల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పెడవల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో విద్యార్థుల సత్తా

చినగంజాం, జూలై 29(ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో చినగంజాం విద్యార్థులు సత్తాచాటారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 25, 26, 27 తేదీలలో 10వ జాతీయ నేషనల్ ఓపెన్ క్యోరుసి పూమ్సే తైక్వాండో చాంపియన్ షిప్-2025 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో సత్యం హైస్కూల్, చినగంజాం, రాజుబంగారుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి షేక్ అబ్దుల్ సలాం తెలిపారు. సత్యం హైస్కూల్‌కు చెందిన బి.మహాలక్ష్మి, డి.దేవాదిత్య(గోల్డ్ మెడల్), కే.శ్రీదుర్గహర్షిత, కే.రక్షితారెడ్డి, (రంజిత), ఎం.జనని, సీ.హెచ్. అవిత్ (కాంస్య), చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సీ.హెచ్.జాహువా, బి.యశ్వంత్, కే.ప్రాదిత్యారెడ్డి(గోల్డ్ మెడల్), జి.శ్రీహర్ష(బ్రాంజ్), రాజుబంగారుపాలెం జడ్పీ పాఠశాలకు చెందిన కే.మనోజ్ఞ(బ్రాంజ్ మెడల్)లు సాధించినట్లు తెలిపారు. సత్యం హైస్కూల్లో మంగళవారం జరిగిన అభినందన సభలో తైక్వాండోలో పతకాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ నున్నా హరనాథ్‌బాబు, ఉపాధ్యాయులు, తైక్వాండో జిల్లా కార్యదర్శి అబ్దుల్‌సలాం, కోచ్ వాటుపల్లి సుబ్రహ్మణ్యం, క్రీడాకారుడు పొగడదండ శివప్రసాద్‌లు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న శిక్షకుడు, ఉపాధ్యాయులు

టీబీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారాన్ని అందజేస్తున్న డాక్టర్ వాహిల చౌదరి

అద్దంకిటౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలలో ప్రధాన మంత్రి టీబీ ఫ్రీ ఇండియా ప్రచార కార్యక్రమంలో భాగంగా, అద్దంకి టీబీ యూనిట్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి, క్యూట్ రూట్ ఫౌండేషన్ చీఫ్ ఆఫీసర్ అశోక శర్మ, అసిస్టెంట్ చైర్మన్ స్నేహా అగర్వాల్ సౌజన్యంతో సుమారు 200 మందికి ఈ పౌష్టికాహార కిట్లు అందజేసినట్లు వైద్యశాల వైద్యురాలు కే.వాహిల చౌదరి పేర్కొన్నారు. వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడం కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటకిరణ్, డాక్టర్ తేజస్వి, డాక్టర్ అనితాజ్యోతి, డాక్టర్ ప్రదీప్‌కుమార్, యూపిహెచ్‌సి వైద్యులు డాక్టర్ జయసింహ, డాక్టర్ హర్ష, సిహెచ్‌సి హెచ్‌డిసి కమిటి సభ్యులు ధర్మవరపు నాగేశ్వరరావు, జిల్లా పీపీఎం సమన్వయకర్త డి.కార్తీక తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, రాజుపాలెం గ్రామ కాపురస్తురాలు నాయుడు శ్రీనివాసరావు గారి భార్య రాజకుమారి మరియు ఆమె పిన్ని అయిన మలినీడు రాఘవయ్య భార్య పూర్ణమ్మ ఇద్దరు కలిసి అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో O.S.No.7/2025 దావాను మలినీడు గోవిందరావు S/o.రామయ్య మీద వేసియున్నారు. ఈ దావా పెండింగులో ఉండి ఉండగా ప్రతివాది ఈ దావా షెడ్యూలు ఆస్తిని పరాధీనము చేయుటకు, తాకట్టుపెట్టుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. ప్రతివాది మలినీడు గోవిందరావుకు ఎటువంటి అమ్మే హక్కు లేదు. దానికి భిన్నముగా జరిగినయెడల ప్రతివాదిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు

బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, గుంటుపల్లి గ్రామ సర్వే నెంబర్లు 1).S.No.200 య.1-53, 2).208/A5 య.0.99, 3).S.No.211/5B య.0.38, 4).S.No.253/1 య.1-39, 5).S.No.692 య.3-00, 6).S.No.695 య.0-85, 7).S.No.709 య.1-25, 8).S.No.188/A1 య.0-35, 9).S.No.733 య.0-26 సెంట్లు.

ఇట్లు : గూడాల అంజిరెడ్డి
వాది అడ్వకేటు, అద్దంకి, బాపట్ల జిల్లా.

కోటపాడు పీఏసీఎస్ చైర్మన్‌గా రావుల



బాధ్యతలు స్వీకరిస్తున్న సింగరకొండ

పంగులూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటపాడు పీఏసీఎస్ చైర్మన్‌గా రావుల సింగరకొండ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కోటపాడు పీఏసీఎస్ కార్యాలయంలో నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. చైర్మన్‌గా రావుల సింగరకొండ, సభ్యులుగా మక్కెన ఆంజనేయులు, కట్టా సుబ్బారావు ప్రమాణస్వీకారం చేశారు. సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందస్తానని చైర్మన్ సింగరకొండ తెలిపారు. కార్యక్రమంలో తాటి సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, టీడీపీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, పేర్ని లక్ష్మీ నారాయణ, చింతల సహదేవుడు, కాటా అంజయ్య, గడ్డం నాగేశ్వరరావు, బత్తుల వెంకటరావు, పూనాటి రామాంజనేయులు, ప్రత్యేకాధికారి సర్దార్ అహమ్మద్, సీఈవో కొల్లి మల్లారెడ్డి, పలువురు స్థానిక నేతలు, రైతులు పాల్గొన్నారు.

పొగాకు నాణ్యత ప్రమాణాలపై అవగాహన

చినగంజాం, జూలై 29(ఆంధ్రజ్యోతి) : చినగంజాంలోని పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్‌లోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని చీరాల వ్యవసాయశాఖ ఏడీఏ రత్నకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు పలు సూచనలు చేశారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను మార్క్‌ఫెడ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం పరిశీలించి, బయ్యర్‌కు పలు సూచనలు చేశారు. సంతరావూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, అధికారులు, రైతులతో మాట్లాడారు. 13 మంది రైతుల వద్ద నుండి 250 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావు, మండల వ్యవసాయాధికారి ఆర్.చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

కార్మికులపై లాఠీచార్జ్ దుర్మార్గపు చర్య



నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

అద్దంకిటౌన్, జూలై 29(ఆంధ్రజ్యోతి): సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయడం దుర్మార్గపు చర్య అని సీఐటీయూ నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నెల్లూరులో మున్సిపల్ కార్మికులపై పోలీసుల లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ, అద్దంకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదాం, వీరయ్య, శామ్యూల్, కోటయ్య, రమేష్, రవితేజ, రాఘవయ్య, అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.


పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు మెరుగైన సేవలు



బాధ్యతలు స్వీకరిస్తున్న బ్రహ్మానందస్వామి

పంగులూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): సహకార వ్యవసాయ పరపతి సంఘం ద్వారా రైతాంగానికి మెరుగైన సేవలు అందిస్తానని జేవీ.పాలెం పీఏసీఎస్ చైర్మన్ అల్లంనేని బ్రహ్మానందస్వామి అన్నారు. జాగర్లమూడివారిపాలెం పీఏసీఎస్ చైర్మన్‌గా అల్లంనేని బ్రహ్మానందస్వామి, సభ్యులుగా దూళిపాళ్ల ప్రసన్నాంజనేయులు, మట్టకొయ్య బ్రహ్మయ్యలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించారు. చైర్మన్ స్వామి మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలను అందిస్తా మన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుక్కపల్లి ఏడు కొండలు టీడీపీ మండల అధ్యక్షులు రావూరి రమేష్, డీసీ అధ్యక్షులు కుక్కపల్లి ఆంజనేయులు, కేవీ.సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, చింతల సహదేవుడు, నార్నె.సుబ్బారావు, గుర్రం ఆదిశేఖర్, ఓబుల్ రెడ్డి, పూనాటి రామాంజనేయులు, మస్తాన్ వలి, చంద్రశేఖర్, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, వరపర్ల సుబ్బారావు, గరిమిడి జగన్, బత్తుల వెంకటరావు, సుబ్బారెడ్డి, ఉన్నం రవిబాబు, తాటి సుబ్బారావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, డి.నారాయణస్వామి, సీఈవో మోహన్‌కృష్ణ పలుగ్రామల నేతలు పాల్గొన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
బుధవారం 30 జూలై 2025





'సోమశిల'కు వరద ప్రవాహం

అనంతసాగరం జూలై 29 (ఆంధ్రజ్యోతి): సోమ శిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం 12,213 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు తెలిపారు. డ్యాంలో 31.250 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ఉత్తరకాలువకు 320, దక్షిణ కాలువకు 400, డెల్టాకు 3,200 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

'కరేడు' భూసేకరణ..

కొలిక్కివచ్చినట్టే!

మొన్నటిదాకా నివురుగప్పిన నిప్పులా ఉన్న కరేడు భూసేకరణ అంశం ఓ కొలిక్కి వచ్చింది. ఆ ప్రాంత రైతులు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలెక్టర్ ఆనంద్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం అయ్యాయి. రైతుల వేదనను ఆలకించిన కలెక్టర్ ఎకరాకు రూ.20 లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. అలాగే, స్థానికులకు ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయాలన్నిటికీ ఇండోసోల్ ప్రతినిధులు కూడా సానుకూలత వ్యక్తం చేశారు.

- రైతులతో కలెక్టర్ ఆనంద్ చర్చలు
- పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, ఇండోసోల్ ప్రతినిధులు
- ఎకరాకు రూ.20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయం
- ఉద్యాన, ఆక్వాకు అదనపు సాయం
- ప్రతి కుటుంబానికీ ఓ ఉద్యోగం
- వంద ఎకరాల రైతులు సుముఖత

నెల్లూరు, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : ఉలవపాడు మండలం కరేడు ప్రాంతంలో ఇండోసోల్ పరిశ్రమకు చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. భూసేకరణపై ఆ ప్రాంతంలో ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో పరిహారం ధర పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. పెంచిన ధరకు పలువురు రైతులు ఆసక్తి చూపడం విశేషం. భూములు కోల్పోతున్న కొందరు రైతులు అధికారులతో చర్చించేందుకు ముందుకొచ్చారు. సుమారు వంద ఎకరాలకు సంబంధించిన రైతులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం రాత్రి నెల్లూరులోని కలెక్టరేట్‌కు తీసుకొచ్చారు. వీరందరితో కలెక్టర్ ఆనంద్ పరిహారం పెంపు, ఉపాధి కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్యేతోపాటు ఇండోసోల్ ప్రతినిధులు కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముందుగా రైతులు తమ సాధకబాధకాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ భూములపైనే ఆధారపడి జీవిస్తున్నామని, తమ జీవనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా భూముల పరిహారం పెంపు చర్చకు వచ్చింది. భూసేకరణ చట్టం ప్రకారం ఎకరాకు రూ.12.50 లక్షలు పరిహారంగా ఇచ్చేలా ఇది వరకే నిర్ణయించారు. అయితే ఆ మొత్తాన్ని రూ.20 లక్షలకు పెంచేలా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఇక ఈ భూముల్లో హార్టికల్చర్, ఆక్వాకల్చర్ సాగు ఉంటే అందుకు అదనంగా ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఇచ్చేలా నిర్ణయించారు. ఇందుకు ఇండోసోల్ ప్రతినిధులు కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

స్థానికులకూ ఉద్యోగాలు

కరేడు ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుతో 30 వేల ఉద్యోగాల సృష్టి జరుగుతుందని, అందులో కనీసం 6 వేల ఉద్యోగాలు స్థానికులకు దక్కుతాయని కూడా కలెక్టర్ రైతులకు వివరించారు. భూములు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి ఒక ఉద్యోగం దక్కుతుందని తెలిపారు. దీంతో రైతులు సానుకూలంగా స్పందించారు. రూ.20 లక్షల చొప్పున ధర ఇస్తే భూములిచ్చేందుకు అభ్యంతరం లేదని చర్చలకు వచ్చిన రైతులు అధికారులకు చెప్పినట్లు సమాచారం. ఎవరైతే స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకొస్తారో వారికి మాత్రమే ఈ ధర వర్తింపజేయాలని అధికారులు నిర్ణయించారు. దీంతో భూసేకరణ విషయంలో కీలక ముందడుగు పడినట్లయింది.

చర్చలకు సిద్ధంగా ఉన్నాం : కలెక్టర్

కలెక్టర్ ఆనంద్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఇస్తున్న రూ.12.50 లక్షల స్థానంలో రూ.20 లక్షలు ఎకరాకు చెల్లించేలా నిర్ణయించినట్లు చెప్పారు. స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చిన రైతులకే ఈ ధర వర్తిస్తుందని స్పష్టం చేశారు. రైతులతో చర్చించేందుకు తామెప్పుడూ సిద్ధంగానే ఉన్నామని కలెక్టర్ వెల్లడించారు.





మున్సిపల్ కార్మిక సంఘ నాయకులతో చర్చిస్తున్న రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కమిషనర్ నందన్

పారిశుధ్య కార్మికుల

సమ్మె విరమణ

రూరల్ ఎమ్మెల్యే, కమిషనర్‌తో చర్చలు సఫలం

కేసులు ఎత్తివేత, సమ్మెకాలానికి జీతం చెల్లింపు

నెల్లూరు (సిటీ), జూలై 29, (ఆంధ్రజ్యోతి) : దాదాపు రెండు వారాల సమ్మె తర్వాత నెల్లూరులో పారిశుధ్య కార్మికులు సమ్మె విరమించారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కమిషనర్ నందన్‌తో కార్మిక సంఘం నాయకులు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ మేరకు సమ్మెను విరమిస్తున్నట్లు నేతలు ప్రకటించారు. వారందించిన సమాచారం మేరకు.. పారిశుధ్య కార్మికులకు ప్రత్యామ్నాయంగా కాంట్రాక్టు పద్ధతిన నిర్వహించే విధులను విరమించుకునే టెండర్లను రద్దుచేయాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అందుకు సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలిపారు. అలాగే సమ్మె కాలంలో కార్మికులు, కార్మిక సంఘ నాయకులపై పోలీసులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని, 15 రోజుల పాటు సాగిన సమ్మెకాలం జీతం కార్మికులకు చెల్లించాలన్న డిమాండ్‌ను అధికార పక్షం స్వీకరించిందని నాయకులు తెలిపారు. పైగా 60 ఏళ్ల వయసు పైబడిన కార్మికుల కుటుంబాలలోని వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు వెల్లడించారు. కార్మికుల మనోభావాలకు ఇబ్బంది రానివ్వకుండా తన వంతు చొరవ చూపుతానని చర్చల అనంతరం ఎమ్మెల్యే కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మూలం రమేష్, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, పెంచల నరసయ్య, కొండాప్రసాద్, సూరినారాయణ పాల్గొన్నారు.

ఉదయం వినూత్న నిరసన

నెల్లూరు (వైద్యం) : నగరంలోని సీపీఎం కార్యాలయం వద్ద కార్మికులను ప్రైవేట్‌కు అప్పగించే టెండర్ల ప్రతులకు పాడెకట్టి ప్రదర్శన నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. 'టెండర్లు గోవింద.. కాంట్రాక్టర్లు గోవింద' అంటూ నినాదాలు చేస్తూ అన్నపూర్ణ అపార్టుమెంట్ వరకు ఈ నిరసన ప్రదర్శన సాగింది. అనంతరం పూలే బొమ్మ వద్ద ప్రతులకు అంత్యక్రియలు నిర్వహించారు.

అనధికార లే అవుట్లకు

'వెసులుబాటు'

ఎల్ఆర్ఎస్‌తో క్రమబద్ధీకరణకు చాన్స్

జూన్ 30లోపు వేసిన వెంచర్లన్నీ..

సర్కారుకు భారీగా ఆదాయం వచ్చే అవకాశం

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించి, అనధికార లేవుట్లుగా గుర్తించినవన్నీ ఇక క్రమబద్ధీకరణ చేసుకునే వెలుసుబాటును కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. లేఅవుట్ల యజమానులతోపాటు అందులో ప్లాట్లు కొనుగోలు చేసుకున్న వారంతా భవన నిర్మాణ అనుమతులను సులువుగా పొందే అవకాశాన్ని పొందనున్నారు. అలాగే 2017 వరకు ఉన్న వెంచర్ల నిర్మాణ నిబంధనలను కూడా సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. నెల్లూరు నగర, రూరల్ ప్రాంతాలలో 200 వెంచర్ల వరకు అనధికారమైనవిగా గుర్తించిన అధికారులు అవన్నీ క్రమబద్ధీకరణ జరిగే అవకాశముంది.

నెల్లూరు (సిటీ), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోనే పారిశ్రామిక రంగంతోపాటు రియల్ ఎస్టేట్ రంగంలోనూ నెల్లూరు అగ్రగామిగా ఉంది. నగరంతో పాటు రూరల్ ప్రాంతం నూతన వెంచర్లతో రోజురోజుకు విస్తరిస్తోంది. 2019 నుంచి 255 ఎకరాలలో నిర్మించిన 40 వెంచర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, అవన్నీ అనధికారమైనవిగా గుర్తించిన కార్పొరేషన్ అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టేశారు. కాగ 2019కు ముందు వేసిన వాటితో కలుపుకుంటే 200 వెంచర్ల వరకు ఉండవచ్చని అధికారులు తాజాగా లెక్కగడుతున్నారు. పూర్వ కాలం నుంచి ఏకంగా 821 వరకు లేఅవుట్లు అనధికారమైనవిగా తాజాగా గుర్తించారు. వాటిల్లో 39 నుడా పరిధిలోకి వస్తాయని తేల్చారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విడుదల చేయడంతో అవన్నీ క్రమబద్ధీకరణకు అర్హత కలిగినవిగా లెక్కగడుతున్న సిటీ ప్లానింగ్ అధికారులు ఒక్కొక్కటిగా నోటీసులు జారీ చేసి ప్లాట్లు, వెంచర్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచిస్తున్నారు.

7 శాతం చెల్లిస్తే చాలు...

అనధికార వెంచర్లుగా తేలిన చోట ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఆయా వెంచర్లలో 10 శాతం భూమి ప్రభుత్వానికి కేటాయించి ఉంటే 7 శాతం మార్కెట్ విలువలో ఎల్ఆర్ఎస్ ద్వారా చెల్లిస్తే సరిపోతుందని

- మిగతా 7లో..

రేపు మాజీ సీఎం పర్యటన

- పటిష్ట పోలీస్ బందోబస్తు
- జగన్‌కు 'జెడ్ ప్లస్' సెక్యూరిటీ
- ఆరు డ్రోన్లు, 40 సీసీ కెమెరాలతో పరిశీలన, అన్నిటినీ రికార్డు చేస్తాం
- జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు
- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- ఇన్‌చార్జి ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడి

8లో..

తొమ్మిదేళ్ల కల సాకారం దిశగా...

- ఎన్‌సీఈఆర్టీ భవన నిర్మాణానికి భూమి పూజ

ఉపాధే లక్ష్యంగా పీఎం వికసిత్ భారత్

- ఒకటి నుంచి కేంద్రం నూతన పథకం

- వివరాలు 8లో..

ఏ బొమ్మా లేకుండా..!

- రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు
- జిల్లాకు 90 వేల పంపిణీ
- నాడు జగన్ బొమ్మపై రైతుల అభ్యంతరం
- కొత్తవి పంపిణీ జరిగితే పాతవన్నీ వృథాయే...


నెల్లూరు(హరనాథపురం), జూలై 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన మేరకు రాజముద్రతో రూపొందించిన పట్టాదారు పాసుపుస్తకాలు జిల్లాకు చేరాయి. రైతులకు పంపిణీ చేసేందుకు 90వేల పుస్తకాలను అధికారులు సిద్ధం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తొలివిడత రీసర్వే చేసిన గ్రామాల్లో రైతులకు జారీచేసిన పాసుపుస్తకాల్లో ప్రతీపేజీలోనూ సీఎం జగన్మోహన్‌రెడ్డి బొమ్మ ఉండేది. పుస్తకం కవర్‌పేజీపై కూడా ఆయన పెద్ద బొమ్మతోపాటు, ప్రతీపేజీలో నవరత్నాల చిహ్నం కూడా ఉండటంతో రైతులు ఆందోళన చెందారు. తమభూముల రికార్డుల్లో ఇలా ఉండటాన్ని వారు ఆక్షేపించినా, నాటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు.ఈ పొరపాటును ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సరిదిద్దింది. తొలివిడతలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతుల ఇబ్బందులు తొలగించేలా ఎవరి బొమ్మలు లేకుండా, కేవలం రాజముద్రతో భూమి హక్కుపత్రం, పట్టాదారు పాసుపుస్తకాలను ముద్రించింది. జిల్లాకు చేరిన పాసుపుస్తకాలను మండలాలకు పంపారు.

రీసర్వేలో అవకతవకలు

వైసీపీ ప్రభుత్వంలో జిల్లాలోని 328 గ్రామాల్లో పలువిడతలుగా భూములరీసర్వే జరిగింది. ఈ రీసర్వేలో భూముల కొలతల్లో తేడాలు రావటంతో రైతులు ఆందోళన చేశారు. మళ్లీ సర్వే చేసి తమ భూముల వాస్తవ కొలతలు తేల్చాలని ఉన్నతాధికారులకు వినతులు సమర్పించారు. అయినా వైసీపీ పట్టించుకోలేదు. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటయ్యాక రీసర్వేపై అభ్యంతరాలు వ్యక్తమైన గ్రామాల్లో మళ్లీ రీసర్వే నిర్వహించింది. జిల్లాలో తొలివిడతలో 35 గ్రామాల్లో రీసర్వే చేశారు. రెండో విడతలో 32 గ్రామాల్లో రీసర్వే చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు.

59,637 పాస్‌పుస్తకాల వృథా

గత వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే జరిగిన గ్రామాల్లోని రైతుల కోసం 59,637 పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. వాటిస్థానంలో రాజముద్రతో ఉన్న



పట్టాదారు పాసుపుస్తకాలు జిల్లాకు కొత్తగా 90 వేలు వచ్చాయి. వీటిని తహసీల్దార్లు పరిశీలించి, ప్రభుత్వంతేదీ ప్రకటించాక పంపిణీ చేయనున్నారు. కొత్త పుస్తకాలు పంపిణీ అయితే, గత ప్రభుత్వం పంపిణీ చేసిన పాసుపుస్తకాలు వృథా అయినట్లే.

చర్చా.... రచ్చా!?

- నేడు నెల్లూరు నగరపాలక సభ
- ముందస్తు అనుమతులపై కార్పొరేటర్ల గుర్రు
- నిలదీసేందుకు సమాయత్తం
- ప్రజా సమస్యలపై చర్చ జరిగేనా?



నెల్లూరు(సిటీ), (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగర పాలక సంస్థ సర్వసభ్య (కౌన్సిల్) సమావేశం బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరగనుంది. డివిజన్లలో కార్పొరేటర్లతో సంబంధం లేకుండా జరిగిన అనేక అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు కోసం ముందస్తు అనుమతి పేరిట మేయర్ తీసుకున్న నిర్ణయాలు కార్పొరేటర్లకు కోపం తెప్పించాయి తమ ప్రమేయం లేకుండానే అన్నీ జరిగిపోతుంటే ఇక తామెందుకంటూ వారు గుర్రుమంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో నగరంలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయి. పారిశుధ్య విభాగంలో యాంత్రీకరణకు కార్పొరేషన్ సాధారణ నిధులను భారీగా ఖర్చు చేశారు. వీటిల్లో అనేక పనులు డివిజన్లలోనే జరిగినా కార్పొరేటర్లకు కనీస సమాచారం, ప్రాధాన్యం లేదన్నది ప్రధాన ఆరోపణ. తాజా కౌన్సిల్ సమావేశానికి 125 అంశాలతో అజెండా రూపొందించగా అందులో 90 శాతం వరకు జరిగిన పనులకు ఆమోదం తెలిపేవే కావడంతో కార్పొరేటర్లు మండిపడుతున్నారు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సిఫార్సులకే అజెండాలో చోటు కల్పించారని, కార్పొరేటర్ల ప్రతిపాదనలు అజెండాలో చేర్చలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై బుధవారం జరిగే సమావేశంలో ప్రశ్నించనున్నట్లు సమాచారం. కొందరు కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ర్యాటిఫికేషన్ ఆమోదంపై కార్పొరేటర్లు చర్చకు పట్టుపడతారా...?, సభలో ప్రజా సమస్యలను చర్చిస్తారా.. లేక రచ్చనా అన్నది ఉత్కంఠగా మారింది. వీటితోపాటు తమ డివిజన్లలో అనేక సమస్యలను గత కౌన్సిల్లో ప్రస్తావనకు తీసుకురాగా నేటికీ అవేవీ పరిష్కారానికి నోచుకోకపోవడంపై కార్పొరేటర్లు అధికారులను నిలదీసే అవకాశం ఉంది. కాగా, కౌన్సిల్ సమావేశం ఉదయం 10.30 గంటలకు మేయర్ స్రవంతి అధ్యక్షతన జరగనుంది.

పరిహారంపై పేచీ...!

- ముందుకు సాగని భూసేకరణ
- ఆగిన విమానాశ్రయం పనులు
- దామవరం ఎయిర్‌పోర్టు కోసం ఢిల్లీ స్థాయిలో నేతల ఒత్తిడి
- కూటమి ప్రభుత్వంలోనూ నెరవేరని కల
- భూముల విషయం తేలితేనే సమస్య పరిష్కారం

కావలి,జూలై29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని దగదర్తి మండలం దామవరం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణ ముందుకు సాగడం లేదు. దీంతో ఎయిర్‌పోర్టు పనులు ఆగాయి. దీని నిర్మాణం కోసం నేతలు ఢిల్లీస్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. వీరి హయాంలోనైనా విమానాశ్రయం పూర్తవుతుందా.. అని జిల్లావాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

814 ఎకరాల అప్పగింత

వివిధ సమీకరణల అనంతరం చివరకు విమానాశ్రయం నిర్మాణానికి 1,379 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. అందులో 814 ఎకరాలు సేకరించి, విమా నయాన అభివృద్ధి సంస్థకు అప్పగించారు. దీంతో 2019లో విమానాశ్రయ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. అయితే ఆ ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో దామవరం విమానాశ్రయాన్ని రద్దు చేసింది. దీంతో విమానాశ్రయంపై జిల్లా ప్రజల ఆశలు సన్నగిల్లాయి.

మళ్లీ చిగురించిన ఆశలు

2024లో రాష్ట్రంలో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, కేంద్ర విమానయానశాఖ మంత్రి కే. రామమోహన్‌నాయుడు సీఎం చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితుడు కావటంతో విమానాశ్రయంపై జిల్లా వాసుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. గతంలో శంకుస్థాపన చేసి ఉండటంతో చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విమానాశ్రయాన్ని మళ్లీ దామవరానికి మంజూరు చేయించారు. ఢిల్లీ స్థాయిలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, రాష్ట్ర స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి విమానాశ్రయ నిర్మాణం కోసం తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి ఓ బృందం వచ్చి తనిఖీ చేసి వెళ్లింది. మీరు ఎంత త్వరగా భూసేకరణ పూర్తి చేసి, మాకు అప్పగిస్తే అంతే వేగంగా పనులు చేపడతామని వారు పేర్కొన్నారు.



దామవరంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం గతంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన పైలాన్ (ఫైల్)

సాగని భూసేకరణ

గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన భూసేకరణ తప్ప మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక భూసేకరణ జరగలేదు. భూసేకరణ కోసం మంజూరైన నిధుల్లో సగం విడుదల చేసినా భూసేకరణకు పలు సాంకేతిక కారణాలు అడ్డు వస్తున్నాయి. వాటిని పరిష్కరించడంలో అధికారులు తగిన శ్రద్ధ చూపడం లేదు. ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంట్‌లో దామవరం విమానాశ్రయం నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారని కూడా ప్రశ్నించారు. అలాగే కలెక్టర్ ఆనంద్ అధికారుల సమీక్షలో విమానాశ్రయానికి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

పరిహారం విషయంలో వివాదం

భూసేకరణలో ప్రధానంగా భూముల హక్కుదారులు, సాగుదారుల మధ్య వివాదం కోర్టులో ఉంది. అక్కడున్న సుమారు 431 ఎకరాలను రాచర్లపాడుకు చెందిన ఒక కంపెనీ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పెంచేందుకు గతంలో కొంత మంది రైతుల వద్ద కొనుగోలు చేసింది. అయితే మొక్కలు పెంచకుండా అలాగే వదిలేసింది అయితే ఆ పొలాన్ని గతంలో అమ్మిన రైతులు, ఇతరులు మరికొంతమంది సాగు చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు భూసేకరణలో దాని పరిహారం విష యమై వారు కోర్టుకు వెళ్లారు. ఇటీవల నేతలు, అధికారులకు రైతులకు మధ్య సయోధ్య కుదిరించారు. ఆ పరిహారం నిష్పత్తి ప్రకారం ఇద్దరికీ చెందేలా ఆర్డీవో చాంబర్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే సమక్షంలో రాజీ కుదిర్చారు. ఇద్దరూ దానికి వారు అంగీకరించడంతో ఇక కోర్టులో రాజీ కావాల్సి ఉంది.

దళితుల ఆందోళన

ఈ క్రమంలో దామవరం గ్రామ దళితులు కొందరు ఆ భూములను తాము సాగు చేసుకుంటున్నామని, ఆ పరిహారం తమకు కూడా ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ వివాదాలు ఇలా నడుస్తుండగా మరో133 ఎకరాల అసైన్‌భూమి విషయంలో కూడా వివాదం కొనసాగుతోంది. అది పూర్తిగా ప్రభుత్వ భూమి అని అధికారులు చెబుతుండగా, తాము సాగుచేసు కుంటున్నామని, తమకూ పరిహారం ఇవ్వాలని సాగుదారులు పోరాడుతున్నారు. ఈ భూవివాదాలను పరిష్కరిస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	126
స్కిన్ చికెన్	228
స్కిన్‌లెస్	252

కోడిగుడ్ల ధర (100): 475

గ్రామకంతాల్లో నివాసాలకు హక్కులపై సర్వే

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): గ్రామకంతాలు, గ్రామకంతాలకు సమీపంలోని ప్రభుత్వ భూమి (ఎక్స్‌టెండ్ గ్రామకంఠం)లలో నివాసగృహాలు నిర్మించుకుని ఉన్నవారికి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నందున అధికారులు నిష్పాక్షికంగా సర్వే నిర్వహించాలని కందుకూరు సబ్ కలెక్టరు తిరుమాణి శ్రీపూజ పేర్కొన్నారు. రీసర్వే ఫేజ్ 2 కింద కందుకూరు డివిజన్‌లోని 38 గ్రామాలను ఎంపిక చేయగా ఆయా గ్రామాలలో రీసర్వేకి నియమించిన సిబ్బందితో మంగళవారం సాయంత్రం సబ్ కలెక్టరు శ్రీపూజ, సర్వే అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారికి పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఐ వీవీ ప్రభాకరరావు, టాస్క్‌ఫోర్స్ డీఐ టీ. ఆనంద్, డీఎల్‌పీఓ కె.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

మున్సిపల్ ఆర్ఐగా శ్రీనివాసులురెడ్డి

కావలి, జూలై 29(ఆంధ్రజ్యోతి): కావలి పురపాలక సంఘం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) పోస్టు కోసం అనేక మంది పోటీ పడుతుండగా ఎట్టకేలకు ఆ సమస్య కొలిక్కి వచ్చింది. మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న శ్రీనివాసులురెడ్డిని ఆర్ఐగా నియమిస్తూ మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్ కుమార్ ఉత్తర్వులిచ్చారు. గతంలో మున్సిపాలిటీకి ఒకే ఆర్ఐ ఉండగా వైసీపీ ప్రభుత్వంలో కలెక్షన్‌ల కోసం నాలుగు ప్రాంతాలకు నలుగురు ఆర్ఐలను నియమించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరు ఆర్ఐలకు కుదించారు. సురేంద్ర, షరీఫ్‌లు ఆర్ఐలుగా కొనసాగుతుండగా వారిపై ఆరోపణలు రావడంతో వారిద్దరిని తొలగించారు. మున్సిపల్ రెవెన్యూ అధికారిగా ఉన్న(ఆర్వో) హలీమ్‌కు ఆర్ఐ ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. అప్పటి నుంచి మున్సిపల్ ఆర్ఐ పోస్టు కోసం సీనియర్ అసిస్టెంట్‌లుగా పనిచేస్తున్న గతంలో ఆర్ఐలుగా పనిచేసిన వారు సుమారు ఆరేడు మంది రాజకీయంగా ఒత్తిడిలు తెచ్చారు. రాజకీయ ఒత్తిడిలను తట్టుకోలేక కమిషనర్ సతమత మయ్యారు. చివరకు వివాద రహితుడిగా భావించిన శ్రీనివాసులు రెడ్డిని ఆర్ఐగా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో ఆర్ఐ సమస్య ఒక కొలిక్కి వచ్చింది.

తహసీల్దారు సన్మానం

లింగసముద్రం, జూలై 29(ఆంధ్రజ్యోతి) : మండల తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎం కోటేశ్వరరావుకు పలువురు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సాయంత్రం టీడీపీ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, అడపా రంగయ్య, మద్దెల రామారావు తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లపోతు వెంగలరావు, అడపా నర్సయ్య, నీలం బ్రహ్మారెడ్డి, పొంకం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆర్వోప్లాంట్ పునఃప్రారంభం

దగదర్తి(బిట్రగుంట), జూలై 29 (ఆంధ్రజ్యోతి): దగదర్తి మండలం వెలుపోడులోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల్లో మూడేళ్లగా మరమ్మతులకు గురైన ఆర్వోప్లాంట్‌ను మాలేపాటి భానుచందర్ నాయుడు చొరవ తీసుకుని తన సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. దీనిని మంగళవారం పునః ప్రారంభించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించారని హెచ్ఎం తెలిపారు.

211 పొగాకు బేళ్లు తిరస్కరణ

కలిగిరి, జూలై 29(ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి మంగళవారం రైతులు మొత్తం 474 పొగాకు బేళ్లు అమ్మకానికి తీసుకొచ్చారు. వేలంలో తొమ్మిది కంపెనీల ప్రతినిధులు పాల్గొని 263 బేళ్లు కొనుగోలు చేశారు. నోబిడ్-194, సీఆర్-13, జంపింగ్ లాట్స్-4 కారణాలతో 211 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160, సగటు ధర రూ.187.53గా నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి శివకుమార్ తెలిపారు.

హెచ్చరిక బోర్డు తొలగింపు

కొండాపురం, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని గానుగపెంట రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 18లో వాగు పోరంబోకు భూమిలో అధికారులు ఏర్పాటు చేసిన ప్రభుత్వ హెచ్చరిక బోర్డును మహేంద్ర అనే వ్యక్తి తొలగించారని వీఆర్వో డీ.మాలకొండయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సర్వే నెంబరులో సుమారు రెండెకరాలు ఆక్రమణకు గురైందని గానుగపెంట సర్పంచు మల్లికార్జున రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు సర్వే చేసి వాగు పోరంబోకు భూమిగా గుర్తించారు. సదరు భూమిలో ఎవ్వరూ దిగవద్దని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయగా ఎం.మహేంద్ర తొలగించారన్నారు. దీంతో రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కుంటను పూడ్చడంపై ఫిర్యాదు

కొండాపురం, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేకునాంపేట పంచాయతీ తూర్పుపాలెంలో ఎప్పటి నుండో ఉన్న నీటి కుంటను పూడ్చడంపై గ్రామస్థులు తహసీల్దారు, ఎంపీడీవోలకు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామస్థుడు మామిళ్లపల్లి వెంకటరమణయ్య మాట్లాడుతూ గ్రామ సర్పంచు భర్త బాసం మాలకొండయ్య, కుమారుడు మోహనరావు సర్వే నెంబరు 543లో 45 సెంట్ల (ప్రభుత్వ భూమి) కుంటను పూడ్చి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించగా గ్రామస్థులు అడ్డుకున్నారన్నారు. ఈ నీటి కుంటలో ఉపాధి కూలీలు పనులు చేసి ఉన్నారని, ఇప్పటికీ కూలీల నగదు జమకాలేదన్నారు. కుంటను పూడ్చడాన్ని ఆపాలని ఉపాధి కూలీలు తెలిపారు.

మత్తుకు బానిసలు కావద్దు

కావలి రూరల్, జూలై 29(ఆంధ్రజ్యోతి): మత్తుకు బానిసలైతే యువత జీవితాలు చిత్తేనని సీఐ జీ.రాజేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని ముసునూరు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కొత్తపల్లిలోని శ్రీవేదం విద్యాలయ పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పేదరికంలేని సమాజ నిర్మాణమే పీ-4 లక్ష్యం

● ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్(పీ4) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అట్టడుగున ఉన్న ప్రతికుటుంబాన్ని పైకి తీసుకురావడం లక్ష్యంగా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ఎన్‌ఆర్‌ఐలు, స్థానిక ఆర్థికభరోసా కలిగిన వ్యక్తులు ముందుకొచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కందుకూరు పట్టణానికి చెందిన కాకుమాని ప్రవీణ్‌కుమార్ 5మంది నిరుపేదలకు ఏడాదిపాటు ప్రతి నెలా రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేసేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్‌ను సత్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని డబ్బు వృథా చేయకుండా పేద ప్రజలను ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, మురారిశెట్టి సుధీర్‌కుమార్, చక్కా వెంకటకేశవరావు, కోట కిషోర్‌బాబు, కంకణాల వెంకటేశ్వర్లు, కోట వెంకటనరసింహం, కొత్తూరి సుధాకరరావు పాల్గొన్నారు.



ప్రవీణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

● లింగసముద్రం మండలం పెంట్రాల గ్రామానికి చెందిన నగర వీరనారాయణకు రూ.59,032, గుడ్లూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పులి శ్యామలకు రూ.50వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బాధితకుటుంబాలకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలారి కొండయ్య, జాజుల కొండయ్య పాల్గొన్నారు.

● పెదపవనిలో

'సుపరిపాలనలో తొలిఅడుగు'

లింగసముద్రం(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదపవనిలో మంగళవారం రాత్రి సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముత్యాలపాడులో రూ.10.30 లక్షలతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని, పెదపవనిలో రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, సైడు కాలువలను, చెత్త సంపద కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పురిమిట్ల గురునాథం, నాయకులు గొర్రెపాటి సాంబయ్య, నాయబ్‌రసూల్, డా.నరసింహారవు, షేక్ రఫీ, ఆర్ మాలకొండయ్య, సోంపల్లి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటిని నియంత్రించండి

● మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

గుడ్లూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ద్వారా గుడ్లూరు, ఉలవపాడు మండలాలకు విడుదల చేస్తున్న నీటిని కలుషితం కాకుండా నియంత్రించి శుభ్రమైన నీరు సరఫరా చేయాలని కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరాం కోరారు. మంగళవారం ఆయన గుడ్లూరులోని మంచినీటి ట్యాంక్ ద్వారా సరఫరా జరుగుతున్న విధానాన్ని, నీటి నాణ్యతను పరిశీలించారు. నీరు ఎర్రగా మారి, తాగేందుకు వీలులేకుండా ఉండడాన్ని గమనించిన ఆయన, వాటిని పరిశీలనకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌కు పంపిస్తామన్నారు. అందుకు సంబంధించి నీటి స్యాంపిల్స్ కూడా తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గుడ్లూరు కేంద్రంగా గుడ్లూరు, ఉలవపాడు మండలాలకు సంబంధించి 33 గ్రామాలకు ఈ నీటి సరఫరా జరుగుతున్నా ప్రజలు ఆ నీటిని వాడుకోవడంలేదంటే నాణ్యత లోపించడమే అందుకు కారణంగా భావించాలన్నారు. పరిశీలనకు పంపిన నీటి నాణ్యతల వివరాలను త్వరలో ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు అందిస్తామన్నారు. ప్రధానంగా గుడ్లూరులో గాంధీబొమ్మ దగ్గర నుంచి శివాలయం వరకు ఉన్న నీటిపైప్‌లైన్‌కు, మురుగునీరు తోడవడంతో శివాలయం సమీపంలో నివాసం ఉంటున్న వారికి తీవ్రదుర్గంధంతో కూడిన నీరు వస్తుందని గ్రామస్థులు శివరాం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చిద్దామని పలుమార్లు ప్రయత్నం చేసినప్పటికి, సంబంధిత అధికారులు అందుబాటులోకి రావడంలేదని శివరాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు పరిరక్షణ కమిటీ నాయకులు కాకుమాని మాధవరావు, తోకల వెంకటేశ్వర్లు, నాయకులు పువ్వాడి వేణుగోపాల్, చిత్తారి మల్లికార్జున, రావూరి వేణు, మేకపోతుల రాఘవులు, చెన్నారెడ్డి మహేష్, షేక్ రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



గుడ్లూరులో ట్యాంక్‌ను పరిశీలిస్తున్న దివి శివరాం

● లింగసముద్రం(ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు ప్రాజెక్టు ఆధారంగా పనిచేసే భారీ మంచినీటి పథకాలను కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం మంగళవారం సాయంత్రం పరిశీలించారు. పెంట్రాల, రాళ్లపాడు గ్రామ సీమపంలో ఉన్న రాళ్లపాడు-రోళ్లపాడు, గుడ్లూరు మంచినీటి పథకాలకు చెందిన సంపులలోని నీటిని పరిశీలించారు.

లాఠీచార్జ్‌ను నిరసిస్తూ కార్మికుల ర్యాలీ

కావలి(టౌన్), జూలై 29(ఆంధ్రజ్యోతి) : నెల్లూరులో నిరసన ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులపై పోలీసుల లాఠీచార్జ్‌ను నిరసిస్తూ సీఐటీయూ అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం మంగళవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ట్రంకు రోడ్డు మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం కూడలి వరకు సాగింది. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పసుపులేటి పెంచలయ్య, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వైకృష్ణమోహన్‌లు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో పారిశుధ్య నిర్వహణ పనుల ప్రైవేటీకరణ కార్మికులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పే విధానానికి వ్యతిరేకంగా 15 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా నెల్లూరులో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులపై పోలీసులు బూతులు తిడుతూ లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మికులను బూతులు తిడుతూ అమానుషంగా లాఠీచార్జ్ చేసిన సీఐ శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తురకా శీనయ్య, మధుసూదన్‌రావు, జె.బాబు, ఒంగోలు రమేష్, శివకోటయ్య, పరుసు చిన్నమ్మ, అప్పాటి జ్యోతి, గుంజి అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన ర్యాలీలో మున్సిపల్ కార్మికులు

యూరియా, నానో యూరియా వాడాలి

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందాలన్నా సకాలంలో ఎరువులు పొందాలన్నా పంటలను ఈక్రాప్ నమోదు చేయించుకోవటం ఎంతో అవసరమని అలాగే రైతులు యూరియాతో పాటు నానో యూరియా వాడకాన్ని కూడా అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్‌రహీం సూచించారు. మంగళవారం ఆనందపురం, కోవూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బ్రహ్మయ్య, నరసింహం, అభిషేక్, రైతులు పాల్గొన్నారు.



వలేటివారిపాలెం : అవగాహన కల్పిస్తున్న ఏవో

● వలేటివారిపాలెం : మండలంలోని కూనిపాలెం, కొండసముద్రం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏఓ శేషారెడ్డి ఖరీఫ్‌లోని పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు తమ బ్యాంక్ ఖాతాలకు ఆధార్ మ్యాప్ చేయించుకోని రైతులు మండలంలో 144 మంది ఉన్నారని తెలిపారు. వీరంతా అధికారులను, బ్యాంకులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవి, రైతులు పాల్గొన్నారు.

● లింగసముద్రం(ఆంధ్రజ్యోతి) : మండలంలో వేరుశనగ పైరులో తెగుళ్ల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారి హర్షవర్ధన్ చెప్పారు. మంగళవారం మండలంలోని మొగిలిచెర్ల, పెంట్రాల గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని వేరుశనగ పంటను పరిశీలించారు. కౌలు రైతులు అన్నదాత-సుఖీభవ నగదు పొందేందుకు సీసీఆర్‌సీ కార్డులు ఉండాలన్నారు. ఆగస్టు 2వ తేదీన అన్నదాత-సుఖీభవ, పీఎం-కిసాన్ నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సహాయకులు పాండురంగారావు, వీఏఏలు గీత, విజయ్, రైతులు పాల్గొన్నారు.



లింగసముద్రం : వేరుశనగను పరిశీలిస్తున్న ఏవో

ప్రమాదంలో 11కేవీ విద్యుత్ లైను



వంగిపోయిన ఉన్న 11కేవీ లైను విద్యుత్ స్తంభం

కొండాపురం, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడవళ్లూరు- మర్రిగుంట గ్రామాల మధ్య పొలాలలో 11 కెవి లైను విద్యుత్ స్థంభం వాలిపోయి ఉంది. మర్రిగుంట గ్రామానికివెళ్లే విద్యుత్ లైనుకు చెందిన స్థంభం వాలిపోయి ఉందని రైతులు అంటున్నారు. రానున్న వర్షాకాలంలో తీవ్రంగా వర్షాలు పడినట్లయితే ఈస్థంభం మరింతగా వాలిపోయి పడిపోతుందని రైతులు అంటున్నారు. దీంతో పెద్ద ప్రమాదం జరుగుతుందని ట్రాన్స్‌కో అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

అనధికార లేఅవుట్లకు వెసులుబాటు

(5వ పేజీ తరువాయి)

అధికారులు చెబుతున్నారు. వెంచరు విస్తీర్ణంలో 10 శాతం భూమిని ప్రభుత్వానికి వదలకుంటే 14 శాతం మార్కెట్ విలువలో ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చెల్లించిన వారికి తదుపరి భవన నిర్మాణ అనుమతులు పొందే అవకాశం ఉంటుందని, పైగా ఈ అనుమతుల సమయంలో బెటర్‌మెంట్ చార్జీలను అదనంగా చెల్లించాల్సిన అవసరం ఉండదని సిటీప్లానింగ్ అధికారులు చెబుతున్నారు. వీటన్నిటిని సీఎఫ్‌ఎంఎస్ ద్వారా చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆదాయం భారీగా రావడంతోపాటు అక్కడ నుంచి ఎన్‌ఎంసీకీ ఆదాయం వస్తుందని యంత్రాంగం చెబుతోంది.

ప్రజలకు అవగాహన కల్పించండి : కమిషనర్

గుర్తించిన అనధికార లేఅవుట్లపై ప్రజలు, కొనుగోలుదారులు, యజమానుల్లో అవగాహన కల్పించాలని కార్పొరేషన్ కమిషనర్ నందన్ తెలిపారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో ఆయన సమావేశమై మాట్లాడారు. అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన ఎల్‌ఆర్‌ఎస్‌పైన అవగాహన కల్పించాలన్నారు. దీని ద్వారా పథకం వేగంగా అమలవుతుందని చెప్పారు. అనుమతులు లేని భవనాలను తొలి దశలోనే గుర్తించి ఆపేయాలని స్పష్టం చేశారు. వివిధ రకాల పన్నులను ప్రత్యేక చొరవతో వసూలు చేయాలని ఆదేశించారు. రీసర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా నూతన భవనాలన్నిటినీ పన్ను పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ముందుగా ఓటరు జాబితాలోని సూచనల నిమిత్తం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమీక్షించారు.

హాస్టల్ నిర్వహణ మెరుగుపడాలి

కలిగిరి, జూలై 29(ఆంధ్ర జ్యోతి): ఏపీ మోడల్ స్కూల్‌లో అనుబంధంగా ఉన్న హాస్టల్ నిర్వహణ పనితీరు మెరుగుపడాలని అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, ఏఎంవో సుధీర్‌బాబులు ప్రిన్సిపాల్ ఏ.శ్రీనుకు సూచించారు. బెస్ట్ పీఎంశ్రీ స్కూల్‌గా ఎంపికైన మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి మంగళవారం విచ్చేసిన వారు హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. 100 మంది విద్యార్థినులకు అందించే ఆహారం పరిమాణం పెంచాలని సూచించారు. వంటగది, డైనింగ్ హాల్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ రూంను పరిశీలించి నాణ్యమైన ఆహారపదార్థాలతో మాత్రమే భోజనం, కూరలు తయారు చేయాలని సూచించారు. విద్యార్థినుల గదులను పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని వార్డెన్‌కు సూచించారు. స్కూల్‌కి అనుబంధంగా ఉన్న హస్టల్‌లో ఎక్కువ మంది విద్యార్థినులకు ఉండేందుకు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జీ.సురేష్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



స్టాక్ రూంను పరిశీలిస్తున్న అధికారులు

టీడీపీతోనే మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి

● రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

బిట్రగుంట, జూలై 29(ఆంధ్ర జ్యోతి): టీడీపీ పాలనలోనే మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలతో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. మొదట శ్రీపొట్టిశ్రీరాములు పర్యాటక కేంద్రం వద్ద శ్రీపొట్టిశ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. రూ.1.85 కోట్ల అంచనాలతో చేపట్టనున్న జల జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గంగపుత్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నపుడు మత్స్యకారుల జీవనాభివృద్ధి కోసం ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేసిందో జువ్వలదిన్నె ప్రాంతాన్ని చూస్తే తెలుస్తుందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎంతగానో కృషి చేశారన్నారు. టీడీపీ పార్టీ మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో భృతిని ఇవ్వడం ప్రారంభించిందని గుర్తు చేశారు. ఈ పథకానికి చంద్రబాబు నాయకుడు రూ.20 వేల జీవన భృతి ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు 27 సంవత్సరాల కృషి ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దారు సానా శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, మాజీ ఆప్కాప్ చైర్మన్ పాలిశెట్టి, ఫిషరీస్, ఎక్సైజ్, అధికారులతో పాటు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు, పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానమే పీఎంశ్రీ లక్ష్యం

● ఎమ్మెల్యే కాకర్ల సురేష్

కలిగిరి, జూలై 29(ఆంధ్రజ్యోతి): జాతీయ విద్యావిధానమే పీఎంశ్రీ లక్ష్యం అని, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కలిగిరిలోని ఏపీ మోడల్ స్కూల్‌ను బెస్ట్ పీఎంశ్రీ స్కూల్ కింద మార్చడం ఆనందంగా ఉందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ఏపీ మోడల్ స్కూల్ వేలాదిమంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి జాతీయస్థాయికి చేరుకోవడం సంతోషకరమన్నారు. పీఎంశ్రీకి ఎంపికైన ఈ పాఠశాలలో ప్రత్యేక నిధుల ద్వారా ఆధునిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తారన్నారు. పీఎంశ్రీగా ఎంపికైన పాఠశాలల నిర్వహణ కేంద్రీయ విద్యాలయ సంఘటన, నవోదయ విద్యాలయ సమితి పర్యవేక్షణలో నిర్వహిస్తారన్నారు. నియోజకవర్గంలో మొత్తం నాలుగు ఏపీ మోడల్ స్కూల్ ఉండగా కలిగిరి మోడల్‌స్కూల్ బెస్ట్ పీఎంశ్రీ స్కూల్‌గా ఎంపిక కావడానికి కృషి చేసిన పాఠశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ.శ్రీను, విద్యాకమిటీ చైర్మన్ వి.కొండారెడ్డి, సర్పంచు వెంకటసుబ్బయ్య, టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల

భ్రూణ హత్యలకు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు

● కందుకూరు సబ్‌కలెక్టర్ తిరుమాణి శ్రీపూజ

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి): భ్రూణ హత్యలకు ఆస్కారం కల్పించేలా క్లినిక్‌లు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి సమాచారం ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని కందుకూరు సబ్‌కలెక్టరు తిరుమాణి శ్రీపూజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో ఆమె వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు క్లినిక్‌లు, స్కానింగ్ సెంటర్ల వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమతుల్య లింగనిష్పత్తిని ప్రోత్సహించటం, ఆడపిల్లల హక్కులను రక్షించటం లక్ష్యంగా పీసీపీఎన్‌డీటీ చట్టం అమలులో ఏమాత్రం అలక్ష్యం ప్రదర్శించినా ఉద్దేశ్యపూర్వకంగా లింగనిర్ధారణ సమాచారాన్ని లీకు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్లినిక్‌లు, అల్ట్రాసౌండ్ కేంద్రాలు, జన్యుప్రయోగశాలల నిర్వాహకులు పరీక్షలు నిర్వహించిన విధానాలు, పరీక్షల వివరణాత్మక రికార్డులు నిర్వహించాలని, సంబంధిత అధికారికి ప్రతినెలా నివేదికలు సమర్పించడంతో పాటు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టరు పద్మజ, డాక్టరు కొండయ్య, డాక్టరు హరికృష్ణ, ప్రసాద్, బ్యూలా గ్రేస్, సామాజిక ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐ శివనాగరాజు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్ కలెక్టరు తిరుమాణి శ్రీపూజ

ఆక్రమణలు తొలగించి కాలువ పనులు చేపట్టండి

● కాలువ పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్

కావలి, జూలై 29(ఆంధ్రజ్యోతి): ఆక్రమణలను తొలగించి కాలువ నిర్మాణాలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్‌కుమార్ ఆదేశించారు. పట్టణంలోని 8వ వార్డు చింతంవారి వీధిలో నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. చింతంవారి వీధి లో రోడ్డు, డ్రైను అధ్వానంగా ఉండటంతో ఇటీవల స్థానికులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించి అక్కడ సీసీ రోడ్డు, కాంక్రీట్ డ్రైన్ మంజూరు చేయించారు. అయితే ఆరోడ్డు వెడల్పు తక్కువగా ఉండటంతో ఒక పక్కనే డ్రైన్ నిర్మించాలని ఎమ్మెల్యే, అధికారులు నిర్ణయించారు. దీనికి స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయటంతో రోడ్డుకు రెండు వైపులా డ్రైన్ నిర్మాణం చేపట్టారు. డ్రైన్ నిర్మాణంలో దానిని ఆనుకుని గోడలు ఉండటంతో ఇటీవల గోడ కూలి ఒక కార్మికుడు మృతి చెందారు. గోడల వద్ద స్థలం వదిలి కాలువలు కట్టాలంటే రోడ్డు మరింత కుదించుకపోతుంది. దీంతో అధికారులు ముందుగా కాలువ మీదకు వచ్చి ఉన్న గోడలను ముందుగానే వాటి యజమానులకు చెప్పి తొలగించుకోమని చెపుతున్నారు. అయితే ఆ వీధిలోకి వస్త్రవ్యాపార సముదాయంకు చెందిన నవోదయ, శుభోదయ మార్కెట్ల గోడ ఉండటంతో దానిని తొలగించాలని అధికారులు వ్యాపారులకు చెప్పారు. దీంతో వస్త్రవ్యాపారులు కావలి ఎమ్మెల్యేను కలిసి గోడ తొలగిస్తే తిరిగి నిర్మాణం కష్టమని గోడ వద్ద కొంత వదిలి కాలువ నిర్మాంచుకోవాలని ఎమ్మెల్యేకు వివరించారు. చాల చోట్ల గోడలు ముందుకు వచ్చి ఉంటే అక్కడ కాలువలను తిప్పారని అలాగే దీనిని కూడా కొంత వదిలి కట్టుకోవాలన్నారు. దీంతో ఎమ్మెల్యే ఆవిషయం మున్సిపల్ కమిషనర్‌కు చెప్పగా ఆయన వెళ్లి పరిశీలించారు. అక్కడ గోడలు వదిలి ముందుకు వచ్చి కాలువలు నిర్మిస్తే రోడ్డు కుదించుకుపోతుందని ఎక్కడైనా ఎవరివైనా ఆక్రమణలను తొలగించి నిర్మాణాలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



పరిశీలిస్తున్న కమిషనర్ శ్రావణ్‌కుమార్

ముమ్మరంగ నీటితొట్ల నిర్మాణం

లింగసముద్రం, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో నీటితొట్ల నిర్మాణం ముమ్మరంగా జరుగుతున్నాయి. దీంతో పలు గ్రామాల్లోని పశువులు, మేకలు, గొర్రెల దాహార్తి తీరనుంది. ముఖ్యంగా 16 గ్రామ పంచాయతీలకు 30 నీటితొట్లు ఉపాధిహామీ పథకంలో ఐదారు నెలల క్రితం మంజూరయ్యాయి. ఒక్కో నీటి తొట్టి నిర్మాణానికి రూ.30 వేలు మంజూరయ్యాయి. ఈ నీటితొట్లు ఒక్కోటి 17 అడుగుల పొడవు, 7 అడుగులు వెడల్పు, రెండు అడుగులు లోతు ఉండేలా నిర్మిస్తున్నారు. వీటిని పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామ శివారులలో నిర్మిస్తున్నారు. అయితే వీటి నిర్మాణాలకు తీర్మానాల మంజూరులో తీవ్ర జాప్యం జరిగింది. మూడు నెలల క్రితం తీర్మానాలు మంజూరు కావడంతో వీటి నిర్మాణ పనులకు పరిపాలనా పరమైన అనుమతుల కోసం స్థానిక ఉపాధిహామీ అధికారులు జిల్లా డ్వామా అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అక్కడి నుండి అనుమతులు రావడంతో, నెల రోజుల నుంచి నీటితొట్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే పూర్తయ్యాయి.

ఎంపీటీసీ ఎన్నికను పకడ్బందీగా నిర్వహించాలి

నెల్లూరు (జడ్పీ), జూలై 29(ఆంధ్రజ్యోతి): విడవలూరు బిట్-1 ఎంపీటీసీ ఎన్నికను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జడ్పీ సీఈవో మోహన్‌రావు ఆదేశించారు. ఎంపీటీసీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినందున, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, సిబ్బందితో సీఈవో చాంబర్‌లోమంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బుధవారం నుంచి ఒకటో తేదీ వరకు నామినేషన్ల స్వీకరించాలని, 2న పరిశీలన, 3న నామినేషన్లపై అభ్యంతరాల స్వీకరణ చేపట్టాలన్నారు. 4న అభ్యంతరాలను పరిష్కరించాలని తెలిపారు. 5న మధ్యాహ్నం 3వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని ఆయన తెలిపారు. 3గంటల తరువాత అర్హత కలిగిన అభ్యర్థులను ప్రకటించాలన్నారు. 12న ఎన్నికలను నిర్వహించి, 14న ఫలితాలను ప్రకటించాలని చెప్పారు. ఇందుకు అనుగుణంగా అధికారులు ముందస్తు జాగత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు చంద్రశేఖర్, నగేష్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో మోహన్‌రావు

భక్తిశ్రద్ధలతో

నాగ పంచమి

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మంగళవారం ప్రజలు నాగ పంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సకల దోష నివారణకు, శాంతి, సౌభాగ్యం కోసం మహిళా భక్తులు నాగపంచమి వ్రతం ఆచరించారు. ఉదయం పుట్టకు, ఆలయాల్లోని నాగశిలలకు పాలు పోసి, కర్పూర హారతులిచ్చారు. నగరంలోని మూలాపేట శ్రీకృ ష్ణధర్మరాజస్వామి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయం డైకస్‌రోడ్డు, నిప్పో సెంటర్ పుట్టల వద్ద, గాంధీనగర్, కనుప ర్తిపాడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



రాజరాజేశ్వరి ఆలయంలో నాగశిలల వద్ద పూజలు చేస్తున్న భక్తులు



శ్రీకృష్ణధర్మరాజులస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మాజీ సీఎం జగన్ పర్యటనకు
పటిష్ఠ భద్రత బందోబస్తు

● జెడ్‌ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఏర్పాటు ● ఆరు డ్రోన్లు, 40 సీసీ కెమెరాలతో పరిశీలన ● నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు ● ఇన్‌చార్జి ఎస్పీ ఏఆర్ దామోదర్



విలేకరులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎస్పీ దామోదర్

నెల్లూరు (క్రైం), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 31న జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఆయన విలేకరులతో మాట్లాడా రు. జగన్‌కు జెడ్‌ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం ఉదయం 10.30 నుంచి 11 గంటల మధ్య చెముడుగుంటలోని డీటీసీ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు జగన్ చేరుకొని, అక్కడ నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అవుతారని తెలిపారు. హెలిప్యాడ్ వద్దకు 10 మందికి మాత్రమే అనుమతి ఉందనీ, జైలు నిబంధనల మేరకు ములాఖత్‌కు ముగ్గురు మాత్రమే వెళతారని తెలిపారు. ఇంకెవరికీ జైలు వద్దకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. ములాఖత్ అనంతరం రోడ్డుమార్గాన నగరంలోని సుజాతమ్మకాలనీలో ఉన్న మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన్ను కలుస్తారని చెప్పారు. అక్కడ 100 మందికి మాత్రమే అనుమతి ఉందన్నారు. ఈ పర్యటనలో ఎటువంటి ప్రజా సమావేశాలు నిర్వహించడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారని, అందుకు తగ్గట్లుగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

● వేటికీ అనుమతుల్లేవ్!

నెల్లూరులో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, బైక్ ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించడానికి అనుమతులు ఇవ్వలేదని ఎస్పీ అన్నారు. రెచ్చగొట్టే నినాదాలు, బ్యానర్లు, ప్లకార్డులు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపడుతున్నామని, లాడ్జీలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. ఆరు డ్రోన్లు, 40 సీసీ కెమెరాలతో పర్యటన మొత్తం రికార్డు చేస్తామని, కమాండ్ కంట్రోల్ నుంచి లైవ్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సౌజన్య, డీఎస్పీలు శ్రీనివాసరావు, సింధుప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధే లక్ష్యంగా పీఎం వికసిత్ భారత్

● ఒకటి నుంచి కేంద్రం నూతన పథకం
● కొత్తగా పీఎఫ్‌లో నమోదయ్యేవారికి రూ.15వేలు
● యాజమాన్యాలకు రూ.3 వేల వరకు రీఫండ్
● రెండేళ్లలో దేశంలో 3.5 కోట్లమందికి ప్రయోజనం
● ప్రైవేటు పరిశ్రమలు, సహకార సంస్థలకు ఎంతో మేలు

నెల్లూరు(వెంకటేశ్వరపురం) జూలై 29 (ఆంధ్రజ్యోతి): దేశంలో కొత్త పరిశ్రమల్లో ఉపాధి పొందే కార్మికులకు, ఉపాధి కల్పించే యాజమాన్యాలకు లబ్ధి చేకూరేలా, కేంద్ర ప్రభుత్వం నూతన పథకాన్ని తీసుకురానున్నది. దేశవ్యాప్తంగా ఆగస్టు ఒకటి నుంచి ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్‌యోజన పేరుతో దీన్ని అమలు చేయనున్నది. వచ్చే రెండేళ్లలో దేశంలో 3.5 కోట్లమందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా దీన్ని రూపొందించారు. ప్రైవేటు పరిశ్రమలు, సహకార సంస్థల్లో కొత్తగా ఉద్యోగంలో చేరాక, ఎవరైతే ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) చెల్లిస్తూ, యూఎన్‌ఏ నెంబరు పొందుతారో వారికి ఈ పథకం వర్తించనున్నది.



నెల్లూరులోని పీఎఫ్ కార్యాలయం

● యాజమాన్యాలకు తోడ్పాటు

కార్మికులతోపాటు యాజమాన్యాలకు తోడ్పాటును అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించారు. కొత్తగా పనిలోచేరిన కార్మికుడికి జీతంలో 10శాతం నగదును తిరిగి కేంద్రప్రభుత్వం ప్రతీనెలా యాజమాన్యాలకు అందచేయనున్నది. ఇలా గరిష్ఠంగా రూ.3వేలు ఇవ్వనుంది. ఉదాహరణకు రూ.10వేలు జీతం ఇస్తుంటే రూ.వెయ్యి, రూ.20 వేలు జీతం ఇస్తుంటే రూ.2వేల చొప్పున ప్రతీ నెలా తిరిగి యాజమాన్యాలకు కేంద్రం అందిస్తుంది. రూ.30వేల నుంచి రూ. లక్ష వరకు జీతం ఇస్తున్నా రూ.3వేలు మాత్రమే ప్రతీ నెలా ఇస్తుంది. ఇలా సాధారాణ పరిశ్రమల్లో వారికి రెండేళ్లపాటు, తయారీరంగ పరిశ్రమలకు నాలుగేళ్లపాటు నగదును తిరిగి ఇవ్వనున్నది.

● అర్హతలివే...

● రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు జీతం తీసుకునే ఉద్యోగులకు పథకం వర్తిస్తుంది.

● ఉద్యోగంలో చేరాక ఆరునెలలు తప్పనిసరిగా పీఎఫ్ చెల్లించి ఉండాలి.

● ఆరునెలల పీఎఫ్ చెల్లించిన తరువాత రూ.7,500 అందజేస్తారు. ఇలా ఏడాదిలో రెండు పర్యాయాల్లో రూ.15వేలను ప్రతీ కార్మికుడికి అందజేస్తారు.

● ఇకపోతే 20 మంది కార్మికులు పనిచేస్తున్న పరిశ్రమలో తప్పనిసరిగా ఇద్దరికి కొత్తగా ఉద్యోగం కల్పించాలి. 50 మంది ఉంటే ఐదుగురికి ఉద్యోగం ఇవ్వాలి.

● కొత్తగా ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చినా అందరికీ ఏడాదికి రూ.15వేలే అందజేస్తారు.

ప్రైవేటు పరిశ్రమలకు వరం



ఈ పథకం ప్రైవేటు పరిశ్రమలకు ఓ వరం. కొత్తగా ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం ఈ అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆగస్టు ఒకటి నుంచి అమలుకానున్న ఈ పథకంలో ఉద్యోగులతోపాటు యాజమాన్యాలకు మేలు చేకూరనున్నది. ఇప్పటి వరకు పీఎఫ్ కట్టకుండా కొత్తగా యూఎన్‌ఏ నెంబరు పొందే ఉద్యోగులు ఈ పథకానికి అర్హులు. ప్రైవేటు, సహకారరంగాల పరిశ్రమల యాజమాన్యాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

-వీ.సుబ్రహ్మణ్యం, పీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి

తొమ్మిదేళ్ల కల సాకారం దిశగా...

ఎన్‌సీఈఆర్టీ భవన నిర్మాణానికి భూమి పూజ

వెంకటాచలం, జూలై 29 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చవటపాళెం వద్ద జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్‌సీఈఆర్టీ) ప్రాంతీయ విద్యా కేంద్రానికి కేటాయించిన భూముల్లో భవన నిర్మాణానికి మంగళవారం ఎన్‌సీఈఆర్టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీనరసింహ దంపతులు భూమి పూజ చేశారు. వేదపడింతులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్ఐఈ ఓఎస్‌డీ ప్రొఫెసర్ రమేష్ బాబు, ఎన్‌సీఈఆర్టీ బృందం, సిబ్బందితో కలిసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నేతలు, చవటపాళెం గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల కల సాకారం దిశగా...

మండలంలోని చవటపాళెం వద్ద 50 ఎకరాల్లో ఎన్‌సీఈఆర్టీ సంస్థ ఏర్పాటుకు 2016 డిసెంబరు 27న భూమి పూజ జరిగింది. నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎం. వెంకయ్యనాయుడు, ఎమ్మెల్సీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి భూమి పూజ చేశారు. అయితే తొమ్మిదేళ్లగా సంస్థ ఏర్పాటు కలగానే మిగిలిపోగా.. నేటి శంకుస్థాపన పనులతో ముందడుగు పడింది. సంస్థ ఏర్పాటుకు వెంకయ్యనాయుడు ప్రత్యేక చొరవ చూపారు. ప్రస్తుతం నెల్లూరులోని వీఆర్ కళాశాల భవనాల్లో తాత్కాలికంగా ఎన్‌సీఈఆర్టీ కార్యకలాపాలు జరుగుతున్నాయి. తాజాగా ఎన్‌సీఈఆర్టీ భూముల్లో శాశ్వత భవనాలను నిర్మించేందుకు కేంద్రం తొలివిడతగా రూ. 347.96 కోట్లు కేటాయించింది. మొత్తం నిర్మాణాలకు రూ.936 కోట్లు అవసరం. సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సహకారంతో ఈ ప్రాంతంలోనే సంస్థ ఏర్పాటుకు అడుగుపడింది.



భూమి పూజ చేస్తున్న ఎన్‌సీఈఆర్టీ బృందం, సిబ్బంది

ముగ్గురు గిరిజన మహిళలకు బెయిల్

ఉలవపాడు, జూలై 29(ఆంధ్రజ్యోతి) : హత్యాయత్నం కేసులో ఈనెల 26న కరేడు శివారు గ్రామం రామకృష్ణాపురం యానాది కాలనీకి చెందిన ముగ్గురు గిరిజన మహిళలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన విషయం తెలిసిందే. ఆగస్టు 13వరకు రిమాండ్ విధించగా ఒంగోలు జిల్లా జైలుకు తరలించారు. గిరిజన మహిళలను అక్రమ కేసులో ఇరికించి అర్ధరాత్రి కట్టుబట్టలతో పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆవేదన చెందన బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ వారికి అండగా నిలబడ్డారు. కనిగిరి కోర్టులో వారి తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించి మంగళవారం సాయంత్రం బెయిల్ మంజూరు చేయించారు. సమయాతీతం కావడంతో బుధవారం రిమాండ్‌లో ఉన్న ముగ్గురు మహిళలను జైలు నుంచి బయటకు తీసుకువస్తారని న్యాయదాదులు తెలిపారు.

మంగళగౌరీ మము బ్రోవవే!

భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ, కాత్యాయనీ వ్రతాలు



రాజరాజేశ్వరి ఆలయంలో కాత్యాయనీ వ్రతం

నెల్లూరు (సాంస్కృతికం), జూలై 29 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం మొదటి మంగళవారం సందర్భంగా జిల్లావాసులు మంగళగౌరి, కాత్యాయనీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల్లో విశేష పూజలు, సామూహిక వ్రతాలు జరిగాయి. స్టోన్‌హౌస్‌పేట కన్యకాపరమేశ్వరి ఆల యంలో భక్తులతో సామూహిక మంగళగౌరీ వ్రతాన్ని ప్రధాన అర్చకుడు లలితా శివకుమార్ స్వామి చేయించారు. సాయంత్రం మూలవర్లకు విశేష పూలంగిసేవ జరిగింది. రాత్రి 108 మంది ముత్తైదువులకు సౌభాగ్య ద్రవ్యా లను పంచారు.

● రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో సాయంత్రం సామూహిక కాత్యాయనీ వ్రతం జరిగింది. ప్రధాన అర్చకుడు ఎస్ రఘురామమూర్తి, వేద పండితులు ఈ వ్రతం చేయించారు.

● గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. సాయంత్రం చందనాలంకారం, పూలంగిసేవ, రాత్రి పల్లకీసేవ జరిగాయి.

కరేడు భూముల రక్షణకు న్యాయ పోరాటం ?

కందుకూరు, జూలై 29(ఆంధ్రజ్యోతి) : న్యాయపోరాటం చేసైనా తమ భూములను కాపాడుకోవాలన్న లక్ష్యంతో కరేడు రైతులు జేఏసీ ఆధ్వర్యంలో రంగం సిద్ధం చేసుకుంటున్నారని తెలిసింది. రైతులందరీ పాసుపుస్తకాలతో మూడు అర్జీలు తయారుచేసి కలెక్టరు, భూసేకరణ అధికారికి ఇవ్వటంతోపాటు ఒక కాపీని కోర్టులో వేయటం ద్వారా స్టే ఉత్తర్వులు తెచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, 90శాతానికి పైగా రైతులు ఐక్యంగా ముందుకు సాగేందుకే నిర్ణయించుకున్నట్లు సమాచారం. భూములను కాపాడుకోవడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలని, ఒకవేళ న్యాయపోరాటంలోనూ ఫలితం లేకుంటే రావూరు గ్రామ రైతులవలే ఐక్యంగా ఉంటే పరిహారం ఆరేడు రెట్లు వచ్చేందుకు ఉన్న అవకాశాలను జేఏసీ నేతలు వివరిస్తున్నారు. రైతులు కూడా గ్రామకట్టుబాటు ప్రకారమే వెళ్లాలని, ఈ విషయంలో పార్టీలవారీగా చీలిపోతే నష్టపోతామన్న అభిప్రాయంతో తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జేఏసీకి వివిధపార్టీలు, సంఘాల నేతలు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారం అందిస్తున్నారు.

పోలేరమ్మకు చందనాలంకారం



సంగం, జూలై 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని తలుపూరుపాడులో వెలసి ఉన్న పోలేరమ్మ ఆలయంలో మంగళవా రం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించారు. అనం తరం చందనాలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కేసుల మాఫీ కోసమే ఢిల్లీ బాట

● రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టొద్దని లేఖలు రాస్తున్నారు!
● వైసీపీ శ్రేణులపై మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు

కావలి రూరల్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి కోసం తాము ఢిల్లీకి వెళుతుంటే, కేసుల మాఫీ కోసం వైసీపీ నాయకుల ఢిల్లీ బాట పడుతున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం ఆయన కావలి, బోగోలు మండలాల్లో పర్యటించారు. ముందుగా కావలి మండలం తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచాయతీలలోని ఒట్టూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే వెంకట క్రిష్టారెడ్డిలతో కలిసి మంత్రి పర్యటించారు. తొలుత తుమ్మలపెంట సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రూ.27.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం, చినరాముడు పాలెంలో రూ.27 లక్షలతో వాటర్ సంపునకు శంకుస్థాపన, ఒట్టూరులో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు, రూ.43 లక్షలతో జలజీవన్ మిషన్ ఇంటింటికి మంచినీటి పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.10 లక్షల కోట్లు అప్పుచేసి వెళ్లిన వైసీపీ ఏపీలో పెట్టుబడులు పెట్టవద్దని కంపెనీలకు లేఖలు రాస్తోందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంలోని మత్స్యకారులకు వలలు, బోట్లు, డీజిల్ వంటివి సబ్సిడీపై అందించినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ గతంలో మంత్రిగా పనిచేసిన నరసింహారావు, ఇప్పుడు మంత్రిగా పనిచేస్తున్న ఆయన అల్లుడు కొల్లు రవీంద్ర కావలి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి బీసీ రెసిడెన్షియల్, ఫిషర్‌మన్ రెసిడెన్షియల్ స్కూళ్ల మంజూరు చేయించుకున్నామని, వైసీపీ అధికారం చేపట్టగానే వాటి జాడా లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ నడింపల్లి నుంచి ఒట్టూరు వరకు రూ.2.5 కోట్లతో సీసీ రోడ్డు, తారు రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి నడింపల్లి వద్ద సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పాలిశెట్టి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ నాయకులు రంగారావు, వెంకట్రావ్, శ్రీనుబాబు, పార్వతయ్య, రమణ, చెంచంగారి శ్రీనివాసులు, కాపులు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తుమ్మలపెంటలో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ బీద, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి తదితరులు

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

● వెలుగులోకి వచ్చిన సెల్ఫీ వీడియో

చేజర్ల, జూలై 29(ఆంధ్రజ్యోతి): కుటుంబకలహాలతో ఓ యువకుడు ఆదివారం మధ్యాహ్నం ఆత్మహత్యా యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 11.30 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటన సెల్ఫీ వీడియోతో వెలుగు చూసింది. వివరాల మేరకు.. మండలంలోని కొట్టాలు గ్రామానికి చెందిన కుంకు తేజేష్ (26) తిమ్మాయిపాళెం పంచాయతీ ఉలవపల్లి కొట్టాలు మధ్యలో తన భార్య, అత్త వేధిస్తున్నారని, తన తల్లిని అసుపత్రికి తీసుకెళ్లడం కూడా ఇష్టం లేక తనను మానసికంగా వేధజంచారని, వివాహం చేసుకున్నప్పటి నుంచి తనను నానా రకాలుగా హింసిస్తున్నారని, ఒపిక నశించి అత్మహత్యకు పాల్పడుతున్నట్లు సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అదే విధంగా అమ్మ, నాన్నలను బాగా చూసుకోవాలని తన అన్నకి చెప్పుతూ, తన చావుకు కారణం తన భార్య సరళ, తన అత్తే కారణం అంటూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అనంతరం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంత సేపు తర్వాత అటుగా వెళ్లిన పశువుల కాపరులు గమనించి స్థానికుల సహాయంతో 108 వాహనం ద్వారా ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడ నుంచి నెల్లూరు నారాయణ వైద్యశాలకు కుటుంబసభ్యులు తరలించారు. అయితే పరిస్థితి మెరుగుపడకపోవడంతో నెల్లూరులోని ఏసీఎస్ఆర్ జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సెల్ఫీ వీడియో ఆధారంగా మృతిడి భార్య, అత్తపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుమలరావు తెలిపారు.



కుంకు తేజేష్(ఫైల్)

ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును నిత్యం పరిశీలించాలి : విద్యుత్ ఎస్ఈ

నెల్లూరు (జడ్పీ),జూలై 29(ఆంధ్రజ్యోతి): సబ్ స్టేషన్లలోని లోడ్ పరిస్థితులు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరుపై అధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించి పరిశీలించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ అధికారులను ఆదేశించారు.నగరంలోని ఆటోనగర్ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో లోడ్ పరిస్థితులు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, ఆయిల్ లెవల్, బ్రేకర్ల పనితీరుపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు సక్రమంగా పనిచేస్తేనే నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీధర్, డీఈఈ అశోక్ విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని ఆటోనగర్ సబ్‌స్టేషన్ రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఈ విజయన్